


# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 37 వెల : 4 సోమవారం 20 జనవరి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

## ఐక్యత, సమానత్వం అసాధారణ

# సంగమంగా మహాకుంభ మేళా

: ప్రధాని నరేంద్ర మోదీ

**న్యూఢిల్లీ:** మహాకుంభ మేళా ఐక్యత, సమానత్వం అసాధారణ సంగమంగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయంలో ఎక్కడా వివక్షత, కులతత్వం లేదన్నారు. ప్రధాని ఆదివారం 'మన్ కీ బాత్' రేడియో కార్యక్రమంలో ప్రసంగించారు. మహాకుంభ మేళాలో యువత పాల్గొనడంపై హర్షం వ్యక్తం చేశారు. యువతరం ఆచార వ్యవహారాలను తెలుసుకున్నప్పుడే మన మూలాలు బలపడుతాయన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచ దేశాల నుంచి వస్తున్న ఆదరణ భారతీయులకు గర్వకారణమన్నారు. మహాకుంభ మేళా



భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిందన్న ప్రధాని.. అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చిందన్నారు. ఈ సందర్భంగా జనవరి 25న జరుపుకునే జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రస్తావించారు. ఈ రిపబ్లిక్ డే చాలా ప్రత్యేకమైందని.. ఈ సంవత్సరం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతుందని తెలిపారు. పవిత్రమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన రాజ్యాంగ పరిషత్‌లోని గొప్ప వ్యక్తులకు తలవంచి నమస్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియను ఎప్పటికప్పుడు ఆధునీకరించి.. పటిష్ఠం చేస్తుందన్నారు. ప్రజాశక్తిని బలోపేతం చేయడానికి సాంకేతికతను ఉపయోగిస్తూ.. నిష్పక్షపాతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహిస్తుందని కొనియాడారు. అలాగే, అయోధ్య రామమందిరం వార్షికోత్సవంపై వ్యాఖ్యానించారు. వాస్తవానికి ప్రధాని నరేంద్ర మోదీ ప్రతి నెలా చివరి ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రసంగిస్తారు. ఈ నెల చివరి ఆదివారం రోజున రిపబ్లిక్ డే నేపథ్యంలో మూడో ఆదివారం రోజున మన్ కీ బాత్ 118వ ఎపిసోడ్ ప్రసారమైంది.

# ముగిసిన సింగపూర్ పర్యటన

## చివరి రోజుల వరుసగా పారిశ్రామికవేత్తలతో భేటీలు

**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం మూడు రోజుల సింగపూర్ పర్యటన విజయవంతంగా ముగిసింది. ఆదివారం రాత్రి సీఎంతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు దావోస్ కు బయల్దేరరు. నేడు దావోస్ కు చేరుకుంటారు. అక్కడ నాలుగు రోజుల పాటు జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు. ప్రపంచ వేదికపై తెలంగాణకు ఉన్న అనుకూలతలను చాటి చెప్పి హైదరాబాద్ ను ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్య స్థానంగా పరిచయం చేసే భారీ లక్ష్యంతో రాష్ట్ర ప్రతినిధి బృందం దావోస్ పర్యటనకు బయల్దేరుతోంది. సింగపూర్ పర్యటన విజయ



వంతం కావటంతో దావోస్ సదస్సుపై భారీ అంచనాలు పెట్టుకుంది. చివరి రోజున సింగపూర్ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అక్కడి ప్రధాన వ్యాపార సంస్థల అధినేతలు, సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్ ప్రతినిధులతో ముఖాముఖి సంభాషణలు, చర్చలు జరిపింది. ఇండియన్ ఓషన్ గ్రూప్ ఫౌండర్, సీఈవో ప్రదీప్తో బిశ్వాస్, డీబీఎస్ కంట్రీ హెడ్ లిమ్ హిమ్ చౌన్, డీబీఎస్ గ్రూప్ హెడ్ అమిత్ శర్మ, బ్లాక్ స్టోన్ సింగపూర్ సీనియర్ ఎండీ, ఛైర్మన్ గౌతమ్ బెనర్జీ, బ్లాక్ స్టోన్ రియల్ ఎస్టేట్ సీనియర్ ఎండీ పెంగ్ వీ టాన్, మెయిన్ హార్ట్ గ్రూప్ సీఈవో ఒమర్ షాజాద్ తో చర్చలు జరిపింది. హైదరాబాద్ లో పెట్టుబడులు ఉన్న అవకాశాలు, ప్రభుత్వ విధానాలను వారికి వివరించారు. విజయవంతమైన సింగపూర్ పర్యటనసింగపూర్లో మూడు రోజుల పాటు రాష్ట్ర ప్రతినిధి బృందం బిజీ బిజీగా గడిపింది.

## కాంగ్రెస్ పార్టీకి అది వెన్నతో పెట్టిన విద్య..

# కేటీఆర్ సెటైర్లు



**హైదరాబాద్ :** కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలకు ఢిల్లీలో ఆ పార్టీ అనుసరిస్తున్న వైఖరే సజీవ సాక్ష్యమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అవసరం ఉన్నప్పుడు ఒకలా, అవసరం తీరిపోయాక మరోలా వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ పట్ల ప్రదర్శిస్తున్న వైఖరికి, పార్లమెంటు ఎన్నికల సమయంలో ఇండియా కూటమిలో ఉన్న అదే కేజ్రీవాల్ పట్ల కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వైఖరిని పరిశీలిస్తే అది తెలుస్తుందని తెలిపారు. నిన్నటిదాకా సత్యసంధుడు, వివేకవంతుడు, నీతిమంతుడిగా కనిపించిన కేజ్రీవాల్‌లో ఉన్నపళంగా నేడు అవినీతిపరుడిగా, చెత్తనాయకుడిగా కనిపిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు.

# 'భారత రాజ్యంతో పోరాటం'

## రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కేసు నమోదు



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై మరో కేసు నమోదైంది. 'భారత రాజ్యంతో పోరాటం' అని ఆయన వ్యాఖ్యానించడంపై అస్సాం రాజధాని గౌహతికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశాడు. దేశంలో అశాంతి, వేర్పాటువాద భావాలను రాహుల్ గాంధీ రేకిస్తున్నారని ఆరోపించాడు. ఈ నేపథ్యంలో పలు సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదైంది. జనవరి 15న ఢిల్లీలోని కోట్లా రోడ్డులో కాంగ్రెస్ పార్టీ కొత్త ప్రధాన కార్యాలయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడారు. 'బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రతి సంస్థను స్వాధీనం చేసుకున్నాయి. మేం ఇప్పుడు బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తోపాటు భారత రాజ్యంతో పోరాడుతున్నాం' అని అన్నారు. కాగా, రాహుల్ గాంధీ అన్న ఈ వ్యాఖ్యలపై పెద్ద దుమారం చెలరేగింది. అస్సాం రాజధాని గౌహతికి చెం దిన మోంజిత్ చెటియా దీనిపై ఫిర్యాదు చేశాడు. రాహుల్ గాంధీ తన వ్యాఖ్యలతో దేశ ంలో అశాంతి, వేర్పాటువాద భావాలను రేకెత్తిస్తున్నారని ఆరోపించాడు. శాంతి భద్రతలు, జాతీయ భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగించేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని ఫిర్యా దులో పేర్కొన్నాడు. దీంతో గౌహతిలోని పాన్ బజార్ పోలీస్ స్టేషన్‌లో రాహుల్ గాంధీపై కేసు నమోదైంది. దేశ సార్వభౌమత్వం, ఐక్యత, సమగ్రతను ప్రమాదంలో పడేసే చర్యలకు ఆయన పాల్పడినట్లు అందులో ఆరోపించారు.

# మహాకుంభ మేళాలో అగ్ని ప్రమాదం..

## పరుగులు తీసిన భక్తులు..!

**ఉత్తరప్రదేశ్ :** ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా జరుగుతున్న ప్రాంతంలో ఆది వారం అగ్ని ప్రమాదం సంభవించింది. సాధువుల కోసం వేసిన టెంట్లలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దాంతో సంఘటనా స్థలం మొత్తం భారీగా పొగ కమ్మేసింది. మంటలు ఎగిసిపడడంతో భక్తులు దూరంగా వెళ్లిపోయారు. అయితే, ప్రమాదానికి గల కారణాలు తెలియాలేదు. సంఘటనా స్థలంలో ఫైర్ ఇంజిన్లను



మోహరించి మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా.. యూపీ ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ఆదివారం ఉదయం 8 గంటల వరకు 1.7 మిలియన్లకుపైగా భక్తులు మహాకుంభ మేళాకు హాజరయ్యారు. ఏడో రోజు 1.7 మిలియన్ల మందికిపైగా త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు చేసినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది.

## ఘనంగా ప్రారంభమైన

# కొమురవెల్లి మల్లన్న జాతర

**కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జునస్వామి జాతర ఘనంగా ప్రారంభమైంది. సంక్రాంతి తర్వాత వచ్చి తొలి ఆదివారం కావడంతో భారీగా తరలి వచ్చిన భక్తులు తమ కొంగుబ ంగారమైన కోర మీసాల మల్లన్నను దర్శిం చుకుంటున్నారు. రెండున్నర నెలలపాటు కొనసాగనున్న ఈ



జాతర.. ఉగాదికి వచ్చే ఆదివారంతో ముగియనుంది. బ్రహ్మోత్సవాల్లో పట్నం వారం, లష్కర్ వారం, మహా శివరాత్రి రోజు న నిర్వహించే పెద్ద పట్నం, అగ్ని గుండాలు ప్రముఖ కార్యక్రమాలు, ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయం, రాజగోపురం, గదులకు రంగులు వేయించడంతో సుందరంగా కనిపిస్తున్నాయి. ఆలయంలో ప్రతి ఆదివారం విశేష కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# ఢిల్లీ ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్ గా సీఎం రేవంత్..

## నియమించిన కాంగ్రెస్ హై కమాండ్

**హైదరాబాద్ :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ హైకమాండ్ కీలక బాధ్యతను అప్పగించింది. రానున్న ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌ని స్టార్ క్యాంపెయినర్గా నియమించింది. ంవంత్ రెడ్డితో పాటు 40 మందిని కాంగ్రెస్ క్యాంపెయినర్లుగా నియమిం చింది.



ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ తదితరులు ప్రచారకర్తల జాబితాలో ఉన్నారు. అలాగే హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్టార్ క్యాంపెయినర్లుగా ఢిల్లీ ఎన్నిక ప్రచారంలో పాల్గొననున్నారు.

# విశ్వనగరిలో 450 కోట్లతో ఐటీ పార్క్

## క్యాపిటల్ ల్యాండ్ తో రేవంత్ బృందం ఒప్పందం

**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్ పర్యటనలో భాగంగా హైదరాబాద్లో 450 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు క్యాపిటల్ ల్యాండ్ సంస్థ ముందుకొచ్చింది. సీఎం సారథ్యంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్‌లో మూడో రోజు పర్యటి స్తోంది. అందులో భాగంగా క్యాపిటల్ ల్యాండ్ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సహా రాష్ట్ర బృందం సమా వేశమైంది.



అనంతరం పెట్టుబడులకు ముందుకొచ్చినట్లు క్యాపిటల్ ల్యాండ్ ప్రకటించింది. ఈ మేరకు సంస్థ హైదరా బాద్‌లో ?450 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దాంతో నగరంలో లక్ష చదరపు అడుగల విస్తీర్ణంలో ఐటీ పార్క్‌ను క్యాపిటల్ ల్యాండ్ నిర్మిం చనుంది. గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు, బ్లూ-చిప్ కంపెనీల డిమాండ్కు అనుగుణంగా ఈ కొత్త ప్రాజెక్టును చేపట్టనుంది. హైదరాబాద్లోని ప్రముఖ బిజినెస్ పార్కులైన ఇంటర్నేషనల్ టెక్ పార్క్ హైదరాబాద్, ఎవ్యాన్స్ హైదరాబాద్, సైబర్ పెరల్ వంటివి క్యాపిటల్ ల్యాండ్ నిర్మించినవే.

# సైఫ్ అలీఖాన్‌పై దాడి చేసింది బంగ్లాదేశీయుడే..!

## కీలక వివరాలు వెల్లడించిన ముంబయి పోలీసులు..!



**ముంబయి :** బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి చేసిన నిందితుడు గురించి ముంబయి పోలీసులకు కీలక విషయాలు వెల్లడించారు. ఆదివారం ఉదయం జరిగిన విలేకరుల సమావేశంలో నిందితుడికి బంగ్లాదేశ్‌తో సంబంధాలు ఉండవచ్చని పోలీసులు పేర్కొన్నారు. ఈ నెల 16న తెల్లవారు జామున 2గంటలకు సైఫ్ అలీఖాన్‌పై అతని ఇంట్లోనే దాడి జరిగి ంది. బాంద్రా పోలీస్‌స్టేషన్‌లో కేసు నమో దైంది. ఈ కేసులో ఇప్పటికే ఓ నిందితుడిని పోలీ సులు అరెస్టు చేశారు. నిందితుడి పేరు మొహమ్మద్ షరీఫుల్ ఇస్లాం షాజాద్‌గా పేర్కొ న్నారు పోలీసులు. నిందితుడు దొంగతనం చేయా లనే ఉద్దేశంతో ఇంట్లోకి ప్రవేశిం చాడని.. అతను బంగ్లాదేశ్‌కు చెందిన వ్యక్తిగా అనుమానిస్తున్నట్లు తెలిపారు. అతనివద్ద భార త్‌కు చెందిన గుర్తింపు పత్రాలు లేవని డీసీపీ దీక్షిత్ గేదం తెలిపారు. బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించిన తర్వాత పేరును విజయ్ దాస్‌గా మార్చుకున్నాడని పేర్కొన్నారు. ఐదారు నెలల కిందట ముంబయికి వచ్చినట్లు వివరించారు. మొదట నిందితుడు హౌస్‌కీపింగ్ ఏజెన్సీలో పని చేసే వాడని పేర్కొన్నారు. నిందితున్ని అరెస్టు చేసిన పోలీ సులు.. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి, కస్టడీకి కోరనున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ప్రస్తుతం కేసు విచారణ జరుగుతుందన్నారు. నిందితుడిని పోలీసులు శనివారం రాత్రి 2.50గంటలకు థానేలోని హిరానంది ప్రాంతంలో అరెస్టు చేశారు. ఈ ప్రాంతంలోనే కార్మికులతో కలిసి నివాసం ఉంటున్నాడు.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల బరిలో

# 719 మంది అభ్యర్థులు



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు 719 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఆప్ అధిపతి, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పోటీ చేస్తున్న న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో పోటీ చేస్తున్నారు. మొత్తం 1,040 నామినేషన్లు దాఖలయ్యాయి. ఉప సంహరణ గడువు తర్వాత 981 నామినేషన్లను ఎన్నికల అధికారులు పరిశీలించారు. స్క్రూటినీ తర్వాత 477 నామినేషన్లను తిరస్కరించారు. దీంతో 719 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. కాగా, ఇద్దరు ఢిల్లీ మాజీ సీఎంల కుమారులైన బీజేపీకి చెందిన పర్వేష్ వర్మ (సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు), కాంగ్రెస్‌కు చెందిన సందీప్ దీక్షిత్ (షీలా దీక్షిత్ కుమారుడు) న్యూఢిల్లీ స్థానంలో అరవింద్ కేజ్రీవాల్‌తో తలపడుతున్నారు. అయితే ఈ స్థానం నుంచి అత్యధికంగా అభ్యర్థులు పోటీలో ఉన్నారు. గరిష్టంగా నామినేషన్లు దాఖలయ్యాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఆరోగ్య శ్రీ నిధులను విడుదల చేయాలి

**: తెలంగాణ నెట్వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ డిమాండ్**



**వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేరుకుపోయిన ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ నెట్వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ ఐఎంఎ హాల్ లో విలేకరుల సమావేశాన్ని వైద్యులు నిర్వహించారు. ప్రభుత్వం నుండి క్లెయిమ్‌లు రానందున అన్ని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులు తేదీ 10.1.2025 నుండి ఆరోగ్యశ్రీ రోగులకు చికిత్సను నిలిపివేసాయి అని తెలిపారు. సేవలను నిలిపివేయడానికి కారణాలు తెలుపుతూ ఆసుపత్రులు వారి కన్సల్టేషన్ మొత్తాలను మరియు జీతాలను చెల్లించలేనందున కన్సల్టెంట్‌లు పని చేయడానికి ఇష్టపడరు అని, గత ఆరు నెలలుగా ఆసుపత్రులు తమ మొత్తాన్ని చెల్లించలేక పోయినందున సరఫరాదారులు తమ సరఫరాలను నిలిపివేశారు అని, ఈ ప్రాతినిధ్యంలో మా ప్రతిపాదనలను ఆరోగ్య మంత్రికి, ఆరోగ్యశ్రీ సీఈవోకు కూడా ఫిర్యాదు చేశాం అని వైద్యులు తెలిపారు. వారి నాలుగు ప్రధానమైన డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేశామని వైద్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నెట్వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాకేష్, డాక్టర్ విజయచందర్ రెడ్డి, డాక్టర్ నాగార్జున రెడ్డి, డాక్టర్ రమేష్, డాక్టర్ సుదీర్ కుమార్,డాక్టర్ సమర్థ రెడ్డి, డాక్టర్ మహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాల్లో చిరస్మరణీయుడు

# కామ్రేడ్ చెన్నమల్ల నర్సయ్య

**-సిపిఐ (ఎం.ఎల్) ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రన్న**
**-నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**





**నారక్కపేట:** దోపిడి, పీడన, అణచివేతలేని సమానత్వ సమాజ స్థాపన కోసం జరిగే పోరాటాల్లో కామ్రేడ్ చెన్నమల్ల నర్సయ్య చిరస్మరణీయుడిగా వెలగొందుతాడని సిపిఐ (ఎం.ఎల్) ప్రజాపందా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ చంద్రన్న, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి లు తెలిపారు.
నేడు నల్లపెల్లి మండలం నారక్కపేట గ్రామంలో సిపిఐ (ఎం.ఎల్) ప్రజా పంథా నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ చెన్నమల నర్సయ్య ప్రథమ వర్ధంతి సభ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి అధ్యక్షతన జరిగింది.సభ ప్రారంభానికి ముందు కామ్రేడ్ చెన్నమల్ల నర్సయ్య స్మారకార్థం నిర్మించిన స్థూపం వద్ద కామ్రేడ్ చంద్రన్న జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమరవీరులను స్మరిస్తూ ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందిఅనంతరం సభ జరిగింది ఈ సభకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై మాట్లాడారు.నీతి, నిజాయితీ, నిస్వార్థంతో ప్రజల తలలో నాలుకలగా కామ్రేడ్ చెన్న మల్ల నర్సయ్య మెదిలారని గుర్తు చేశారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం తుదికంత పరితపించాడన్నారు.నారక్కపేట సర్పంచిగా ప్రజలందరికీ నిస్వార్థంగా ప్రజాసేవ చేశాడన్నారు. చెన్న మల్ల నర్సయ్య స్పూర్తితో ప్రజలంతా ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) ప్రజా పంథా ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు కామ్రేడ్ పూనేం ప్రభాకర్ ,నల్లబెల్లి మాజీ ఎంపీపీ బానోత్ సారంగపాణి, సిపిఐ ఎం.ఎల్ జోనల్ కమిటీ కార్యదర్శి ఈర్ల పైడి, సొసైటీ చైర్మన్ మురళి, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ గుప్తా, కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ ,ప్రజా పంథా జిల్లా నాయకులు మైదంపాణి, బాబురావు, జి. రవి, ధార లింగన్న, బిచ్చ, జవహర్లాల్ ,పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, చెన్న మల్ల చైతన్య, కిరణ్, ఆలోచన తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిన్నమల్ల నర్సయ్య స్మృతి గీతాలు ఆవిష్కరించారు. ప్రజా కళాకారులు రాజేందర్, సుమన్ ,కరీంనగర్ కళా బృందం రాసి పాడిన పాటలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

## ఆర్చరీ ఛాంపియన్షిప్-2025

# సాధించిన రశ్మితా రెడ్డి

**- జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్ పోటీలలో బంగారు పతకం**








**సిద్దిపేట, జనవరి 19**

సిద్దిపేటకు చెందిన చిరుకోటి రశ్మిత రెడ్డి జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆర్చరీ ఛాంపియన్ షిప్-2025 పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించింది.సంగారెడ్డి జిల్లా కొల్లూరులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ మైదానంలో ఆదివారం ఈ పోటీలు జరిగాయి. తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఛాంపియన్ షిప్ పోటీలలో వివిధ జిల్లాల నుంచి ఆర్చరీ క్రీడాకారులు పాల్గొన్నారు.అయా జిల్లాల స్థాయిలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు రాష్ట్రస్థాయిలో ఈ పోటీలను నిర్వహించారు.వివిధ జిల్లాల నుంచి హాజరైన 31 మంది క్రీడాకారులతో పోటీ పడిన రశ్మిత రెడ్డి ప్రథమ ఆర్చరీ స్థానంలో నిలిచింది.రంగారెడ్డి జిల్లాలోని తెలంగాణ క్రీడా పాఠశాలలో రశ్మితారెడ్డి 9వ తరగతి చదువుతోంది.తెలంగాణ క్రీడా పాఠశాలలో తనకు ఇష్టమైన ఆర్చరీ క్రీడలో అక్కడి ఉపాధ్యాయులు,స్పోర్ట్స్ కోచ్ రవిశంకర్ సాయంతో మెళకువలు నేర్చుకుంది. పాఠశాల,మండల, జిల్లా స్థాయి పోటీలలో అర్చరీలో ప్రతిభ కనబరచడంతో రశ్మితా రెడ్డిని రాష్ట్రస్థాయి పోటీలకు నిర్వాహకులు ఎంపిక చేశారు.

రంగారెడ్డి జిల్లా పక్షాన రశ్మితా రెడ్డి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని బంగారు పతకం సాధించింది.

### రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీల్లోనూ...

### రాష్ట్రస్థాయి సీఎం కప్-2024 పోటీలలో స్టేట్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ లో రశ్మితా రెడ్డి

సిద్దిపేట జిల్లా తరపున పాల్గొని రెండో స్థానంలో నిలిచింది. సీఎం కప్-2024లో భాగంగా సిద్దిపేట జిల్లాలో గ్రామ మండల జిల్లా స్థాయి ఆర్చరీ పోటీలలో పాల్గొని చక్కటి ప్రతిభను కనబరిచిన ఈ చిన్నారి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది.స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో 2024 డిసెంబర్ 31 నుంచి 2025 జనవరి 1వ తేదీ వరకు ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో సీఎం కప్-2024 కోసం స్టేట్ ఆర్చరీ ఛాంపియన్షిప్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో చక్కటి ప్రతిభను కనబరిచిన రశ్మితా రెడ్డి ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకాన్ని సాధించింది.

### తల్లిదండ్రుల ప్రోత్సాహంతో....

సిద్దిపేట జిల్లా సిద్దిపేట రూరల్ మండలం లక్ష్మీదేవి పల్లికి చెందిన చిరుకోటి నరేందర్ రెడ్డి,లాస్య దంపతుల కుమార్తె రశ్మితా రెడ్డి రంగారెడ్డి జిల్లాలోని క్రీడా పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది.వృత్తిరీత్యా హెూం గార్డు అయిన చిరుకోటి నరేందర్ రెడ్డి ప్రస్తుతం హెూంగార్డ్స్ అసోసియే షన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షునిగా వ్యవహరిస్తున్నారు.వృత్తిరీత్యా సిద్దిపేటలో ఉంటున్న నరేందర్ రెడ్డి,లాస్య దంపతులు తమ కూతురు రశ్మితా రెడ్డికి క్రీడల పట్ల ఉన్న ఆసక్తిని గమనించి ప్రోత్సహించారు.తల్లిదండ్రుల ప్రోత్సాహంతో మెరీడియన్ పాఠశాలలో చదువుతున్నప్పుడే క్రీడల్లో ప్రతిభను కనబరిచింది.దీంతో నాలుగో తరగతి చదువుతున్నప్పుడు తెలంగాణ క్రీడా పాఠశాల ఎంపికకు జరిగిన పోటీ పరీక్ష రాయించారు. క్రీడా పాఠశాలకు నిర్వహించిన పోటీ పరీక్షలో రశ్మితా రెడ్డి చక్కటి ప్రతిభ కనబరిచి క్రీడా పాఠశాలలో సీటు సాధించింది.ఐదో తరగతిలో క్రీడా పాఠశాలలో చేరిన రశ్మితా రెడ్డి తనకు ఆసక్తి కలిగిన ఆర్చరీ క్రీడలో శిక్షణ పొందుతూ చదువుతోంది .ఈ సందర్భంగా రశ్మితా రెడ్డి మాట్లాడుతూ ఆర్చరీ క్రీడలో మరిన్ని పథకాలు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పొందేందుకు కృషి చేస్తానని తెలిపింది. తెలంగాణ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆర్చరీ ఛాంపియన్షిప్ పోటీలలో బంగారు పతకాన్ని సాధించిన రశ్మితారెడ్డిని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కోచ్ రవిశంకర్,సిద్దిపేట పోలీస్‌కమిషనర్ అనురాధ అభినందించారు.రశ్మితా రెడ్డి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# జగిత్యాల జిల్లాలో విషాదం.. ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి



**జగిత్యాల:** ఆర్టీసీ బస్సు మహిళ మృతి చెందిన విషాదకర సంఘటన జగిత్యాలజిల్లా కేంద్రంలోని కరీంనగర్ వెళ్లే రోడ్డు వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..జగిత్యాలలోని బుడిగజం గాల కాలనీకి చెందిన తూర్పాక తిరుపతమ్మ (40) అనే మహిళ రోడ్డు దాటుతుండగా నిజామాబాద్-1 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలపాలైన తిరుపతమ్మను స్థానికులు జగిత్యాల ప్రభుత్వ హాస్పిటల్‌లో చేర్పించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వ్యక్తిని చెంపపై కొట్టి, కాలితో తన్నిన ట్రాఫిక్ పోలీస్..



**భోపాల్:** ఒక వ్యక్తిపై ట్రాఫిక్ పోలీస్ జులుం ప్రదర్శించాడు. అతడ్ని లాగి కిందపడేశాడు. పైకి లేచిన ఆ వ్యక్తి చెంపపై కొట్టాడు. కాలితో తన్నాడు.ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఆ ట్రాఫిక్ పోలీస్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈ సంఘటన జరిగింది. ఆనంద్ నగర్ కూడలి వద్ద గవర్నర్ కాన్వాయ్ వెళ్తుండగా ఒక వ్యక్తి రోడ్డు పక్కగా నిల్చొన్నాడు. అక్కడున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ అతడ్ని చూసి ఆగ్రహం చెందాడు. పరుగున ఆ వ్యక్తి వద్దకు చేరుకున్నాడు. అతడ్ని లాగి కిందపడేశాడు. పైకి లేచి నడిచి వెళ్తున్న ఆ వ్యక్తిని కాలితో తన్నడంతోపాటు అతడి చెంపపై కొట్టాడు.కాగా, ఒకరు మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేసిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో అకారణంగా ఆ వ్యక్తిపై దాడి చేసిన ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మరోవైపు ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) దీనిపై స్పందించారు. ఈ సంఘటనపై దర్యాప్తునకు ఆదేశించినట్లు తెలిపారు. ఎవరిది తప్పో అన్నది తెలుసుకునేందుకు ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తామని చెప్పారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం గుడ్‌న్యూస్.. ఇక ప్రీమియం ట్రైన్లలో ప్రయాణానికి గ్రీన్‌సిగ్నల్..!



**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు తీపికబురు చెప్పింది. రైల్వే మంత్రిత్వ శాఖ లీవ్ ట్రావెల్ కన్సెషన్ విసర్తిస్తూ నిర్ణయం తీసుకుంది. దాంతో ప్రభుత్వ ఉద్యోగులు 385 ప్రీమియం ట్రైన్లలో ప్రయాణించేందుకు అనుమతి ఇచ్చి ంది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఇందులో వందే భారత్, హమ్‌సఫర్, తేజస్, రాజధాని, శతాబ్ది, దురంతో రైలు ఉన్నాయి. ప్రస్తుతం 136 వందే భారత్ రైళ్లు, 97 హమ్‌సఫర్, ఎనిమిది తేజస్ రైళ్లు, రాజధాని, శతాబ్ది, దురంతో వంటి 144 రైళ్లు ఉండగా.. వీటిలో ప్రయాణం చేయవచ్చని చెప్పింది. రాజధాని, శతాబ్ది, దురంతో కేటగిరీలోని 144 ప్రస్తుత రైళ్లలో ప్రభుత్వ ఉద్యోగులు ఇప్పటికే విలాసవంతమైన ప్రయాణాన్ని ఆస్వాదిస్తున్నారు. తాజాగా నిర్ణయంతో దేశంలోని అన్ని జోన్లలోని 385 రైళ్లలో ప్రభుత్వ ఉద్యోగులు ఎల్‌టీసీ కింద ప్రయాణానికి టికెట్లను బుక్ చేసుకునేందుకు వీలుంటుంది.ఉద్యోగులు ఎల్‌టీసీ కింద స్వస్థలాలు, దేశంలోని ఏదైనా గమ్యస్థానానికి ప్రయాణం చేయొచ్చు. వందే భారత్, తేజస్, శతాబ్ది ఎక్స్‌ప్రెస్ రైళ్లలో తక్కువ, మధ్యస్థ దూరంగా ఉండే ప్రయాణాలకు లెవల్ 11 వరకు ఉన్న ఉద్యోగులు చైర్‌కార్ ప్రయాణాలు చేయవచ్చు. లెవల్ 12 అంతకంటే ఎక్కువ స్థాయి ఉద్యోగులు ఈ రైళ్లలో ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ ప్రయాణానికి అర్హులు. లెవల్ 12, అంతకంటే ఎక్కువ స్థాయి ఉద్యోగులు సుదూర ప్రయాణాలకు ఏసీ సెకండ్ క్లాస్‌లో ప్రయాణం చేయవచ్చు. లెవల్ 6 నుంచి 11 వరకు ఉన్న ఉద్యోగులు ఏసీ సెకండ్ క్లాస్‌లో.. ఇక లెవల్ 5.. అంతకంటే తక్కువ స్థాయి ఉద్యోగులు ఏసీ థర్డ్ క్లాస్‌లో ప్రయాణాలు చేయొచ్చని వివరించింది. ఇదిలా ఉండగా లీవ్ ట్రావెల్ కన్సెషన్ ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు సంవత్సరాల వ్యవధిలో దేశంలోని ఎక్కడికైనా ప్రయాణించేందుకు ఈ పథకం ఉపయోగపడుతుంది. ఇందులో రాయితీ ఇస్తారు. ఉద్యోగులు ప్రతి రెండేళ్లకోసారి స్వస్థలాలు, దేశంలో ఎక్కడికైనా వెళ్లొచ్చు.

# బ్యాంకు అధికారుల వేధింపులకు మరో రైతు బలి.. ఆదిలాబాద్ జిల్లాలో విషాదం



**ఆదిలాబాద్:** బ్యాంకు అధికారుల వేధింపులకు మరో రైతు బలయ్యాడు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బ్యాంకుకు వెళ్లి రైతు ఆత్మహత్య చేసుకున్న ఉదంతం మరువకముందే అదే జిల్లాలో మరో ఘటన వెలుగులోకి వచ్చింది. ఉట్నూరు మం డలం లింగోజితండా సేవదాస్ నగర్‌కు చెందిన రాథోడ్ గోకుల్ అనే రైతు బ్యాంకు నుంచి రుణం పొందాడు. అయితే ఆ డబ్బును సరైన సమయంలో చెల్లించలేదని ఇటీవల బ్యాంకు అధికారులు ఒత్తిడి చేశారు. బ్యాంకు అధికారుల వేధింపులు తాళలేకఈ నెల 12న రాథోడ్ గోకుల్ పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించారు. రిమ్స్‌లో చికిత్స పొందుతూ ఇవాళ గోకుల్ తుదిశ్వాస విడిచాడు.రైతు మరణవార్త తెలిసిన వెంటనే మాజీ మంత్రి జోగు రామన్న ఆస్పత్రికి వెళ్లి రైతు కుటుంబసభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. రైతు కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని చేశారు.

# ఆంధ్ర అభివృద్ధికి అహర్నిశలు కంకణ బద్దులమై ఉంటాం : అమిత్ షా



**అమరావతి :** కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కృష్ణా జిల్లా గన్నవరం మండలం కొండపావులూరులో రూ. 160 కోట్లతో నూతనంగా నిర్మించిన జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ( ఎన్ఐడీఎం), ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కేంద్రాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో అమిత్ షా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కంకణబద్దులై ఉన్నారని వెల్లడించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని నిర్మాణానికి 27 వేల కోట్లను హడ్కో, ప్రపంచ బ్యాంక్ ద్వారా రుణాలుగా అందించారని తెలిపారు. విశాఖ స్టీల్ కర్మాగారానికి ఇటీవల రూ.11,440 కోట్లను మంజూరు చేశారని వెల్లడించారు.

# కేసీఆర్ లేని తెలంగాణను ప్రజలు ఊహించుకోలేకపోతున్నారు.. ఎన్నారైలతో బోయిన్‌పల్లి వినోద్‌కుమార్

**హైదరాబాద్ :** కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ తెలిపారు. కేసీఆర్ లేని తెలంగాణను ప్రజలు ఊహించుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని.. కేంద్రం ప్రభుత్వంలోని వివిధ సంస్థలు లెక్కలతో సహా మన అభివృద్ధిని అభినందిస్తూ అవార్డులు అందించాయని గుర్తుచేశారు. కానీ తెలంగాణలో ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవని అన్నారు. తెలంగాణలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఎన్నారై బీఆర్ఎస్ యూకే నూతన కార్యవర్గ మొదటి సమావేశాన్ని ఇవాళ జూమ్ కాల్‌లో నిర్వహించారు. ఎన్ఆర్ఐ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వినోద్‌కుమార్, ఎన్నారై బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం హాజరయ్యారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. కేసీఆర్ 2001లో టీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసిన సమయంలో అలాగే తెలంగాణ ఉద్యమానికి ఎల్లప్పుడూ ఎన్ఆర్ఐలు వెన్నుదన్నుగా నిలబడ్డారని గుర్తుచేశారు. ముఖ్యంగా ఎన్ఆర్ఐ యూకే తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. అందుకే వాళ్లు అంటే తనకు ప్రత్యేకమైన అభిమానమని పేర్కొన్నారు. మళ్లీ



తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. అప్పటి వరకు ప్రజా సమస్యలను తీసుకుని ముందుకెళ్లాలని సూచించారు. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఎన్నారైలంతా వివిధ అంశాలను ప్రజలకు తెలిసేలా ప్రభుత్వాన్ని ప్రశ్నించాల న్నారు.కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 20 ఏళ్ల వెనక్కి వెళ్లిందని అనిల్ కూర్మాచలం అన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో అరాచక పాలనను కొనసాగిస్తుందని ఆరోపించారు. బాధ్యత గల బీఆర్ఎస్ కార్యకర్తలుగా ప్రజల పక్షాన నిలబడి సోషల్‌మీడియా వేదికగా, అలాగే లండన్‌లో ప్రత్యేక నిరసన కార్యక్రమాల ద్వారా కాంగ్రెస్‌ను నిలదీయాలని ఎన్ఆర్ఐ కార్యకర్తలకు సూచించారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చే ప్రతి పిలుపునకు స్పందించి అన్ని కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొనాలని నిర్ణయించినట్లు బీఆర్ఎస్ ఎన్నారై యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అడుగడుగునా ప్రశ్నిస్తామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అండగా ఉండాటమని చెప్పారు. ముఖ్యంగా సోషల్‌మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీని నిలదీసి, వారి మోసాలను ఎండగడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్నారై బీఆర్ఎస్ సెల్ వ్యవస్థాపక అధ్యక్షులు అనిల్ కూర్మాచలం, అధ్యక్షులు నవీన్ రెడ్డి, ఉపాధ్యక్షులు హరి గౌడ్ నవాపేట్, సతీశ్ రెడ్డి గొట్టిముక్కుల, సత్య మూర్తి చిలుముల, జనరల్ సెక్రటరీ రత్నాకర్ కడుదుల, అడ్వైజరీ బోర్డు వైస్ చైర్మన్ శ్రీకాంత్ జెల్ల గణేశ్ కుప్పాల, కార్యదర్శులు సతీశ్ రెడ్డి బండ, సురేశ్ గోపతి, అబ్దుల్ జాఫర్, కార్యదర్శి ఐటీ, మీడియా పీఆర్ రవి ప్రదీప్ పులుసు, కమ్యూనిటీ అఫైర్స్ చైర్మన్ రమేశ్ ఇస్సంపల్లి, లండన్ ఇంచార్జ్ సత్యపాల్ రెడ్డి పింగలి, సంయుక్త కార్యదర్శులు నవీన్ మాదిరెడ్డి, ప్రశాంత్ రావు కటికనేని, రామకృష్ణ కలకుంట్ల, సోషల్ మీడియా కోట్ల,

# రోజూ రాత్రి డిన్నర్ అనంతరం ఇలా చేయండి.. అధిక బరువు త్వరగా తగ్గుతారు..!

**హైదరాబాద్ :** అధిక బరువును తగ్గించుకోవడం అన్నది ఎంత కష్టంగా ఉంటుందో అందరికీ తెలిసిందే. అధికంగా బరువు ఉన్నవారు దాన్ని తగ్గించుకునేందుకు నానా అవస్థలు పడుతుంటారు. ఇందుకు అనేక మార్గాలను అనుసరిస్తుంటారు. బరువు ఎక్కువగా ఉన్నవారు రోజూ వ్యాయామం చేయాల్సి ఉంటుంది. పౌష్టికాహారం తీసుకోవాలి. రోజుకు తగినన్ని గంటల పాటు నిద్ర కూడా అవసరమే. నీళ్లను కూడా తగిన మోతాదులో తాగాల్సి ఉంటుంది. ఇంకా అనేక జాగ్రత్తలను పాటించాలి. అయితే బరువు వేగంగా తగ్గాలని అనుకునేవారు రాత్రి పూట డిన్నర్ అనంతరం పలు అలవాట్లను పాటించాల్సి ఉంటుంది. దీంతో శరీర మెటబాలిజం పెరుగుతుంది. కొవ్వు వేగంగా కరుగుతుంది. అధిక బరువు త్వరగా తగ్గుతారు. ఇక ఆ అలవాట్లు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.శరీర మెటబాలిజం..సాధారణంగా మన శరీర మెటబాలిజం రాత్రి పూట తక్కువగా ఉంటుంది. కానీ రాత్రిపూట మెటబాలిజంను పెంచితే మనం నిద్రిస్తున్నా కూడా మన శరీరం క్యాలరీలను ఖర్చు చేస్తూనే ఉంటుంది. అందుకు గాను మనం రాత్రి పూట డిన్నర్ అనంతరం తేలికపాటి వాకింగ్ చేయాలి. కనీసం 10 నుంచి 15 నిమిషాల పాటు వాకింగ్ చేయాలి. దీంతో శరీర మెటబాలిజం పెరుగుతుంది. మనం నిద్రిస్తున్నా కూడా మన శరీరం క్యాలరీలను కరిగిస్తూనే ఉంటుంది. దీంతో కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గాలనుకునే ప్రక్రియ వేగవంతం



అవుతుంది. కనుక రాత్రి తిన్న అనంతరం కచ్చితంగా వాకింగ్ చేయాలి. అలాగే రాత్రి పూట భోజనం అనంతరం హెర్బల్ టీలను సేవించాలి. ముఖ్యంగా పెప్పర్‌మింట్ టీ లేదా కమోమిల్ టీని తాగాలి. ఇవి జీర్ణక్రియను మెరుగు పరిచి మెటబాలిజంను పెంచుతాయి. దీంతోపాటు కడుపు నిండిన భావనను కలిగిస్తాయి. దీంతో మనం రాత్రి పూట అధికంగా ఆహారం తీసుకోకుండా జాగ్రత్త పడతాము. నిద్ర కూడా చక్కగా పడుతుంది. అధిక బరువు తగ్గుతారు. కనుక రాత్రి పూట ఈ హెర్బల్ టీలను సేవిస్తే మంచిది.భోజనానికి, నిద్రకు మధ్య గ్యాప్..రాత్రి పూట భోజనానికి, నిద్రకు మధ్య కనీసం 3 గంటల వ్యవధి ఉండేలా చూసుకోండి. దీంతో మనం తిన్న ఆహారం త్వరగా, సులభంగా జీర్ణమవుతుంది. జీర్ణక్రియ మెరుగు పడుతుంది. మన శరీరంలో కొవ్వు చేరకుండా ఉంటుంది. అలాగే రాత్రి పూట శక్తి కోసం మన శరీరం ఎక్కువగా గ్లూకోజ్ మీద కాకుండా కొవ్వు మీద ఆధార పడుతుంది. దీంతో మనం నిద్రిస్తూ ఉన్నా సరే కొవ్వు కరిగిపోతుంది. అధిక బరువు తగ్గుతారు. అలాగే రాత్రి పూట భోజనంలో లేదా భోజనం చేసిన అనంతరం ఎలాంటి తీపి పదార్థాలను తినకూడదు. ఇది క్యాలరీలను పెంచుతాయి. బరువు అధికంగా పెరిగేలా చేస్తాయి. కనుక రాత్రి పూట తీపి పదార్థాలను తినడం మానేయాలి. దీంతో బరువును సులభంగా తగ్గించుకోవచ్చు.ఒత్తిడి..ఒత్తిడిని తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. రాత్రిపూట నిద్రకు ముందు కనీసం 5 నుంచి 10 నిమిషాల పాటు శ్వాస పీల్చుకునే వ్యాయామాలు చేయాలి. శ్వాసపైనే ధ్యాస పెట్టాలి. ఈ వ్యాయామాలు చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. శరీరంలో హ్యాప్పీ హార్మోన్లు రిలీజ్ అవుతాయి. ఇవి శరీర మెటబాలిజంను పెంచుతాయి. దీంతో కొవ్వు కరిగి బరువు తగ్గుతారు. అలాగే రాత్రి పూట కంప్యూటర్లు, ఫోన్లను వాడకండి. టీవీలను చూడడం కూడా తగ్గించండి. ఇలా చేయడం వల్ల శరీరంపై పడే నెగెటివ్ ప్రభావం తగ్గుతుంది. ఇది కూడా బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఇలా రాత్రి పూట డిన్నర్ అనంతరం పలు జాగ్రత్తలను పాటించడం వల్ల అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు.

# పవన్‌ను సీఎం సీఎం అని అన్నప్పుడు.. లోకేశ్‌ను డిప్యూటీ సీఎం అంటే తప్పేంటి?.. నిలదీసిన టీడీపీ నేత



**అమరావతి :** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలనే డిమాండ్లు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఇప్పటివరకు టీడీపీ కార్యకర్తల నుంచే వినిపించగా.. ఇప్పుడు సెకండ్ గ్రేడ్ కేడర్ కూడా ఈ డిమాండ్‌ను వినిపిస్తుంది. తాజాగా మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ కూడా నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని అడిగారు.నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ డిమాండ్ చేశారు. ఎవరి పార్టీ కార్యకర్తల మనోభావాలు వారికి ఉంటాయని, దీన్ని సోషల్ మీడియా, మీఇయా ఛానళ్లు వక్రీకరించడం సరికాదని హితవుపలికారు. నారా లోకేశ్ కష్టాన్ని గుర్తించాలని కేడర్ కోరుకోవడంలో తప్పేముందని ప్రశ్నించారు. ఓడిపోయి, భవిష్యత్తు ఏంటో కూడా తెలియని జగన్నే సీఎం.. సీఎం అని అంటున్నారని తెలిపారు. పవన్ కల్యాణ్‌ను కూడా జనసేన కార్యకర్తలు సీఎం.. సీఎం అని పిలుస్తున్నారు.. అలాంటిది తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసి, కార్యకర్తల్లో ధైర్యం నింపిన లోకేశ్‌ను డిప్యూటీ సీఎం అంటే తప్పేంటి అని నిలదీశారు. కరుడుగట్టిన టీడీపీ కార్యకర్తగా లోకేశ్ డిప్యూటీ సీఎం కావాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఇది తన ఒక్కడి అభిప్రాయం కాదని.. కార్యకర్తల మనసులోని మాట అని చెప్పారు. దీనిపై పార్టీ అధినేత చంద్రబాబు తీసుకునే నిర్ణయమే ఫైనల్ అని.. అది కార్యకర్తలు అందరికీ శిరోధార్యం అని స్పష్టం చేశారు.నారా లోకేశ్‌ను డిప్యూటీ సీఎం చేయాలన్న పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసులు రెడ్డి ప్రతిపాదనను తాను సమర్థిస్తున్నానని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. డిప్యూటీ సీఎం పదవికి నారా లోకేశ్ వంద శాతం అర్హుడని పేర్కొన్నారు. రాజకీయంగా అనేక డక్కామొక్కిలు తిని, అవమానాలు ఎదుర్కొన్న తర్వాత యువగళం పాదయాత్రతో తనలోని నాయకత్వ లక్షణాలను లోకేశ్ నిరూపించుకున్నారని అన్నారు. లోకేశ్ బాబు పోరాట పటిమను చూసి టీడీపీ కేడర్‌తో పాటు రాష్ట్ర ప్రజానీకం కూడా అండగా నిలిచి, ఆయన నాయకత్వానికి జై కొట్టిందని తెలిపారు. డిప్యూటీ సీఎం పదవికి అన్ని విధాల అర్హుడైన లోకేశ్ పేరును పరిశీలించాలని పార్టీ అధిష్ఠానాన్ని కోరారు.

# ఇన్ఫీ టీసీఎస్‌లకు భారీ లాస్.. టాప్-10 సంస్థల్లో ఆరింటి ఎం-క్యాప్ రూ.1.71లక్షల కోట్లు ఆవిరి..!

**ముంబై :** గతవారం దేశీయ స్టాక్‌మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈలోని టాప్-10 సంస్థల్లో ఆరు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 1.71,680.42 కోట్లు ఆవిరైంది. ఐటీ దిగ్గజాలు ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) భారీగా నష్టపోయాయి. గతవారం బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 759.58 పాయింట్లు (0.98శాతం), ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ 228.3 పాయింట్లు (0.97 శాతం) నష్టంతో ముగిశాయి. బీఎస్ఈ-10 సంస్థల్లో ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసె (టీసీఎస్), హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, ఐసీఐసీఐ బ్యాంకు, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ పతనమైంది. మరోవైపు రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీ ఎయిర్‌టెల్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) లాభ పడ్డాయి. ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.62,948.4 కోట్ల




నుంచి రూ.7,53,678.38 కోట్లకు పతనమైంది. ఇన్ఫోసిస్ డిసెంబర్ త్రైమాసికం ఆర్థిక ఫలితాలు వెల్లడించిన తర్వాత శుక్రవారం ట్రేడింగ్‌లో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు ప్రాధాన్యం ఇవ్వడంతో ఇన్ఫోసిస్ షేర్లు దాదాపు ఆరు శాతం నష్టపోయాయి. టీసీఎస్ ఎం-క్యాప్ రూ.50,598.95 కోట్లు పతనమై రూ.14,92,714.37 కోట్లకు చేరుకుంది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ.20,605.92 కోట్లు కోల్పోయి రూ.5,53,152.52 కోట్లతో సరిపెట్టుకున్నది.ఐసీఐసీఐ బ్యాంకు మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.16,005.84 కోట్ల నష్టంతో రూ.8,65,495.17 కోట్లకు పడిపోయింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఎం-క్యాప్ రూ.15,640.8 కోట్ల నష్టంతో రూ.12,51,799.81 కోట్లకు చేరుకుంది. ఐటీసీ ఎం-క్యాప్ రూ.5,880.51 కోట్లు కోల్పోయి రూ.5,50,702.93 కోట్లకు పరిమితమైంది.మరోవైపు, రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.79,773.34 కోట్ల వృద్ధితో రూ.17,60,967.69 కోట్లకు పెరిగింది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ఎం-క్యాప్ రూ.18,697.08 కోట్లు పుంజుకుని రూ.6,81,930.22 కోట్లకు చేరుకుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సైఫ్ దాడి కేసు: పోలీసుల కస్టడీలో నిందితుడు ఏం చెప్పాడు?

**ముంబై :** అయితే తాజాగా పోలీసుల విచారణలో అతడు ఒక రెస్టారెంట్‌లో వెయిటర్ ని అని చెప్పినట్టు సమాచారం. అంతేకాదు సైఫ్ పై దాడి చేశానని నేరం చేసినట్లు అంగీకరించినట్టు ముంబై పోలీసులు వెల్లడించారు.సైఫ్ అలీ ఖాన్ కత్తిపోటు ఘటనలో తాజా పరిణామం ఏమిటో తెలుసుకోవాలని ప్రజలు సర్వత్రా ఉత్కంఠగా వేచి చూస్తున్నారు. ముంబై పోలీసులు ఈ ఉదయం థానే నుండి ఈ కేసులో ప్రధాన నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు అయిన నిందితుడు ఇంతకుముందు సైఫ్ ఖాన్ ఇంట్లో హౌస్ కీపింగ్ పని కోసం వెళ్లాడని కథనాలొచ్చాయి. అయితే తాజాగా పోలీసుల విచారణలో అతడు ఒక రెస్టారెంట్‌లో వెయిటర్ ని అని చెప్పినట్టు సమాచారం. అంతేకాదు సైఫ్ పై దాడి చేశానని నేరం చేసినట్లు అంగీకరించినట్టు ముంబై పోలీసులు వెల్లడించారు.నిందితుడి వేటలో సుమారు 100 మంది పోలీసులు పాల్గొన్నారు. ప్రస్తుతం థానేలో చిక్కిన నిందితుడి విచారణ సాగుతోంది.ఆదివారం మధ్యాహ్నం బాంద్రా మెట్రోపాలిటన్ కోర్టులో హాజరుపరచనున్నారని తెలిపారు. పోలీసు సిబ్బందిలో ఒక అధికారి జాతీయ మీడియాకు ఇచ్చిన వివరాల ప్రకారం....అవును నేనే ఈ నేరం చేసానని అతడు అంగీకరించినట్టు తెలిసింది. ఈరోజు అరెస్టయిన వ్యక్తి విజయ్



దాస్ బంగ్లాదేశ్ జాతీయుడని పేర్కొన్నారు. అతడికి బిజోయ్ దాస్, మొహమ్మద్ ఇలియాస్, బిజె అనే ఇతర పేర్లు ఉన్నాయి. ఆ పేర్లతో ఐడీలు కూడా ఉన్నాయని పోలీసులు గుర్తించారు. అయితే వారు అతడిని మొహమ్మద్ షరీఫుల్ ఇస్లాం షాజాద్ (30) గా గుర్తించారు. ఇది అతడి అసలు పేరు. అతడు తన బంగ్లాదేశ్ మూలాలను దాచడానికి భారతదేశంలోకి ప్రవేశి ంచిన తర్వాత విజయ్ దాస్‌గా పేరు మార్చు కున్నాడు. మొహమ్మద్ షరీఫుల్ ఇస్లాం షాజాద్ బాలీవుడ్ నటుడు సైఫ్ ఖాన్ పై దాడి అనంతరం ఎప్పటికప్పుడు తాను ఉండే చోటును మార్చాడు. సిసిటివి కెమెరాల ద్వారా ఈ విషయం వెల్లడైంది.

దాదర్, వర్లి ప్రాంతాలలో అతడు దాక్కున్నాడు. దాడి జరిగిన దా దాపు 70 గంటల తర్వాత దట్టమైన మడ అడవులలో దాక్కున్న సమయంలో అతడు థానేలోని ఘోడ్‌బందర్ ప్రాంతానికి వచ్చి అక్కడ పోలీసులకు పట్టుబడ్డాడు. తనను ఎవరో వెంబడిస్తున్నారని, తనకు దగ్గరగా ఎవరో ఉన్నారని గ్రహించి మొహమ్మద్ భయపడిపోయాడని.. కానీ చివరికి విధి నిర్ణయమైందని, అతడు పట్టుబడ్డాడని పోలీసులు తెలిపారు. పట్టుబడిన నిందితుడిని ముంబై ఖార్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులు విచారిస్తున్నారు.ఇద్దరు అనుమానితులపై పోలీస్ వేట :అయితే సైఫ్ పై దాడి కేసులో ఇద్దరు అనుమానితులను పోలీసులు ఛేజ్ చేసారు. థానేలో పట్టుబడిన వ్యక్తి విజయ్ దాస్ కాగా, దుర్గ్‌కు చెందిన ఆకాష్ కనోజీని దుర్గ్‌లోని ఆర్‌పిఎఫ్ పోలీసులు విచారించారు. అయితే కనోజీ నిర్దోషి. అతడిని పోలీసులు విడిచిపెట్టారు. అతడు విడుదలైన అనంతరం.. తాను నిందితుడిని కాదని, ఎటువంటి నేరం చేయలేదని మీడియాతో పేర్కొన్నాడు. నేను ఏ తప్పు చేయలేదు. నన్ను ఇక్కడికి విచారణ కోసం తీసుకువచ్చారని చెప్పాడు. పోలీసులు కూడా అతడిని అనుమానితుడుగానే పేర్కొన్నారు. ప్రస్తుతం థానేలో దొరికిన విజయ్ దాస్ అలియాస్ మొహమ్మద్ ఇస్లాం అసలు నిందితుడు.

# కేంద్ర ప్రభుత్వ అధికారి స్పీడుకు బ్రేకులు.. తమకేం తెలియదన్న హోంశాఖ




**తిరుపతి:**తిరుపతిలో వరుస సంఘటలపై కేంద్ర ప్రభుత్వానికి చెందిన విపత్తు నిర్వహణ విభాగం అదనపు డైరెక్టర్ సంజీవ్ కుమార్ జిందాల్ సమీక్షిస్తారంటూ కేంద్ర విపత్తు నిర్వహణ డైరెక్టర్ ఆశిష్ గవాయ్ రాసిన లేఖ పెను దుమారం రేపింది.
తిరుపతిలో వరుస సంఘటలపై కేంద్ర ప్రభుత్వానికి చెందిన విపత్తు నిర్వహణ విభాగం అదనపు డైరెక్టర్ సంజీవ్ కుమార్ జిందాల్ సమీక్షిస్తారంటూ కేంద్ర విపత్తు నిర్వహణ డైరెక్టర్ ఆశిష్ గవాయ్ రాసిన లేఖ పెను దుమారం రేపింది. కేంద్ర హోంమంత్రి పర్యటనకు వచ్చిన విపత్తు నిర్వహణ అదనపు డైరెక్టర్ తిరుమల వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడంపై రాష్ట్ర ప్రభుత్వం విస్మయం వ్యక్తం చేసింది. దీనిపై కేంద్ర హోంశాఖకు అభ్యంతరం తెలపడంతో కేంద్ర అధికారి సమీక్ష నిలిచిపోయింది.తిరుమల తిరుపతి దేవస్థానం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న స్వయంప్రతిపత్తి సంస్థ. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి అధికారం లేదు. గతంలో చాలా సార్లు టీటీడీపై పెత్తనం చేయడానికి కేంద్ర ప్రభుత్వాలు చొరవ చూపినా రాష్ట్ర ప్రభుత్వ అభ్యంతరంతో కుదరలేదు. కానీ, ఇటీవల తిరుమలలో జరిగిన ఘటనలపై సమీక్షకు కేంద్ర అధికారి వస్తారంటూ విపత్తు నిర్వహణ డైరెక్టర్ నుంచి లేఖ రావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఉలిక్కి పడింది. టీటీడీపై కేంద్ర పెత్తనమేంటంటూ రాష్ట్ర ప్రభుత్వం సదరు అధికారి కోసం ఆరా తీయగా, కేంద్ర హోంశాఖకు ఆ లేఖతో ఎటువంటి సంబంధం లేదని తేలింది. దీంతో సదరు అధికారి ఓవరాక్షన్ వల్లే టీటీడీకి లేఖ రాశారంటూ కేంద్ర హోంశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారమిచ్చింది. అత్యంత నాటకీయంగా సాగిన ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో ఆసక్తిరేపింది.వైకుంఠ ఏకాదశి దర్శన టోకెన్ల జారీ సందర్భంగా తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత 13వ తేదీన తిరుమల ఆలయం వెలుపల ఉన్న లడ్డూ కౌంటరులో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించింది. తొక్కిసలాటపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించి న్యాయవిచారణకు ఆదేశించింది. అయితే ఈ సంఘటనపై తమకు ఫిర్యాదులు అందాయని కేంద్ర హోంశాఖ పరిధిలోని విపత్తు నిర్వహణ విభాగం డైరెక్టర్ టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడికి లేఖ రాశారు. అంతేకాకుండా తమ సంస్థ అదనపు డైరెక్టర్ సమీక్షిస్తారంటూ ఆ లేఖ ద్వారా సమాచారమిచ్చారు. అయితే టీటీడీ కేంద్ర పరిధిలో లేకపోవడం, టీటీడీలో జరిగిన ప్రమాదాలపై సీబీఐ వంటి సంస్థలు విచారణ చేపట్టకపోవడంతో కేంద్రం జోక్యం చేసుకోలేకపోయింది. ఇదే సమయంలో ఏ కేంద్ర సంస్థ కూడా నేరుగా రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు లేఖలు రాయకూడదు. ఏదైనా, ఏమైనా సమాచారం కావాలంటే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మాత్రమే లేఖ రాయాలి. కానీ, టీటీడీ వ్యవహారంలో అవేమీ జరగలేదు. కనీసం టీటీడీ ఈవోకు కూడా సమాచారమివ్వలేదు. మా అధికారి వస్తారు. సమీక్షిస్తారంటూ చైర్మన్ నాయుడికి లేఖ రావడంపై రాష్ట్ర ప్రభుత్వానికి చిర్రెత్తుకొచ్చింది. హోంశాఖ నుంచి వచ్చిన లేఖపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సంబంధిత అధికారులతో చర్చించి తమ అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి ఒక్క అధికారి వచ్చి ఏం చూస్తారు? ఏం సమీక్షిస్తారంటూ నిలదీశారని సమాచారం. దీంతో అసలు విషయం బయటపడింది. తిరుమలలో సమీక్ష కోసం హోంశాఖ తరపున ఏ నిర్ణయం తీసుకోలేదని, విపత్తు నిర్వహణ విభాగం అదనపు డైరెక్టర్ సమీక్ష కూడా ఉండదని స్పష్టం చేస్తూ టీటీడీ ఈవో శ్యామలరావుకు లేఖ పంపారు. వాస్తవానికి విజయవాడ సమీపంలోని కొండపావులూరులో నిర్మించిన ఎన్డీఆర్ఎఫ్ భవనాల ప్రారంభానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా వచ్చారు. ఆయన వెంట వచ్చిన విపత్తు నిర్వహణ శాఖ అదనపు డైరెక్టర్ తిరుమలలో శ్రీవారి దర్శానానికి వెళ్లాలని భావించారని, తన పర్యటనకు అధికార ముద్ర వేసుకునేందుకు 'క్రౌడ్ మేనేజ్మెంట్'పై సమీక్ష అంటూ లేఖ పంపారని రాష్ట్ర అధికారులు చెబుతున్నారు. అదనపు డైరెక్టర్ అత్యుత్సాహం, రాష్ట్ర ప్రభుత్వ అభ్యంతరంతో సంజీవ్ కుమార్ జిందాల్ ప్రయత్నాలు బెడిసికొట్టాయని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# దారుణం... పిల్లలకు గంజాయి ఇచ్చి దారుణాలు!

**విజయవాడ :** ఇదంతా గత ప్రభుత్వం పనే అని నేటి ప్రభుత్వ పెద్దలు అంటే.. అధికారంలోకి వచ్చి 7 నెలలు అయినా ఈ తరహా మాటలు ఏమిటో అని పాత ప్రభుత్వ శ్రేణులు స్పందిస్తున్నాయి.గంజాయి విచ్చల విడిగా వ్యాపించిందని.. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా యువత దీనికి బానిసవుతున్నారనే కథనాలు నిత్యం వినిపిస్తూనే ఉన్న సంగతి తెలిసిందే. ఇదంతా గత ప్రభుత్వం పనే అని నేటి ప్రభుత్వ పెద్దలు అంటే.. అధికారంలోకి వచ్చి 7 నెలలు అయినా ఈ తరహా మాటలు ఏమిటో అని పాత ప్రభుత్వ శ్రేణులు స్పందిస్తున్నాయి.ఇక.. గంజాయిని అరికట్టడం కోసం ప్రత్యేక ప్రయత్నాలు చేస్తున్నట్లు ఏపీ హోంమంత్రి అనిత చెబుతున్నారు. ఏది ఏమైనా... ఆరోపణలు, ప్రత్యారోపణల సంగతి అలా ఉంచితే... తాజాగా ఓ షాకింగ్ విషయం తెరపైకి వచ్చి ంది. పల్నాడు జిల్లాలో పిల్లలకు గంజాయి అలవాటు చేసి, వారి తో దొంగతనాలు చేయిస్తున్న దారుణం వెలుగులోకి వచ్చింది .అవును... తనను గంజాయికి మత్తులోకి దించి..



దొంగతనాలు చేయిస్తున్నారని.. చేయను అని అంటే చంపేస్తామని బెదిరిస్తున్నారని.. పోలీసులకు చెప్పినప్పటికీ వారు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఇటీవల నరసరావుపేటకు చెందిన ఓ బాలుడు మీడియా ఎదుట వాపోయిన సంగతి తెలిసిందే. దీంతో.. ఒక్కసారిగా ఈ విషయం వైరల్ గా మారింది.ఈ సందర్భంగా స్పందించిన ఆ బాలుడి తల్లి కీలక విషయాలు వెల్లడించారు. ఇందులో భాగంగా... నరసరావుపేట టౌన్ కి చెందిన షారూఖ్, ఫారుఖ్ లతో పాటు రాధిక అనే ఓ మహిళ ఈ పనులకు పాల్పడుతున్నారని.. ఈ క్రమంలోనే తన కుమారుడికి గంజాయి అలవాటు చేశారని.. ఆ మత్తులో చోరీలు చేయిస్తున్నారని వాపోయారు.ఇదే సమయంలో తన కుమారుడితో పాటు మరో 10 - 15 మంది మైనర్లనూ ఈ రొంపిలోకి దింపారని ఆమె తెలిపారు. ఈ క్రమంలో విజయవాడలోని జువైనల్ హోమ్ లో మూడు నెలల జైలు శిక్ష అనుభవించి బయటకు వచ్చిన తన కుమారుడిని మళ్లీ ఆ రొంపిలోకి లాగుతున్నారని.. దొంగతనాలు చేయాలని బలవ ంతం చేస్తున్నారని వెల్లడించారు!ఈ సమయంలో...
గతంలో జరి గిందేదో జరిగింది, ఇకపై తమను వదిలేయాలని కోరిన ప్ప టికీ కనికరించడం లేదని.. చంపుతామని బెదిరిస్తున్నారని.. దీ నిపై పోలీసులు పట్టించుకోలేదని.. అందుకే ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లూ ఆమె తెలిపారు. దీంతో.. ఈ విషయం ఒక్కసారిగా వైరల్ గా మారింది.

# గోమూత్రం తాగితే జ్వరం నయం... తెరపైకి సూడో సైన్స్ ప్రచారం



ఈ నెల 15న కనుమ సందర్భంగా చెన్నై వెస్ట్ మాంబళంలోని గోశాలలో జరిగిన గోపూజ కార్యక్రమంలో కామకోటి పాల్గొన్నారు.గోమూత్రం తాగితే జ్వరం నయమైపోతుందని.. అప్పుడప్పుడూ గోమూత్రం తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిదని ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ కామకోటి వ్యాఖ్యానించారు! ఈ వ్యాఖ్యలపై నెట్టింట తీవ్ర చర్చ మొదలయ్యింది. ఈ సమయంలో కామకోటి వ్యాఖ్యలను సూడో సైన్స్ ప్రచారం అంటూ విమర్శలు మొదలైపోయాయి.అవును... ఈ నెల 15న కనుమ సందర్భంగా చెన్నై వెస్ట్ మాంబళంలోని గోశాలలో జరిగిన గోపూజ కార్యక్రమంలో కామకోటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తన తండ్రి.. జ్వరం ఉందని, వైద్యుడి వద్దకు వెళ్లమంటారా అని ఓ సన్యాసిని అడిగారని.. గోముత్రం తాగితే తగ్గిపోతుందని ఆ సన్యాసి చెప్పారని తెలిపారు.ఆ సన్యాసి చెప్పినట్లు తన తండ్రి గోమూత్రం తీసుకున్న 15 నిమిషాల్లోపు జ్వరం తగ్గిపోయిందని కామకోటి చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా... గోమూత్రం అతిపెద్ద ఔష ధమని, శరీరానికి హాని కలిగించే బాక్టీరియాలకు వ్యతిరేకంగా పోరాడే శక్తి ఉందని పేర్కొన్నారు. దీనిపై సోషల్ మీడియా వేదికగా బలమైన చర్చ మొదలైంది.ఇలా ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ గోమూత్రం తాగితే జ్వరం తగ్గుతుందని స్పందించారు.

# గంగా నదిలో పడవ బోల్తా.. ముగ్గురు మృతి, నలుగురు గల్లంతు



**పాట్నా:** గంగా నదిలో పడవ బోల్తా పడింది. ఈ సంఘటనలో ముగ్గురు మరణించారు. మరో నలుగురు గల్లంతయ్యారు. రెస్క్యూ బృందాలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. గల్లంతైన వారి కోసం నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. బీహార్‌లోని కతిహార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం 17 మందితో కూడిన పడవ అమ్దాబాద్ ప్రాంతంలోని గోలాఘాట్ సమీపంలో గంగా నదిలో బోల్తా పడి మునిగింది. అప్రమత్తమైన కొందరు ఈదుకుంటూ నది ఒడ్డుకు చేరుకున్నారు.కాగా, పడవ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు, అధికారులు అక్కడకు చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. నదిలో పడిన పది మందిని రక్షించారు. ఈ సంఘటనలో ముగ్గురు మరణి ంచినట్లు అధికారులు తెలిపారు. ఇద్దరు మృతులను 60 ఏళ్ల పవన్ కుమార్, 70 ఏళ్ల సుధీర్ మండల్‌గా గుర్తించినట్లు చెప్పారు. మరణించిన మరో వ్యక్తిని ఇంకా గుర్తిం చలే దన్నారు.మరోవైపు పడవ బోల్తాపడిన ఘటనలో నలుగురు వ్యక్తులు గంగా నదిలో గల్లం తైనట్లు అధికారులు తెలిపారు. వారి కోసం సహాయక, గాలింపు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పడవలో ఎక్కువ మంది ప్రయాణించడం వల్లనే బోల్తా పడి మునిగి ఉంటుందని అను మానిస్తున్నారు. ప డవ ప్రమాదంపై దర్యాప్తునకు ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ మనేష్ కుమార్ మీనా వెల్లడించారు.

# రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలతో రూపాయి

## లాభం లేదు : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద



**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలతో రాష్ట్రానికి రూపాయి లాభం లేదని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి వివేకానంద ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీ డియా సమావేశంలో మాట్లాడారు .రేవంత్ రెడ్డి బృందం విదేశీ పర్యటనలతో పెట్టు బ డులు రాబోతున్నాయని అసత్యపు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.గతంలో అమెరికా ,దావోస్ పర్యటనలతో పెట్టుబడులు తెచ్చామని ప్రజలను నమ్మించి మోసం చేశారని విమర్శించారు.పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్న విధంగా రేవంత్ రెడ్డి వ్యవహారం ఉందని పేర్కొన్నారు. ప్రజలను మోసం చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నైజమని ఆరోపించారు. అదానీ కంపెనీ నుంచి రూ. 12 వేల కోట్ల పెట్టుబడులు అన్నారు. ఏమయ్యాయని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రూ. 862 కోట్లు మాత్రమే తీసుకొచ్చిందని వివరించారు. ఫార్మా సిటీ ఎయిర్ పోర్ట్ మెట్రో, ఫార్ములా ఈ రేస్ రద్దు చేసిన సీఎం నిర్ణయం వల్ల రాష్ట్రానికి తీరని నష్టం వస్తుందని ఆరోపించారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేక పోవడంతో రాష్ట్రం నుంచి కంపెనీలు ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నాయని వెల్లడించారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అని మోసం చేశారు. దేవుళ్లపై ప్రమాణం చేసి రుణమాఫీ అని రైతులను మోసం చేశారని మండిపడ్డారు.అదాని పెట్టుబడులు అనుమానస్పదమేకాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు వల్ల వచ్చాయని చెప్పుకుంటున్న రూ. 40,232 కోట్ల పెట్టుబడుల్లో అసలు నిజాలు ఏమిటి ? అదాని సంస్థలకు చెందిన రూ. 12,400 కోట్ల పెట్టుబడి అనుమానాస్పదంగానే ఉందని స్పష్టం చేశారు. గోడి కంపెనీ రూ. 160 కోట్ల విలువ చేసే ఒక చిన్న షెల్ కంపెనీ తెలంగాణలో రూ. 8,000 కోట్లు పెట్టుబడి ఎలా పెడుతుందనే సందేహాలు ఉత్పన్నమవుతున్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు.జేఎస్‌డబ్ల్యూ సంస్థ ప్రకటించిన రూ. 9,000 కోట్ల పెట్టుబడి, వెబ్ వర్క్స్ సంస్థ ప్రకటించిన రూ. 5,200 కోట్ల పెట్టుబడి, గోద్రెజ్ సంస్థ ప్రకటించిన రూ. 1,270 కోట్ల పెట్టుబడిలో రూ. 300 కోట్లు గత బీఆర్ఎస్ హయాంలో జరిగినవేనని తెలిపారు. అప్పటి పరిశ్రమల శాఖా మంత్రి కేటీఆర్ చొరవతో టాటా గ్రూప్, గోద్రెజ్ సంస్థ పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయని గుర్తు చేశారు.

# మహాకుంభ మేళాలో అగ్ని ప్రమాదం.. పరుగులు తీసిన భక్తులు..!



**ఉత్తరప్రదేశ్:**ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా జరుగుతున్న ప్రాంతంలో ఆదివారం అగ్ని ప్రమాదం సంభవించింది. సాధువుల కోసం వేసిన టెంట్లలో ఒక్కసారిగా మంటలు చెలరే గాయి. దాంతో సంఘటనా స్థలం మొత్తం భారీగా పొగ కమ్మేసింది. మంటలు ఎగిసి పడడంతో భక్తులు దూరంగా వెళ్లిపోయారు. అయితే, ప్రమాదానికి గల కారణాలు తెలియాలేదు. సంఘటనా స్థలంలో ఫైర్ ఇంజిన్లను మోహరించి మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ఇదిలా ఉండగా.. యూపీ ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ఆదివారం ఉదయం 8 గంటల వరకు 1.7 మిలియన్లకుపైగా భక్తులు మహాకుంభ మేళాకు హాజరయ్యారు. ఏడో రోజు 1.7 మిలియన్ల మందికిపైగా త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు చేసినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. జనవరి 18 నాటికి మహా కుంభమేళా సందర్భంగా సంగం త్రివేణిలో 77.2 మిలియన్లకుపైగా యాత్రికులు స్నానాలు చేసినట్లు పేర్కొంది. ఆదివారం తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కమ్మేసినా.. భక్తులు భారీగా తరలివచ్చి స్నానాలు ఆచరించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులను లెక్క చేయకుండా తరలివస్తున్నారు. మహా కుంభమేళా జనవరి 13న ప్రారంభం కాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనున్నది.

# చంద్రబాబు భజనను పెంచిన పవన్‌కల్యాణ్ : అంబటి సంచలన వ్యాఖ్యలు

**అమరావతి :** ముఖ్యమంత్రి చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ భజన పెంచారని వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. నారా లోకేష్ తండ్రి భజనను తగ్గించగా పవన్‌కల్యాణ్ పెంచారని విమర్శించారు. ఆదివారం తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో అంబటి రాంబాబు మీడియా సమావేశంలో కూటమి ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు.
రాష్ట్రంలో అసమర్ధపాలన కొనసాగుతుందని, , ప్రభుత్వానికి దేనిపైనా కూడా కంట్రోల్ లేదని విమర్శించారు. కేంద్ర మంత్రి అమిత్ షా పర్యటన సందర్భంగా రాష్ట్రంలో అనేక సమస్యలుండగా వైఎస్ జగన్ ప్యాలెస్‌లోపై ఆరోపణలు చేయడం దౌర్భాగ్యకరమని పేర్కొన్నారు. సందు దొరికితే చాలు వైఎస్ జగన్‌పై బుదర చల్లాలనే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.చంద్రబాబు మాదిరిగా క్విడ్‌ప్రోకు పాల్పడి ఇళ్లను తీసుకోలేదని విమర్శించారు. విశాఖ ప్లాంట్ ప్రైవేటీకరణ రద్దు గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన తరువాత ఎన్నో సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, తెలంగాణ నుంచి రూ. 8 వేల కోట్ల విద్యుత్ బకాయిలున్నాయని, వాటి గురించి ఎందుకు మాట్లాడలేదని అన్నారు. చంద్రబాబు అవివేకం వల్లే పోలవరం డయాఫ్రం వాల్ దెబ్బతిందని మరోసారి ఆరోపించారు.



తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ముమ్మాటికి మానవతప్పిదంతోనే జరిగిందని దుయ్యబట్టారు. గతంలో ఎప్పుడూ కూడా తిరుమలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోలేదని వెల్లడించారు. తిరుమలలో జరుగుతున్న మానవతప్పిదాలపై ఎన్డీయే ఎందుకు విచారణ జరిపించడం లేదని అంబటి నిలదీశారు.నారా లోకేష్‌పై అమిత్ షా ఫిర్యాదురాష్ట్రంలో చంద్రబాబు తనయుడు, మంత్రి నారా లోకేష్ ప్రవర్తన తీరుపై అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తమ వద్ద సమాచారం ఉందని అంబటి రాంబాబు పేర్కొన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్కడపడితే అక్కడ వసూళ్ల కార్యక్రమాన్ని చేస్తున్నారని , ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని , లోకేష్‌ను కంట్రోల్‌లో పెట్టాలని అమిత్ షా చంద్రబాబుకు సూచించారని తెలిపారు. చంద్రబాబుకు గత్యంతరం లేకనే పవన్‌ను డిప్యూటీ సీఎంగా చేశారని విమర్శించారు.

# డైరెక్టుగా ఓటీటీలోనే.. యామీ గౌతమ్ ధూమ్‌ధాం ఏ తేదీన వస్తుందంటే..?




**హైదరాబాద్ :** గౌరవం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది బాలీవుడ్ భామ యామీ గౌతమ్ యురి ఫేం ఆదిత్యాధర్‌ను పెళ్లి చేసుకున్న తర్వాత సినిమాలు తగ్గించిన ఈ భామ గతేడాది ఆర్టికల్ 370తో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ప్రస్తుతం ధూమ్‌ధాం సినిమాలో నటిస్తోంది. ప్రతీక్ గాంధీ హీరోగా నటిస్తున్నాడు. తాజాగా ఈ సినిమా పోస్టర్ ఒకటి విడుదల చేశారు.వరుడు కావలెను.. వధువు కావలెను అనే వివాహ ప్రకటనతో సరికొత్తగా డిజైన్ చేసిన ఈ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీ థియేటర్లలో విడుదల కాకుండా.. డైరెక్ట్‌గా ఓటీటీలో ప్రీమియర్ కానుంది. నెట్‌ఫ్లిక్స్ ఈ విషయాన్ని అఫీషియల్‌గా ప్రకటించేసింది. తాజా టాక్ ప్రకారం ధూమ్‌ధాం వాలైంటైన్స్ డేన రిలీజ్ కానుందని తెలుస్తుండగా.. మేకర్స్ నుంచి స్పష్టత రావాల్సి ఉంది.ఇందులో ముంబైకి చెందిన కోయల్ చద్దా అనే మహిళ పాత్రలో నటిస్తోంది. ప్రతీక్ గాంధీ గుజరాత్‌కు చెందిన వెటర్నరీ డాక్టర్ వీర్‌గా కనిపించబోతున్నాడు. పెద్దలు కుదిర్చిన వివావాం, ఇద్దరి మధ్య సాగే ప్రయాణం నేపథ్యంలో కామెడీ, రొమాన్స్, యాక్షన్ ఎలిమెంట్స్ కలయికతో సినిమా ఉండబోతుందని బీటౌన్ సర్కిల్ టాక్.రిషబ్ సేత్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని జ్యోతి దేశ్‌పాండే నిర్మిస్తున్నారు. ఆదిత్యా ధర్, లోకేశ్ ధార్, పునీత్ వడ్డన్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కేశవ్ ధర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

# నీటిపారుదల శాఖ మంత్రి సొంత జిల్లాలో నీటి కరువు.. గడ్డికోసి నిరసన తెలిపిన అన్నదాతలు



**సూర్యాపేట :** కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లే మిగిలాయి. సాగు, తాగు నీరు కోసం ప్రజలు అల్లాడుతున్నారు. సాక్షాత్తు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత జిల్లా సూర్యాపేటలో9 నీళ్లు లేక పంటలు ఎండి పోతున్నాయి. దీంతో రైతులు పంటలను కాల్చి, ఎండిన వరిని కోసి నిరసన తెలుపుతున్నారు. తాజాగా అర్వపల్లి మండలం కొమ్మాల గ్రామం, నాగారం మండలం లక్ష్మాపురం గ్రామాల్లో ఎస్సారెస్పీ కాల్వలకు మరమ్మతులు చేయించి నీళ్లు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. ఆయా మండలాల్లోని గ్రామాల్లో నీళ్లు అందకపోవడంతో పొలాలు ఎండిపోతున్నాయంటూ ఆవేదన చెందిన రైతులు కాలువలో పెరిగిన గడ్డిని కోసి తమ నిరసన తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నీళ్లు అందించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఆలయంలోని విగ్రహాల చోరీపై వ్యక్తి ఫిర్యాదు.. అతడే దొంగ అని తేల్చిన పోలీసులు



**లక్నో:** ఒక ఆలయంలోని దేవుడి విగ్రహాలు చోరీ అయ్యాయి. ఆ గుడి బాధ్యతలు చూసే వ్యక్తి దీని గురించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. అయితే ఫిర్యాదు చేసిన వ్యక్తి మరికొందరితో కలిసి దేవుడి విగ్రహాలను దొంగిలించినట్లు తెలుసుకుని పోలీసులు షాక్ అయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్‌లో ఈ సంఘటన జరిగింది. పద్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతంలో పురాతన రామాలయం ఉంది. వంశీదాస్ అనే వ్యక్తి గత మూడేళ్లుగా ఆ గుడి నిర్వహణను పర్యవేక్షిస్తున్నాడు. ఆలయంలోని పురాతన దేవుడి విగ్రహాలు చోరీ అయ్యాయని జనవరి 14న పోలీస్ స్టేషన్‌లో అతడు ఫిర్యాదు చేశాడు. రాముడు, సీత, లక్ష్మణుడి విగ్రహాలు మాయమయ్యాయని చెప్పాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు.కాగా, ఆలయంలోని దేవుడి విగ్రహాల చోరీపై ఫిర్యాదు చేసిన వంశీదాస్ వాటిని దొంగిలించినట్లు దర్యాప్తులో తెలుసుకుని పోలీసులు షాక్ అయ్యారు. జనవరి 18న అతడితోపాటు లవ్‌కుష్ పాల్, కుమార్ సోని, రామ్ బహదూర్ పాల్‌ను అరెస్ట్ చేశారు.

వారు దొంగిలించి దాచిన దేవుడి విగ్రహాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.మరోవైపు ఆలయ యాజమాన్యం అంశంలో గురువు మహారాజ్ జైరామ్, సాతువా బాబాతో వంశీదాస్‌కు చాలా కాలంగా వివాదం ఉన్నదని పోలీస్ అధికారి తెలిపారు. ఆలయ ఆస్తిని జైరామ్ దాస్ తన మేనల్లుడికి బదిలీ చేయడం గురించి అతడికి తెలిసిందని చెప్పారు. దీంతో మరో ముగ్గురితో కలిసి దేవుడి విగ్రహాలు దొంగిలించి వాటిని అమ్మేందుకు వంశీదాస్ కుట్రపన్నినట్లు దర్యాప్తులో తెలిసిందని పోలీస్ అధికారి వెల్లడించారు.

# స్వాతంత్ర్యం తర్వాత తొలిసారి.. నాలుగు జిల్లాలకు రైలు సౌకర్యం



**రాంచీ:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటిన తర్వాత జార?ండ్‌లోని నాలుగు జిల్లాలకు తొలిసారి రైలు సౌకర్యం అందుబాటులోకి రానున్నది. ఖుంటి, సిమ్డేగా, గుమ్లా, చత్రా జిల్లాలను రైలు మార్గంతో అనుసంధానించనున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించింది. రాంచీ డివిజన్ పరిధిలోకి వచ్చే ఈ రైల్వే ప్రాజెక్ట్ కోసం ప్రాథమిక సర్వే నివేదికను పూర్తి చేసినట్లు తెలిపింది. వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను రైల్వే బోర్డుకు పంపినట్లు పేర్కొంది.కాగా, ప్రస్తుతం ఉన్న రాంచీ–లోహర్దగా రైలు మార్గంతో గుమ్లా, ఖుంటి, సిమ్డేగా జిల్లాలను అనుసంధానిస్తారు. అలాగే రాంచీ–హజారీబాగ్ రైలు మార్గంలో చత్రా జిల్లాను కలుపుతారు. జార?ండ్ రైల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఈ ప్రాజెక్ట్ సర్వేను పూర్తి చేసింది. లోహర్దగా నుంచి గుమ్లా వరకు 55 కిలోమీటర్లు, గుమ్లా నుంచి సిమ్డేగా వరకు 43 కిలోమీటర్లు, హతియా నుంచి ఖుంటి వరకు 20 కిలోమీటర్లు, హజారీబాగ్ నుంచి చత్రా వరకు 42 కిలోమీటర్ల మేర రైలు మార్గాన్ని నిర్మిస్తారు.మరోవైపు ఒడిశా, జార?ండ్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్‌లోని ఏడు జిల్లాల్లో కొత్త రైల్వే లైన్లు, ఇతర ప్రాజెక్టుల కోసం బడ్జెట్‌ను గత ఏడాది ఆగస్ట్‌లో కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. రూ.6,500 కోట్ల వ్యయంతో చేపట్టే మూడు రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# మల్లన్న దర్శనం పులకించిన భక్తజనం



**చేర్యాల, జనవరి 19 :** గజ్జెల లాగులు.. ఢమరుక నాదాలు..డోలు చప్పులు..అర్చకుల పూజలు..ఒగ్గు పూజారుల పట్నాలు.. పోతురాజుల విన్యాసాలు, మహిళల బోనాల సమర్పణలతో మల్లన్న క్షేత్రం పులకించిపోయింది. స్వామి వారి దర్శనానికి తరలివచ్చిన భక్తులు చేసిన ఓం శ్రీ మల్లికార్జున స్వామియే నమహా నామస్మరణలతో మల్లన్న క్షేత్రం పరవశించింది. ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రానికి పట్నం వారం సందర్భంగా 50వేల మంది భక్తులు తరలివచ్చారు. కొమురవెల్లి మల్లన్న ఉత్సవాలు పట్నం వారంతో వైభవంగా ప్రారంభమయ్యాయి.బ్రహ్మోత్సవాలలో మొదటి వారం పట్నంవారంగా పిలువడం ఆనవాయితీ,ఈ క్రమంలో పట్నం(హైదరాబాద్)కు చెందిన భక్తులు భారీగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని, పెద్దపట్నం వేసి అగ్నిగుండం దాటుతారు దీంతో మొదటి వారాన్ని పట్నం వారంగా పిలుస్తున్నారు. పట్నం వారం సందర్భంగా మల్లన్నను మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి తన బంధువులు, దర్శించుకున్నారు.

# కర్నూలు టీడీపీ అధ్యక్షుడు తిక్కారెడ్డికి తిక్క లేచింది? పార్టీ నేతలకు స్ట్రాంగ్ వార్నింగ్

**కర్నూలు :**సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత, కర్నూలు జిల్లా పార్టీ అధ్యక్షుడు పి.తిక్కారెడ్డికి కోపం వచ్చింది.పార్టీ కోసం కష్టపడిన నేతలను వదిలేసి, నిన్న, మొన్న వైసీపీ నుంచి వచ్చిన వాళ్లకే పట్టం కడుతున్నారని ఎమ్మెల్యేలు, మంత్రులపై తన అసంతృప్తి వ్యక్తంచేశారు తిక్కారెడ్డి. ఇందుకోసమేనా యువనేత లోకేశ్ పాదయాత్ర, అధినేత చంద్రబాబు జైలుకు వెళ్లారంటూ ఆయన నిలదీశారు.

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జరిగిన సమావేశంలో కర్నూలు టీడీపీ అధ్యక్షుడు పి.తిక్కారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు లేదంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. వైసీపీ హయాంలో టీడీపీ జెండా మోసిన కార్యకర్తలు, జైలుకు వెళ్లిన నాయకులను పక్కన పెడుతున్నారని తిక్కారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం రోడ్డుపై పోరాడినోళ్లు, ఆర్థికంగా నష్టపోయినోళ్లు ఇప్పటికీ అలానే ఉన్నారని, కానీ, అధికారం కోసం ఎన్నికల ముందు పార్టీలోకి వచ్చిన వైసీపీ వాళ్లకి పెద్దపీట వేస్తున్నారని దుయ్యబట్టారు. ఇందుకోసమేనా లోకేశ్ పాదయాత్ర, అధినేత జైలుకు వెళ్లిందంటూ నిలదీశారు.రాయలసీమలోని కీలకమైన కర్నూలు జిల్లాలో కొందరు ఎమ్మెల్యేలు,

పార్టీ ఇన్ చార్జిలుగా చెప్పుకుంటున్న నేతలు ఏం చేస్తున్నారని సూటిగా ప్రశ్నించారు. పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు ఎంతో కష్టపడితే, అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ డిపో డీలర్ పోస్టుకు సైతం రూ.2 నుంచి రూ.5 లక్షల వరకు లంచం అడుగుతున్నారని మండిపడ్డారు. మన కార్యకర్తల దగ్గర మనమే డబ్బు వసూలు చేస్తే ఎలా అంటూ తిక్కారెడ్డి వేసిన ప్రశ్నతో సమావేశంలో కలకలం రేగింది. లంచం ఎవడిస్తే వారికే పనులు చేస్తారా? పదవులు ఇస్తారా? అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. జిల్లాలో జరుగుతున్న తతంగం సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు తెలిస్తే బాధపడతారంటూ తిక్కారెడ్డి గుట్టు రట్టు చేయడం సంచలనంగా మారింది. జిల్లాలో వాస్తవ పరిస్థితులను అధినేత చంద్రబాబుకు నివేదిస్తానని, తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఫిర్యాదు చేస్తానని తిక్కారెడ్డి చెప్పారు.పార్టీ జిల్లా అధ్యక్షుడే ఎమ్మెల్యేలు,



ఇన్చార్జిలపై ఘాటు వ్యాఖ్యలు చేయడంతో టీడీపీలో కలకలం రేగింది. మంత్రాలయం నియోజకవర్గంలో వైసీపీ నేతలపై మడమతిప్పని పోరాటం చేసిన తిక్కారెడ్డి గత ప్రభుత్వ హయాంలో బులెట్ గాయాలకు గురయ్యారు. గత ఎన్నికల్లో ఆయనకు టికెట్ నిరాకరించిన టీడీపీ నల్లగౌని రాఘవేంద్రరెడ్డిని బరిలోకి దింపింది. అయినప్పటికీ ఆ నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గెలుపొందారు. పార్టీ టికెట్ ఇవ్వకపోయినా, జిల్లా పార్టీ అధ్యక్షుడిగా కీలక బాధ్యతలు చూస్తున్న తిక్కారెడ్డి సంచలన ఆరోపణలు చేయడంపై విస్తృత చర్చ జరుగుతోంది.

# గోవాలో ఘోరం... పర్యాటకురాలు, ఇన్ స్ట్రక్టర్ కు ఏమైంది..?

**గోవా:**గోవాలో పారాగ్లైడింగ్ చేస్తూ ప్రమాదవశాత్తు సుమారు వంద డుగుల ఎత్తు నుంచి లోయలో పడిపోయారు ఓ పర్యాటకురాలు, ఆమె ఇన్ స్ట్రక్టర్. దీంతో... వారిరువురూ మృతి చెందారు.ఏదైనా ఒక కార్యక్రమం చట్ట విరుద్ధంగా నడుస్తున్నప్పటికీ చాలా సందర్భాల్లో అది ఎందుకో అధికారుల దృష్టికి వెళ్లదు! అయితే.. ఆ చట్ట విరుద్ధ కార్యక్రమం వల్ల ప్రాణం పోయిన తర్వాత ఆ విషయం వెలుగులోకి వస్తుంది.. అప్పుడు అధికారులు రంగంలోకి దిగుతుంటారు. ఇక్కడ ప్రాణాలపై ఉన్న నిర్లక్ష్యం, విలువ ఒకేసారి తెరపైకి వస్తుంటాయని అంటుంటారు.ఆ సంగతి అలా ఉంటే... తాజాగా చట్టవిరుద్ధంగా గోవాలో జరుగుతున్న పారాగ్లైడింగ్ వల్ల ఘోరం జరిగిపోయింది. తాజాగా జరిగిన ఘటనలో ప్రమాదవశాత్తు ఓ మహిళా టూరిస్టుతో పాటు ఆమె ఇన్ స్ట్రక్టర్ మృతి చెందారు. ఈ ఘటన ఉత్తర గోవాలో చోటు చేసుకోగా.. సుమారు 100 అడుగుల ఎత్తు నుంచి నేరుగా లోయలో పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు చెబుతున్నారు.అవును... గోవాలో పారాగ్లైడింగ్ చేస్తూ ప్రమాదవశాత్తు సుమారు వంద డుగుల ఎత్తు నుంచి లోయలో పడిపోయారు ఓ పర్యాటకురాలు, ఆమె ఇన్ స్ట్రక్టర్. దీంతో... వారిరువురూ మృతి చెందారు. తాజాగా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని పుణెకు చెందిన మహిళా పర్యాటకురాలు (27) శనివారం సాయంత్రం గోవాకు వెళ్లారు.ఇక్కడ కేరి గ్రామంలోని సుమల్ నేపాలీ (26) అనే ఇన్ స్ట్రక్టర్ సహాయంతో పారాగ్లైడింగ్ చేయాలని నిర్ణయించుకుని వెళ్లారు. ఈ క్రమంలో వీరిరువురూ సుమారు 100 అడుగుల ఎత్తుకు చేరుకున్న అనంతరం పట్టుతప్పి నేరుగా లోయలో పడిపోయారు. దీంతో... ఇద్దరూ అక్కడికక్కడే మరణించారని పోలీసులు తెలిపారు.

ఈ సందర్భంగా స్పందించిన పోలీసులు... ఈ పారాగ్లైడింగ్ ను అడ్వెంచర్ స్పోర్ట్స్ కంపెనీ చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ నేపథ్యంలో... ఆ సంస్థ యజమాని



శేఖర్ రైజాదాపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.మరోవైపు హిమాచల్ ప్రదేశ్ లోనూ 24 గంటల వ్యవధిలో రెండు వేర్వేరు పారాగ్లైడింగ్ ప్రమాదాలు జరగగా.. ఈ ప్రమాదాల్లో ఇద్దరు పర్యాటకులు మరణించారు. ఇవి శుక్రవారం నాడు హిమాచల్ ప్రదేశ్ లోని కాంగ్రా, కులు జిల్లాల్లో జరిగాయి. మృతుల్లో ఒకరు తమిళనాడుకు చెందిన వ్యక్తి కాగా.. మరొకరు గుజరాత్ కు చెందిన వ్యక్తి అని చెబుతున్నారు.

# అమెరికాలో టిక్ టాక్ బంద్... తెరపైకి సంస్థ కొత్త ఆశాభావం!



**అమెరికా:**అలాంటిది ఏమీ లేకుండా అర్ధరాత్రి నుంచి అమెరికాలో టిక్ టాక్ సేవలు నిలిచిపోయాయి.ఈ నెల 19నుంచి అమెరికాలో టిక్ టాక్ యాప్ సేవలు నిలిచిపోనున్నాయనే కథనాలు గత కొన్ని రోజులుగా విపరీతంగా దర్శనమిచ్చిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో అమెరికాలో టిక్ టాక్ బాధ్యతలు ఎలాన్ మస్క్ కు ఇవ్వబోతున్నారనే చర్చా జరిగింది. అయితే.. అలాంటిది ఏమీ లేకుండా అర్ధరాత్రి నుంచి అమెరికాలో టిక్ టాక్ సేవలు నిలిచిపోయాయి.అవును... ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్ టాక్ అగ్రరాజ్యంలో తన సేవలను నిలిపివేసింది. ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించింది. ఇప్పటికే యూఎస్ లోని గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ స్టోర్ లలో ఈ యాప్ కనుమరుగైందది. ఈ మేరకు ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్లకు తన సేవలను మూసివేస్తున్నట్లు మెసేజ్ లు పంపిస్తోందని చెబు తున్నారు. ఇందులో భాగంగా... అమెరికాలో టిక్ టాక్ ను నిషేధించేందుకు తీసుకొచ్చిన చట్టం జనవరి 19 నుంచి అమల్లోకి రానున్న నేపథ్యంలో.. ఈ సేవలను తాత్కాలికంగా నిలిపివేయనున్నాం అని టిక్ టాక్ మాతృసంస్థ బైట్ డ్యాన్స్ నుంచి యూజర్లకు మేసేజ్ లు అందుతున్నాయని అంటున్నారు. అయితే.. ఇది శాస్వతమా, తాత్కాలికమా అనే సస్పెన్స్ కొనసాగుతుంది!వాస్తవానికి ఈ టిక్ టాక్ ను భారత్ సహా అనేక దేశాలు నిషేధించాయి. ఇదే సమయంలో అమెరికాలోని ప్రతినిధుల సహ ఇటీవల ఓ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా.. చైనా యాజమాన్యాన్ని వదిలుకోకపోతే టిక్ టాక్ నిషేధం ఎదుర్కోవాల్సిందే అనే సారాంశంతో బిల్లు తయారైందని అంటున్నారు.ఈ నేపథ్యంలోనే టిక్ టాక్ మాతృసంస్థ బైట్ డ్యాన్స్ కు అమెరికా సుప్రీంకోర్టు డెడ్ లైన్ విధించింది. ఈ సమయంలో ఈ నెల 19లోపు టిక్ టాక్ ను అమ్ముతారా.. లేక, నిషేధాన్ని ఎదుర్కొంటారా అనేది నిర్ణయించుకోవాలని తెలిపింది. దీంతో... విక్రయంపై ఆసక్తి లేదో ఏమో కానీ సేవలు ఆపేయాలనే సంస్థ నిర్ణయించుకుంది.. ఈ మేరకు యూజర్లకు సమాచారం ఇచ్చింది.దీంతో.. నేటి నుంచి 170 మిలియన్ల మంది యూజర్స్ ని కలిగి ఉన్న అమెరికాలో టిక్ టాక్ అదృశ్యమవుతోంది. అయితే... ఈ నెల 20న అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం అనంతరం టిక్ టాక్ పునరుద్ధరణకు చర్చలు జరుపుతామని.. టిక్ టాక్ ఈ సందర్భంగా చెబుతూ ఆశాభావం వ్యక్తం చేసింది. కాగా... టిక్ టాక్ యాప్ 2017లో ప్రారంభమైనతెలిసిందే.

# షాకింగ్... ఆ 20 వేల మంది భారతీయ విద్యార్థులు కెనడాలో చేస్తున్నది అదా?

**కెనడా :**ఇందులో భాగంగా... 2024కి సంబంధించి కెనడా కాలేజీలలో ప్రవేశాలు పొందిన సుమారు 20,000 మంది భారతీయ విద్యార్థులు క్లాస్ లకు హాజరు కావడం లేదని అంటున్నారు. విదేశాలకు వెళ్లిన భారతీయ విద్యార్థులకు సంబంధించి ఓ ఆసక్తికర విషయం తాజాగా తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా... 2024కి సంబంధించి కెనడా కాలేజీలలో ప్రవేశాలు పొందిన సుమారు 20,000 మంది భారతీయ విద్యార్థులు క్లాస్ లకు హాజరు కావడం లేదని అంటున్నారు. దీంతో.. వీరంతా



ఏమి చేస్తున్నారనేది ఆసక్తిగా మారింది.అవును... కెనడా కాలేజీలలో అడ్మిషన్స్ పొందిన భారతీయ విద్యార్థులు సుమారు 20,000 మంది వరకూ క్లాస్ లకు అటెండ్ కావడం లేదనే విషయం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీంతో... వీళ్లంతా ఎక్కడికి వెళ్తున్నారు.. ఏమి చేస్తున్నారు అనే విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ఈ సమయంలో ఓ ఆసక్తికర సమాధానం తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా... వీరంతా స్వదేశంలో తీసుకున్న ఎడ్యుకేషన్ లోన్స్ అంటున్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఉండి నిర్మానికి తన వంతు సహకరించిన సాక్షి విలేఖరు, శ్రీ విఠోబా



**జిల్లా ఉట్కూరు మండలం :** శ్రీ గోశాల హనుమాన్ మందిర్ పునర్నిర్మాణం లో భాగంగా తను ఒకటిగా ఉండి నిర్మాణనికి తన వంతు సహకరించిన సాక్షి విలేఖరి శ్రీ విఠోబ గారిని పుట్టినరోజు సందర్భంగాగోశాల ఆంజనేయస్వామి కమిటీ తరఫున ఘనంగా సన్మానించడం జరిగింది

# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ ప్రీమియర్ లీగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**



**షాద్ నగర్ జనవరి19:**నందిగామ గ్రామ పరిధిలోని విక్టరీ క్రీడా మైదానంలో నందిగామ ప్రీమియర్ లీగ్ - 2025 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు.గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు సైతం సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు.నేటి యాంత్రిక జీవితంలో వ్యాయవం, ధ్యానం తో ఏకాగ్రత పెరిగి మనం చేసి పనిలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని పేర్కొన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో క్రీడారంగం అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,నందిగామ సిఐ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహులు, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి,కృష్ణ,రాంరెడ్డి, హరినాద్ రెడ్డి, కృష్ణ గౌడ్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కెవి నరసింహ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే వారాధి కమిటీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**నారాయణపేట జిల్లా మాగనూరు మండలం లోని :**కోల్పూర్ గ్రామం మాగనూరు మండలం నారాయణపేట జిల్లా పరిధిలోని కొల్పూ ర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం ఉదయం 8 గంటల ప్రాంతంలో కెవి నరసింహ మహాత్మ జ్యోతిబాపూలే వారధి కమిటీ వ్యవస్థాపకులు ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది కెవి నరసింహ మాట్లాడుతూ భవిష్యత్తు కాలంలో మహాత్మ జ్యోతిబాపూలే మహాత్మ సావిత్రిబాయి పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనలో మహాత్మ జ్యోతిబాపూలే వారధి కమిటీ కీలకపాత్ర పోషిస్తుందని కెవి నరసింహ అన్నారు భీమ్ సేన సేవా సమితి వ్యవస్థాపకులు యాంక నాగేశ్వర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే వారధి కమిటీ ఎన్నో కార్యక్రమాలు చేస్తూ విజలవైపు పయనిస్తుందని అన్నారు ఉషన్నప్ప మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే వారధి కమిటీ 2024లో స్థాపించబడి ఈనాడ అంచలంచలుగా ఎదుగుతూ విజయాల వైపు ప్రయాణిస్తూ మాత్మ జ్యోతిబాపూలే మాత్మ సావిత్రిబాయి పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గార్ల ఆశయాల సాధనలో కార్యక్రమాలు చేయడంలో మహాత్మ జ్యోతిబాపూలే వారేది కమిటి ముందుంటుందని ఈ కార్యక్రమం నిర్దేశించి మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో కెవి నరసింహ బంగి రాకేష్ ఆనంద్ హుస్సేన్ అప్ప తిప్పన్నా మందపల్లి నాగేష్ రంగనాథ్ చాకలి నరేంద్ర గొల్ల చంద్రు బంగి రంగనాథ్ వాకిటి దత్తు వాకిటి నరసింహ చాకలి కురుమయ్య
పాల భీమప్ప గొల్ల నరేష్ వడ్డే మహదేవ్ పుగెలి నరేష్గొల్ల మహేష్ శివప్ప చాకలి రవి యాపిల్ తిని వెంకటప్ప పి బాలరాజ్ కురువ గోవర్ధన్ దాసరి మునిస్వామి కంబరి బాలప్ప చాకలి రాములు పు గెల్లి రంగప్ప లింగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి



**మద్దూరు, (జనవరి 19) :**కొత్తపల్లి మండలం భూనేడ్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన వెంకటయ్య గౌడ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ 11 రోజులపాటు నిర్వహించి ఆదివారం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి విజేత జట్టు కు 20, 000 రూపాయల చెక్కును, రెండవ విజేతకు 10,000రూపాయల చెక్కును మురారి గౌడ్ అందజేయగ, కోట్ల మహేందర్ రెడ్డి ట్రోఫీలను అందజేశారు. అనం తరం నిర్వాహకులు మాట్లాడుతూ క్రీడలవల్ల వివిధ గ్రామాలు, వ్యక్తుల మధ్య స్నేహభావం పెరుగుతుందని అన్నారు.ఆటను తిలకించడానికి వచ్చిన ప్రేక్షకులకు, క్రీడాకారులకు శ్రీనివాస్ యాదవ్ అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, క్రీడాకారులు మరియు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు



**:-కేసముద్రం** :మహబూబాబాద్ జిల్లా కేస ముద్రం మండలం దన్నసరి గ్రా మానికి చెందిన పింగిలి ప్రసాద్ - సరిత కుమార్తెల నూతన వస్త్ర, ఫల పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావుఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎండీ అయూబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అజిత్ రెడ్డి,కిషోర్,గొట్టం రమేష్, పిగిలి గోపి,శంకర్ లింగం, తదితరులు పాల్గొన్నారు

# సుశీలమ్మ దినకర్మలకు హాజరై నివాళులర్పించిన సిపిఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు



**:-మరిపెడ** :మహబూ బాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం లోని మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామంలో అమరజీవి కామ్రేడ్ తూము మ ల్లన్న మాతృమూర్తి సుశీలమ్మ దినక ర్మలకు హాజరై నివాళు లర్పించిన సిపిఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ మం డల నాయకులు బాణాల రాజన్న కందాల రమేష్ బోడపట్ల రాజశేఖర్ చిల్లంచర్ల గ్రామ బాధ్యులు రాంపురం గ్రామ బాధ్యులు పాల్వాయి రామన్న కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలి

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**ప్రభుత్వం నూతనంగా అమలు చేయబోవు ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు**








**తేదీ, జనవరి 19, 2025- నిర్మల్:** జిల్లా కేంద్రంలో వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ లోని సమావేశం మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్,
రాత్రి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, వ్యవ సాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర పౌరస రఫరాల శాఖ మంత్రి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, లబ్ధిదారులను గుర్తించేందుకై గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో క్షేత్రస్థాయి సర్వే నిర్వహించాలన్నారు. సాగుకు యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా పథకం వర్తిస్తుందన్నారు. ఇందుకుగాను వ్యవసాయ శాఖ అధికారులు పంటలను సాగు చేసే భూములను గుర్తించి నివేదికలను సిద్ధం చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో గ్రామ సభలు, పట్టణ ప్రాంతాల్లో వార్డు సభలు నిర్వహించి అంతిమ లబ్ధిదారుల వివరాలను వెల్లడించాలన్నారు. ఈ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని తెలిపారు.అనంతరం మంత్రులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాల లబ్ధిదారులను పకడ్బందీగా ఎంపిక చేయాలని తెలిపారు. అర్హుల ఎంపికను ఎలాంటి తప్పిదాలు లేకుండా పూర్తి చేయాలని తెలిపారు. ఉన్నతాధికారులందరూ సర్వే తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ లోని సమావేశం మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో నిర్వహిస్తున్న నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈనెల 21 నుంచి గ్రామ వార్డు సభలను నిర్వహించి సమగ్ర అంతిమ లబ్ధిదారుల జాబితాను వెల్లడిస్తామని తెలిపారు. నాలుగు పథకాల ఎంపికకు సంబంధించి క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ప్రతి అధికారి ఎప్పటికప్పుడు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో జరుగుతున్న సర్వేను సమీక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డి సి ఎస్ ఓ కిరణ్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రభుత్వ పథకాల అమలుకై క్షేత్రస్థాయిలో పకడ్బందీగా సర్వేను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్:** జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో శనివారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, నూతన ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ఇప్పటికే క్షేత్రస్థాయి సర్వే ప్రారంభమైందని తెలిపారు. శనివారం రాత్రి రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టర్లకు పలు కీలక సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. పథకాల అమలు కోసం సర్వేలో పేర్లు రాని ప్రజలు తమ దరఖాస్తులను అందజేసేందుకై ప్రజా పాలన కేంద్రాలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. పథకాల అమలుపై ఎటువంటి దుష్ప్రచారం చేయరాదన్నారు. పథకాల అమలు పై ప్రజలకు ఎటువంటి సందేహాలు ఉన్న ప్రజాపాలన కేంద్రాల వద్ద అధికారులు నివృత్తి చేస్తారని తెలిపారు. గ్రామీణ స్థాయిలో ప్రత్యేక పర్యవేక్షక బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈనెల 21వ తేదీ నుంచి గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించి, పథకాల అమలు పై చర్చించి, ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటామన్నారు. పథకాలపై సర్వే అనేది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. వేరు వేరు పథకాలపై సర్వేకు సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఎటువంటి సందేహాలున్న ఆయా అధికారులను సంప్రదించవచ్చునన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# డోర్నకల్: కొట్టుకుపోయిన మట్టి రోడ్డు.. రైతుల ఇబ్బందులు



**డోర్నకల్ :**డోర్నకల్ మండలం ముల్కలపల్లి- మోదుగడ్డ తండా పోయే మట్టి రోడ్డు ఇటీవల వచ్చిన భారీ వరదకు కొట్టుకుపోయిందని రైతులు అన్నారు. వారు మాట్లాడుతూ.. రెండు సంవత్సరాల క్రితం వచ్చిన వరదకు మట్టి రోడ్డు కొట్టుకుపోతే రైతులందరు కలిసి చేయించుకున్నామని వారు తెలిపారు. పొలాల వద్దకు పోవాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు చెబుతున్నారు. అధికారులు స్పందించి ఈ రోడ్డుకి మరమ్మత్తులు చేయించాలని వారు కోరారు.

# నూతన పథకాల అర్హుల గుర్తింపు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు



**తేదీ, జనవరి 19, 2025 ఆదివారం రోజున నిర్మల్:** జిల్లా కడం మండలంలోని వివిధ గ్రామాలలో జరుగుతున్న పథకాల గుర్తింపు సర్వే తీరును అదన కలెక్టర్ పరిశీలించారు. మండలంలోని పెద్దూరు గ్రామ పరిధిలోని 69, 70, 71 సర్వే నెంబర్లలో సాగుకు యోగ్యం కానీ 87 ఎకరాలను గుర్తించి రైతుబంధు పథకం నిలిపివేసినట్టు ధ్రువీకరింరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పథకాల లబ్ధిదారుల గుర్తింపు సర్వేను ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే నిర్వహిస్తున్న సిబ్బందికి పలు కీలక సూచనలు జారీ చేశారు. గ్రామంలో నూతన ఆహార భద్రత కార్డుల లబ్ధిదారుల ఎంపిక క్షేత్రస్థాయి సర్వేలు అధికారులతో కలిసి పరిశీలించారు.అనంతరం లక్ష్మీపూర్ గ్రామంలో రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక సర్వేను పరిశీలించి, నిర్ణీత గడువులోగా లబ్ధిదారుల ఎంపిక సర్వే పూర్తి చేయాలని అధికారులను అదనపు కలెక్టర్ పలుకీలకు సూచనలు చేశారు. ఈనెల 21 వ తేదీన గ్రామ, వార్డు సభలు నిర్వహించి ప్రజలతో పథకాల గురించి చర్చించి, వారి సూచనలు, సలహాలు స్వీకరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాలలో తహసీల్దార్ సుజాత, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్




**షాద్ నగర్ జనవరి19:**నందిగామ మండల బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ గౌడ్ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఈ రోజు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆవిష్కరించారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్, ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, యూత్ వింగ్ మోహన్ నాయక్, మురళీధర్ రెడ్డి, గోవర్ధన్ యాదవ్, లింగం, శ్రీహరి, పరుశరామ్ నాయక్, ప్రసాద్ గౌడ్ శ్రీశైలం, విజయ్ గౌడ్, అరవింద్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నూతన పథకాల లబ్ధిదారుల గుర్తింపు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు

**తేదీ, జనవరి 19, 2025 :**నిర్మల్: జిల్లా కేంద్రంలో ఆదివారం రోజున కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి నూతన పథకాల లబ్దిదారుల ఎంపిక సర్వే, గ్రామ, వార్డు సభలు, పథకాల అమలుపై అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి కలెక్టర్ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇండ్ల పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపిక కై జరుగుతున్న క్షేత్రస్థాయి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలు జరుగకుండా నిర్దేశిత గడువులోగా సర్వేను పూర్తి చేయాలన్నారు. రోజువారీగా నిర్వహించిన సర్వే వివరాలను ఎప్పటికప్పుడు అందజేయాలని తెలిపారు. సర్వే సమయంలో ప్రజల అనుమానాలను



నివృత్తి చేయాలని తెలిపారు. సర్వేలో పేర్లు లేని వారిని ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తులు చేసుకునే విధంగా సూచించాలన్నారు. మండల స్థాయి ఉద్యోగులంతా ఎప్పటికప్పుడు సర్వే తీరును పర్యవేక్షించాలి అన్నారు. ఈనెల 21 వ తేది నుండి గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించి ప్రజల నుంచి పథకాలపై సలహాలు సూచనలు స్వీకరించాలన్నారు. ఈ పథకాల మంజూరు ఏక కాలానికి మాత్రమే పరిమితం కాదని, పథకాల అమలు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రజలకు తెలపాలన్నారు. క్షేత్రస్థాయి సర్వేకు వెళ్లిన సిబ్బంది పథకాలపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిసిఎస్ఓ కిరణ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపిఓలు, వ్యవసాయ అధికారులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి రద్దు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలు తెలిపారు



**తేదీ, జనవరి 19, 2025– నిర్మల్:** జిల్లా కేంద్రంతో పాటురేపటి సోమవారం (20వ తేదీ నాటి) ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు.అధికారులంతా క్షేత్ర స్థాయిలో నూతన పథకాల లబ్ధిదారుల ఎంపిక సర్వేలో ఉన్నందున కలెక్టరేట్ లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి, క్షేత్రస్థాయి సర్వేలో అధికారులకు సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## వడ్ల బస్తాల దొంగలు అరెస్ట్

**11 కేసులలో 359 వడ్ల బస్తాలు స్వాదినం వాటి విలువ 4,00,000/-**
**8 మంది పై కేసు నమోదు**




**-నెల్లికుదురు** :మహబూబాబాద్ జిల్లా నెల్లికుదుర్ మండలం మెచిరాజూపల్లి వద్ద నెల్లికుదుర్ ఎస్.ఐ సిబ్బంది తో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా ఒక అశోక్ లేలాండ్ వెహికల్ వేగంగా అనుమాస్పద్ధంగా వెళ్తుంటే వాహనాన్ని ఆపి తనిఖీ చేసి విచారించగా 50 వడ్ల బస్తాలు ఉన్నాయి, ఇవి ఎక్కడివి అని అడగగా డ్రైవర్ పేరు హలవత్ సాగర్, కొత్తూరు జీపీ రాపర్తి మండలం అతను కేసముద్రం మార్కెట్ లో రాము మరియు నెహ్రూ అనే వ్యక్తులకు అమ్ముతున్నట్లు చెప్పారు. వారిని పూర్తిగా విచారించగా మహబూబాబాద్ జిల్లా లో మెచూరాజుపల్లి -50,తొర్రుర్-30,పూసపల్లి -30,ఇనుగుర్తి -20 బస్తాలు మొత్తం 4 దొంగతనాలు మరియు వరంగల్ లో రాపర్తిలో 104 బస్తాలు, నెక్కొండ లో 75,పర్వతగిరి లో 30 మొత్తంగా 359 బస్తాలు కేసముద్రం లో స్వాదినం చేసుకోవడం జరిగింది.8 మంది పైన కేసు నమోదు చేయడం జరిగింది.కొన్నవారి పేర్లు బానోత్ నెహ్రూ,బానోత్ రాము కేసముద్రం దొంగతనం చేసిన వారు సాగర్ భాష కొత్తూరు జీపీ, రాపర్తి, మరియు 5 గురు మైనార్లు,

## కామారెడ్డి జిల్లాలో నకిలీ నోట్ల కలకలం



**గాంధారి, జనవరి 19:** కామారెడ్డి జిల్లా గాంధారి మండలం చద్మల్‌తండాలో నకిలీ 500 రూపాయల నోట్లు కలకలం రేపాయి. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చద్మల్‌తండాలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా లక్ష్మమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఆలయ అభివృద్ధికి భక్తులు పెద్ద మొత్తంలో కానుకలు, వివరాలు సమర్పిస్తారు. ఆ డబ్బులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తండాలో అవసరం ఉన్న వారికి వడ్డీకి ఇస్తారు. కమిటీలోని ఓ బాధ్యుడు ఉత్సవాల అనంతరం వడ్డీకి ఇచ్చి, తిరిగి జాతర సందర్భంగా వాటిని తీసుకుంటాడు.సుమారు రూ.కోటి వరకు ఆలయ డబ్బులు ఉన్నట్లు సమాచారం. ఈ ఏడాది కూడా జాతర అనంతరం డబ్బులను తండాలో అవసరం ఉన్న పలువురికి వడ్డీకి ఇచ్చారు. ప్రతి ఐదు వందల నోట్ల కట్టలో మూడు, నాలుగు నకిలీ నోట్లు ఉన్నట్లు కొందరు గుర్తించారు. ఈ విషయమై పలువురు బాధితులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. కాగా తండాలోని పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది.

## ఇజ్రాయెల్ క్యాబినెట్‌లో గాజా కాల్పుల విరమణ ఒప్పందం మంటలు.. మంత్రి రాజీనామా



**న్యూఢిల్లీ:** హమస్–గాజా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమలును నిరసిస్తూ ఇజ్రాయెల్ జాతీయ భద్రతా వ్యవహారాల శాఖ మంత్రి ఇతా మార్ బెన్ గ్విర్ క్యాబినెట్ నుంచి వైదొలిగారు. బెన్ గ్విర్, బెజాలెల్ స్మొట్రిచ్ సహా ఎనిమిది మంది మంత్రులు వ్యతిరేకించిన ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ.. 'గాజా–హమాస్' మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి ఆమోదం తెలిపారు. ఒప్పందానికి ఆమోదం తెలిపిన వెంటనే క్యాబినెట్ నుంచి వైదొలుగుతున్నట్లు ఇతామార్ బెన్ గ్విర్ తెలిపారు.ఆదివారం నుంచి ఈ కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. గాజాలోని జైళ్లలో మగ్గుతున్న హమాస్, పాలస్తీనా ఖైదీలను దశల వారీగా ఇజ్రాయెల్ విడుదల చేయనున్నది.

# క్యాన్సర్ వస్తే ఆందోళన చెందొద్దు

**ధైర్యమే చికిత్సకు భరోసా**
**క్యాన్సర్ అవగాహన సదస్సు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**




**రాజేంద్రనగర్:**క్యాన్సర్ బారిన పడినవారు ఆందోళన చెందకుండా ధైర్యంతో చికిత్స చేయించుకుంటే తగ్గు తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ఎలా ంటి వ్యాధులకు అయినా ధైర్యమే సగం బలమని ఆయన పేర్కొ న్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పద్మశాలిపురం లోని మార్కండేయ భవన్ లో కిమ్స్ ఆసుపత్రి ఆంకాలజీ విభాగం అధిపతి మధు దేవరశెట్టి ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన శిబిరాన్ని ఏర్పా టు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్ర కాష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ.... ఇటీవల కాలంలో చాలా మంది యువత మద్యం అధికంగా సేవిస్తున్నారని అన్నారు. అధిక మద్యం సేవించడం, సిగిరెట్లు తాగడం, గుట్కాలు తినడం ఇలాంటి అలవాట్లు అన్ని క్యాన్సర్ కారకాలని వైద్యులు చెబుతున్న పెడచెవిన పెడుతున్నారని చెప్పారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం వ్యాయామాన్ని అలవాటుగా చేసుకో వాలన్నారు.అయితే ఎంత జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ అప్పుడప్పుడు




వ్యక్తులకు వ్యాధులు ప్రబలడం సహజమేనని చెప్పారు. అలాంటి సమయంలో అనవసర ఆందోళన చెందకుండా ధైర్యంతో తగిన చికిత్స చేయించుకోవాలన్నారు.ఎంతటి వ్యాధినైనా ధైర్యంతో ఎదుర్కోవచ్చుని, సగం చికిత్సల పనిచేస్తుందని వివరించారు. కిమ్స్ ఆసుపత్రి క్యాన్సర్ వైద్య నిపుణులు మధు దేవరశెట్టి మాట్లాడుతూ... సరైన అవగాహన లేక చాలామంది క్యాన్సర్ బారినపడుతున్నారన్నారు. జీవనశైలిలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా క్యాన్సర్ దరిచేరకుండా జీవించొచ్చు అన్నారు. హైదరాబాద్ నగరం ఎలాంటి క్యాన్సర్లనైనా తగ్గించే అధునాతన వైద్యం అందుబాటులో ఉందన్నారు. ఒకప్పుడు క్యాన్సర్ కు ఆందోళన చెందేవారని ప్రస్తుతం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వివరించారు. అయితే క్యాన్సర్ బారిన పడిన తర్వాత చికిత్స తీసుకోవడం కంటే, దరిచేరకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దృష్టి సారించాలని సూచించారు.ఈ సందర్భంగా కిమ్స్ వైద్యులు స్థానికులకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం డాక్టర్ అన్వర్ అహ్మద్,డాక్టర్ కార్తీక్, ధనుంజయ్,స్థానికులు గంజి వెంకటేష్, సరికొండ వెంకటేష్,మన్న వెంకటేష్,టి.ప్రేమ్ గౌడ్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాట వినకపోతే సస్పెండ్ చేయిస్తాం.. దళిత తహసీల్దార్‌కు కాంగ్రెస్ నాయకుల బెదరింపులు



**మహబూబ్‌నగర్, జనవరి 19 :** అధికారులపై అధికార పార్టీ నాయకుల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా పనిచేయాలని లేకపోతే సస్పెండ్ చేయిస్తామని బెదరింపులకు దిగుతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గంలో అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో పలువురు అధికారులు పనిచేయలేక సతమతమవుతున్నారు. తాజాగా పెంట్లవెల్లి మండల దళిత తహసీల్దార్‌పై అధికార పార్టీ నాయకులు నిబంధనలకు విరుద్ధంగా పనిచేయాలని ఒత్తిడి చేయడంతో ఆమె నిరాకరించారు.దీంతో అధికార మదంతో మహిళ, దళిత తహసీల్దార్అని చూడకుండా పేపర్లను తాసీల్దార్ మొఖంపై విసిరేసి నిన్ను సస్పెండ్ చేయించిన తర్వాతే కార్యాలయంలోకి అడుగుపెడతామని కాంగ్రెస్ నాయకులు బెదిరించినట్లు తెలిసింది. శుక్రవారం కల్యాణలక్ష్మి కార్యక్రమంలో ప్రజాప్రతినిధికి తప్పుడు సమాచారం ఇచ్చి సస్పెండ్ చేస్తామని పబ్లిక్‌లో బెదరింపులకు దిగారు. అధికార పార్టీ నాయకులు కార్యాలయాల్లో తిష్టవేసి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పనులు చేయాలని ఒత్తిడి చేస్తుండడంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో అధికారులు ఉన్నారు.అధికారపార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలిఅధికార పార్టీ నాయకులు దళిత మహిళ తహసీల్దార్‌ను బెదరించడంపై దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఆదివారం మండలకేంద్రంలో మాలమహానాడు రాష్ట్ర నాయకులు పీవీ రావు, గోవురాజు విలేకరులతో మాట్లాడుతూ మండలానికి చెందిన అధికార పార్టీ నాయకులు తాము చెప్పిన వారికి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని దళిత తహసీల్దార్‌ను బెదరించడం సరైనది కాదన్నారు. రెవెన్యూ చట్టాలకు విరుద్ధంగా పనిచేయనని చెప్పిన దళిత తహసీల్దార్ మొఖంపై పేపర్లు విసిరి వివక్షత చూపిన అధికార పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని లేదంటే ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు వెంకటేశ్, వెంకటయ్య, ప్రకాశ్, వెంకటస్వామి ఉన్నారు.

## జుట్టు బాగా రాలుతుందా అయితే ఇవే కారణాలు కావచ్చు.. జాగ్రత్తలు పాటించండి..!

**హైదరాబాద్ :** జుట్టు రాలడం అన్నది ప్రస్తుతం చాలా మందికి సమస్యగా మారింది. రోజూ జుట్టు రాలుతూ ఉండడం వల్ల చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. అలాగే ఆందోళన చెందుతున్నారు. అయితే జుట్టు రాలిపోయేందుకు అనేక కారణాలు ఉంటాయి. ఇందుకు స్త్రీలు, పురుషుల్లో దాదాపుగా ఒకే రకమైన కారణాలు ఉంటాయని చెప్పవచ్చు. హార్మోన్ల సమస్యలు, పోషకాహార లోపంతోపాటు కాలుష్యం, నీటి ప్రభావం, ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉండడం వంటి వాటిని జుట్టు రాలిపోయేందుకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. అలాగే పలు ఇతర కారణాల వల్ల కూడా జుట్టు రాలుతుంటుంది. ముఖ్యంగా ఐరన్, ప్రోటీన్లు, విటమిన్ల లోపం ఉంటే జుట్టుకు సరిగ్గా పోషణ లభించదు. దీంతో జుట్టు కుదుళు బలహీనంగా మారుతాయి. ఫలితంగా జుట్టు రాలుతుంది. స్త్రీ, పురుషులు ఇద్దరిలోనూ ఈ సమస్య ఉంటుంది.తలస్నానం..కొందరు అవసరం అయిన దానికన్నా ఎక్కువగా తలస్నానం చేస్తుంటారు. కొందరు రోజూ తలస్నానం చేస్తుంటారు. వాస్తవానికి ఇలా చేయకూడదు. రోజూ తలస్నానం చేయడం వల్ల జుట్టు కుదుళ్లు పొడిగా మారి విరిగిపోతాయి. దీంతో జుట్టు బలహీనంగా మారి రాలిపోతుంది. అదేవిధంగా కొందరు కెమికల్స్ ఎక్కువగా ఉండే ప్రొడక్ట్స్‌ను రెగ్యులర్‌గా



వాడుతుంటారు. ముఖ్యంగా హెయిర్ డై, బ్లీచ్, స్టైలింగ్ ఉత్పత్తులను వాడుతుంటారు. అయితే వీటిల్లో ఉండే కెమికల్స్ కారణంగా జుట్టుకు హాని జరుగుతుంది. ఫలితంగా జుట్టు బలహీనంగా మారి రాలిపోతుంది. కనుక ఏ ప్రొడక్ట్ ను పడితే దాన్ని వాడకూడదు. డాక్టర్ సలహా మేరకు మాత్రమే వాడుకోవాలి.జుట్టును బంధించడం..
అదేవిధంగా కొందరు జుట్టును గట్టిగా బంధించి ఉంచే విధంగా స్టైల్ చేస్తుంటారు. దీంతో జుట్టుకు పోషణ లభించదు. తలలో రక్త ప్రసరణ సరిగ్గా ఉండదు. దీని వల్ల కూడా జుట్టు రాలిపోతుంది. కనుక జుట్టును మరీ గట్టిగా బంధించకూడదు. వదులుగా ఉండేలా జుట్టును స్టైల్ చేసుకోవాలి. అలాగే చాలా మంది హెయిర్ డ్రయర్స్‌ను ఉపయోగిస్తుంటారు. దీంతో త్వరగా జుట్టును తడి ఆరబెట్టుకోవచ్చు. కానీ దీర్ఘకాలంగా వీటిని ఉపయోగించడం అంత మంచిది కాదు. వీటి వాడకం వల్ల జుట్టు పొడిబారిపోతుంది. జుట్టు కుదుళ్లు బలహీనంగా మారి జుట్టు రాలుతుంది. కాబట్టి హెయిర్ డ్రయర్ లాంటి ప్రొడక్ట్స్ వాడకాన్ని తగ్గించాల్సి ఉంటుంది. దీంతో జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది.ఒత్తిడి, ఆందోళన..ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉన్నా కూడా జుట్టు బలహీనంగా మారి రాలిపోతుంది. కనుక ఒత్తిడి, ఆందోళనను తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. నిత్యం మనం చాలా సందర్భాల్లో ఒత్తిడిని ఎదుర్కొంటూ ఉంటాం. అయితే రోజూ కాసేపు యోగా లేదా మెడిటేషన్ చేయడం, ఇష్టమైన సంగీతం వినడం, కంప్యూటర్ గేమ్స్ ఆడడం, సినిమాలు చూడడం, హాస్య సన్నివేశాలను తిలకించడం, ప్రకృతిలో కాసేపు గడపడం, పుస్తకాలను చదవడం వంటి పనులు చేయాలి. దీంతో ఒత్తిడి, ఆందోళనను తగ్గించుకోవచ్చు. దీని వల్ల జుట్టు కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా పలు రకాల సూచనలు పాటించడం వల్ల జుట్టు రాలడాన్ని ఆపవచ్చు. శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి.

# స్వచ్ఛ ఆంధ్ర కోసం పని

**మంచికోసం మైండ్‌సెట్ మార్చుకోవాలన్న చంద్రబాబు**
**మైదుకూరులో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్' ప్రారంభం**

**కడప,జనవరి19:** ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కోసం పని చేయాలని సిఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. తరతరాలుగా వస్తున్న అలవాట్లు త్వరగా పోవు. మంచి అలవాట్లు పాటించేందుకు చాలా సమయం పడుతుంది. చెడు ఆలోచనలు, చెడు పనులు చేయకుండా మన మైండ్‌ను నిత్యం మనమే కంట్రోల్ చేయాలి. ఇల్లు, పరిసరాలు బాగుంటేనే మంచి ఆలోచనలు వస్తాయి. ఆహ్లాదకర వాతావరణం ఉంటేనే ఏదైనా సాధించగలం. పని ప్రాంతాన్ని కూడా అందరూ శుభ్రంగా ఉంచుకోవాలని సీఎం సూచించారు. 'స్వచ్ఛ ఆంధ్ర' కోసం అందరూ కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. కడప జిల్లా మైదుకూరులో 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్'ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 'మన దేశం పరిశుభ్రంగా ఉండాలని గాంధీజీ తపించారు. ప్రధాని మోదీ సారథ్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టాం. పారిశుద్ధ్య సాధన దిశగా దేశ ప్రజలంతా చేతులు కలపాలి. జపాన్‌లో రోడ్లు కూడా ఎంతో పరిశుభ్రంగా ఉంటాయి. అక్కడ కాగితం కూడా జేబులో పెట్టుకుని ఇంట్లోని చెత్తబుట్టలో వేస్తారు. మనం మాత్రం ఇంట్లో ఉండే చెత్తను రోడ్డుపై పోస్తున్నాం. గతంలో ఏ ఊరు వెళ్లినా చెత్తాచెదారం కనిపించేది. గ్రామాల్లో మహిళల పరిస్థితి చూసి ఎంతో బాధపడే వాడిని. ఆరోజుల్లో వంట చేయడం మహిళలకు నరకంగా ఉండేది. దీపం కార్యక్రమం కింద ఆనాడు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాం. ఇప్పుడు దీపం-2 కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఆరోజు మేం ఇచ్చిన నివేదిక మేరకు స్వచ్ఛభారత్ కార్పొరేషన్ తెచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర కోసం సేవకులుగా పనిచేస్తామని చాలా మంది వచ్చారు. సమాజహితం కోసం కష్టపడేవారిని మనమంతా గుర్తించాలి.మైదుకూరులో సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టాం అని అన్నారు. ఇదిలావుంటే విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌పై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి లోకేశ్‌ని ఏపీ ఉప ముఖ్యమంత్రిగా ప్రమోట్ చేయాలని శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మైదుకూరు సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఆయన కోరారు. రాష్ట్రాభివృద్ధి కోసం లోకేశ్ చేస్తున్న కృషిని గుర్తించాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించారు. అన్ని రకాలుగా యువతను పోత్సహించే విధంగా ఐటీ, పారిశ్రామిక రంగాలకు చెందిన అనేక పరిశ్రమలను ఏపీకి తెచ్చేందుకు లోకేశ్ విశేష కృషి చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో పార్టీకి, యువతకు భరోసా ఇవ్వాలంటే లోకేశ్‌ను డిప్యూటీ సీఎంగా ప్రమోట్ చేయాలంటూ సీఎం చంద్రబాబు ఎదుట శ్రీనివాసరెడ్డి ప్రతిపాదనలు పెట్టారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. నదుల అనుసంధానం ద్వారా కరవు రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు ఏపీ జీవనాడని, రెండేళ్లల్లో దాన్ని పూర్తి చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. రాయలసీమకు గోదావరి నీటిని తీసుకువస్తామని, సీమ రైతులు మీసం తిప్పేలా చేస్తానని సీఎం చెప్పారు. వేంకటేశ్వరస్వామి పాదాల వరకూ గోదావరి నీటిని తీసుకువస్తామని, బనకచర్లకు నీళ్లు తీసుకురావడం తన జీవిత ఆశయమని చంద్రబాబు చెప్పుకొచ్చారు. కడప స్టీల్‌ఎ÷-లాంట్, కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ త్వరలోనే పూర్తి చేసి ఉపాధి అవకాశాలు పెంచుతామని హామీ ఇచ్చారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఉరి వేసుకుని ఒకరి ఆత్మహత్య



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: జనవరి 19,**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి మండలం డబ్బా బారెగూడ గ్రామంలో బొర్లే జైరాం( 46 )అనే వ్యక్తి తన ఇంట్లో మొగ రానికి తాడుతో ఉరి వేసుకుని ఆత్మహ త్యచేసుకున్నాడు. జైరాం గత కొంత కాలంగా మద్యానికి బానిసై మతిస్థిమితం లేకుండా తిరుగుతున్నాడు కాగా తన ఇంట్లో భార్య పిల్లలు ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చింతల మానేపల్లి మండల ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నిరుపేద బ్రతుకులపై సర్కార్ ప్రతాపం




**దమ్మపేట:- జనవరి, 19**
:దమ్మపేట లోని మల్లారం కాలనీ వద్ద ఎన్నో సంవత్సరాలుగా నిరుప్రయోగ గా, ప్రాథమిక దశలో ఉన్న డబల్ బెడ్ రూమ్ స్థలంలో గత 15 రోజులుగా నివాస స్థలాలు లేని నిరుపేదలు గుడారాల నిర్మించుకొని నివసిస్తున్నరు .వారిపై మం డల రెవిన్యూ, పోలీసు అధికారులు వారిపై విశిక్షణా రహితంగా దాడులు నిర్వహి ంచటం దుర్మార్గమని అన్నారు. ఇన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న ఆ డబల్ బెడ్ రూమ్ స్థలాలను, పట్టించుకోని రెవెన్యూ అధికారులకు అక్కడ నిరుపేదలు నివాస ఏర్పాటు చేసుకోవడం తోటి గుర్తుకు రావటం విచారంగా ఉందన్నారు, పోలీసుల సహకారంతో దాడులు నిర్వహించి దౌర్జన్యంగా వారి గుడారాలను తొలగించి దౌర్జన్యం చేయడాన్ని, సిపిఐ %ఎశ్రీ% మాస్ లైన్ దమ్మపేట మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము అన్నారు. దౌర్జన్యంగా వారి నివాసాలను తొలగించడమే కాకుండా అడ్డుకున్న వారిపై అక్రమంగా పోలీసులు కేసులు పెట్టడం దుర్మార్గ చర్య అని అన్నారు. ఎప్పుడైనా వెంటనే నిరుపేదలకు స్థలాలతో పాటు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు, తోడం దుర్గమ్మ, పండూరి వీరబాబు, అనిల్ కుమార్, పెళ్లూరి జగదీష్, పి శంకర్, గంగాధర నాగమణి, జుంజునూరి ముక్తేశ్వరి, కడమంచి నాగవల్లి, దాసరి సుజాత, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మధిర మున్సిపాలిటీ 19 వ వార్డులో గత 3 నెలలుగా వ పరిశుభ్రం చేయని వాటర్ ట్యాంక్



**మధిర మున్సిపాలిటీ, జనవరి 19**
మధిర మున్సిపాలిటీలోని 19వ వార్డు బంజారా కాలనీలో ఉన్న ట్యాంకును గత మూడు నెలల నుంచి శుభ్రం చేయడం లేదని ఆ వార్డులోని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ట్యాంకులు క్లీన్ చేయనందువలన నీళ్లు అపరిశుభ్రంగా వస్తున్నాయని, తాగటానికి ఇబ్బందిగా ఉందని, గత్యంతరం లేక తాగవలసి వస్తుందని, మినరల్ వాటర్ కొనే స్తోమత తమకు లేదని, తమ ఆరోగ్యం చెడిపోయే అవకాశం ఉందని, ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. మా ఆవేదనను అర్థం చేసుకొని రక్షిత నీటి నీ సరఫరా చేసే ఆ ట్యాంకును వెంటనే పరిశుభ్రపరచాలని మధిర బంజారా కాలానికి సంబంధించిన ప్రజలు మధిర మున్సిపాలిటీ అధికారులను కోరు తున్నారు. ట్యాంకును క్లీన్ చేసిన తారీకు, మరల ఎప్పుడు క్లీన్ చేయవలసిన డేటును ట్యాంకు పిల్లర్స్ మీద రాసి ప్రజలకు తెలుపవలసి ఉన్నది.కానీ దానిని క్లీన్ చేసే సిబ్బంది తారీకును కూడా రాయటం లేదు.ఇక ముందు అలా జరగకుండా చూడాలని ప్రజలు సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు.

# జనవరి 19 న జీవిత బీమా జాతీయీకరణ దినం



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జనవరి 19,**
1956 జనవరి 19న లైఫ్ ఇన్సూరెన్స్ ఎమర్జెన్సీ ప్రొవిజన్స్ ఆర్డినెన్సు ద్వారా దేశ బీమా రంగాన్ని జాతీయీకరించడం జరిగి, భారతీయ జీవిత బీమా సంస్థ ఏర్పా టైంది. ప్రైవేటు బీమా కంపెనీల అక్రమాలకు చెక్ పెడుతూ, ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడం ఈ జాతీయీకరణ ప్రధాన లక్ష్యం.గత ఏడు దశాబ్దాల్లో ప్రజల బీమా అవసరాలను తీర్చుతూ, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించింది. అయితే, ప్రస్తుత ఎన్డిఏ ప్రభుత్వం ప్రైవేటీకరణకు ప్రయత్నాలు చేస్తోంది. ఎఫ్. డి. ఐ 100% అనుమతి, ఐపిఓ లో శాతం పెంపు, కాంపోజిట్ లైసెన్స్ వంటి ప్రతిపాదనలు హానికరంగా ఉంటాయని భావిస్తు న్నారు.ఈ నేపథ్యంలో, ఎల్. ఐ.సి జాతీయీకరణ దినం సందర్భంగా, ఉద్యోగులు, ఏజెంట్లు, అభివృద్ధి అధికారులు జట్టుకట్టడం, బాడ్జ్ ధరించడం, కొత్త వ్యాపారం కోసం కృషి చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. బలమైన దేశం కోసం బలమైన ఎల్. ఐ.సి. నినాదంతో ఎల్ సి బలోపేతానికి ఉద్యోగుల సంఘం ఐక్యంగా పిలుపునిచ్చింది.ఎల్.ఐ.సి మనుగడకు హాని కలిగించే ప్రతి చర్యకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడుదామన్నారు.పార్వతీపురం బేస్ యూనిట్ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్విశాఖపట్నం డివిజన్ కార్యదర్శి టెక్కలి ధర్మారావు పేర్కొన్నారు.

# తడ్కల్ విజయ డైరీ 25 లక్షల పెండింగ్ పాల బిల్లులను చెల్లించాలని పాడి రైతుల నిరసన

**పాడి రైతులు తడ్కల్ బిఎంసియు ముందు నిరసన,రాస్తారోకో**






**సంగారెడ్డి,కంగ్టి,జనవరి 19** :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలోని విజయ డైరీ బిఎంసియు ముందు తమ పాల పెండింగ్ బిల్లులను అందజేయాలని పాడి రైతులు ఆదివారం బీఎంసీయు ముందు నిరసన,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రధాన కూడలిలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో విజయ డైరీ మేనేజ్మెంట్ పది పదిహేను రోజులకి పాల బిల్లులను చెల్లించే వారని ప్రస్తుతం నెలలు గడుస్తున్న పాల బిల్లులను చెల్లించకపోవడం విడ్డూరమని అన్నారు. కంగ్టి మండల పరిధి లోని రైతన్నలు వర్షాధార పంటల పైనే ఆధారపడి ఉంటారని అటువంటి రైతన్నలకు ఎంతో కష్టంగా గేదెలను పోషించి పాలను విజయ డైరీ కి పోసినందుకు సకాలంలో బిల్లులు అందక అప్పుల ఊబిలో కోరుకుపోవాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికే నాలుగు బిల్లులు పెండింగ్లో ఉన్నందుకు పాల కొనుగోలు చేసే ప్రసక్తి లేదని అన్నారు. గ్రామాలలో పాలను సేకరించే అధ్యక్షులు లబోదిబో అంటున్నారు. పాలు పోసే ప్రతి రైతన్న మా పాల పైసలు చెల్లించాలని ప్రతినిత్యము గొడవలు చేస్తున్నారని తడ్కల్ బిఎంసియు పరిధిలో సుమారుగా 30 లక్షల రూపాయలు బిల్లులు పెండింగ్లో ఉన్నాయని పాలు పోసే రైతన్నలకు సమాధానం ఇయ్యలేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. పాడి రైతులకు దాన బ్యాగుల ధరలను పెంచడం జరిగిందని అన్నారు.గతంలో ? 800 రూపాయలు ఉన్న దాన బ్యాగు ధర ? 1200 వందల రూపాయలకు పెంచడం జరిగింది.పాలు పోసిన రైతులకు డబ్బులు చెల్లించకపోవడంతో తరచుగా ఇంటిముందు గొడవలకు దిగుతున్నారని అన్నారు.ఇప్పటికే వారి మాటలు భరించలేక అప్పులు చేసి తీర్చినప్పటికీ బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురించిందని అన్నారు. పలుమార్లు తెలంగాణ విజయ డైరీ ఎండి,డిప్యూటీ డైరెక్టర్,ను కలిసినప్పటికీ స్పందించకపోవడం విడ్డూరమని అన్నారు. గ్రామాలలో విజయ డైరీ పాలను సేకరించే వారిని సకాలంలో పెండింగ్ లోని బిల్లులు చెల్లించి ఆత్మహత్యలకు పాల్పడకుండా ఆదుకోవాల్సిందిగా ప్రభుత్వానికి విజయ డైరీ నిర్వాహకులకు డిమాండ్ చేస్తున్నారు. సకాలంలో పాల బిల్లులు చెల్లించని యెడల గ్రామాలలో పాల సేకరణ నిలిపివేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా విజయ డైరీ నిర్వాహకులు ప్రభుత్వ అధికారులు సత్వరమే పెండింగ్లో ఉన్న బిల్లులను అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జంప్గి బి దత్తు రావు,తడ్కల్ రమేష్ గౌడ్,ముబారక్ పూర్ అజయ్,చాప్ట బి సంగప్ప,సుక్కలతీర్థ్ బాలాజీ పాటిల్, గరిడే గావ్ దతు రావు, పొట్పల్లి వెంకట్ రెడ్డి, భీమ్రా లక్ష్మణ్,రైతులు జ్ఞానేశ్వర్,బాగయ్య, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి




**వరంగల్: జనవరి. 19.** :కార్మిక కర్షక ఐక్యత దినోత్సవం సిఐటియు అఖిల భారత రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం వర్గ సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ ఉరుసుగుట్ట సిపిఎం కార్యాలయంలో జిల్లా సదస్సు నిర్వహి ంచడం. జరిగింది ఈ సదస్సులో సిఐటియు జిల్లా అధ్యక్షుడు మా లోత్ సాగర్.రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి.అధ్య క్షతన జిల్లా సదస్సు జరిగింది.రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపల్లి బాబు సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సిఐటియు రైతు సంగం వ్యవసాయ కార్మికులు జీవనాధారంపై, పాలకులు నిరంతరం దాడి చేస్తున్న నేపథ్యంలో జనవరి 19న బలోపేతం చేయడం కోసం సమైక్య పోరాటాలు కార్మిక,కర్షక ఐక్య దినంగా జరపాలని సంయుక్తంగా నిర్ణయించాయి. దీన్ని కార్మిక - కర్షక రాబోయే రోజులలో కొత్త దిశగా ఐక్య పోరాటాల నిర్వహించాలని అన్నారు. 42 సంవత్సరాల క్రితం 1982 జనవరి 19న స్వాతంత్ర భారత చరిత్రలో చైతన్యతమైన ఐక్య పోరాటాల రూపంలో సాధారణ సమ్మె జరిగింది. ఆ సమయంలో పట్టణ గ్రామీణ కార్మికులు కలిసి ఒకే వేదికపై జరిపిన రోజు కార్మిక -కర్షక సాధించిన గొప్ప విజయం గా భావించవచ్చు అన్నారు. కేంద్ర కార్మిక యూనియన్లు, జాతీయ ఐక్య సంఘటనలు ఫెడరేషన్ జరిపిన సమ్మె సందర్భంగా రూపొందించిన డిమాండ్లతో వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల చెల్లింపు,రైతులకు సమగ్ర చట్టం కల్పింపు గిట్టుబాటు ధర చెల్లింపు కార్మికులకు సంబంధించిన కనీస వేతనాల చట్టం అమలుపై నిత్యం పోరాటాలు కొనసాగిస్తూనే ఉన్నారు. ధరలు పెరుగుదల, ఆహారం, నిత్యవసర వస్తువులు ప్రజా పంపిణీ వ్యవస్థ కోసం, సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలు ప్రభుత్వాలపై కొనసాగిస్తున్నామన్నారు. కానీ శ్రామికుల కోరికలను పాలకులు పట్టించుకోవడం లేదన్నారు.42 సంవత్సరాల క్రితం జరిగిన పోరాటాలను గుర్తు చేసుకుంటూ గత 10 సంవత్సరాల నుండి బిజెపి కేంద్ర ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుండి నేటి వరకు కార్మిక -కర్షక హక్కులను కాలరాస్తూ, చట్టాలను యజమానులకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి, రైతాంగాన్ని, కార్మిక వర్గాన్ని నట్టేట ముంచే విధంగా బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. గత సంవత్సరం రైతులకు నల్ల చట్టాలను తీసుకొచ్చి స్వేచ్ఛ మార్కెట్లకు లేకుండా చేసే ప్రయత్నం చేస్తే, 13 నెల పాటు ఢిల్లీలో రైతాంగం పోరాటం చేస్తే దిగివచ్చిన బిజెపి ప్రభుత్వం మళ్లీ హక్కులను కాలరాసే విధంగా చట్టాలను తీసుకురావడం కోసం ప్రయత్నం చేస్తుందన్నారు. కొత్త రాజ్యాంగాన్ని సృష్టించి, మరొకసారి దేశాన్ని పేదరికంలో నెట్టి,రైతు రంగాన్ని, కార్మిక వర్గాన్ని, వ్యవసాయ కూలీలను దుర్భరమైన జీవితంలో నెట్టే విధంగా బిజెపి ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు. మద్దూరు రవీందర్.సదానందం. శ్యాము. రాఘవరెడ్డి. జుబేదా. జహీదా. ఇస్మాయిల్. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పుచ్చకాయల నర్సిరెడ్డి. రైస్ సంగం జిల్లా ఉపాధ్యక్షులు. చల్లా నర్సిరెడ్డి. స్వప్న. రఘుపతి. గ్రామపంచాయతీ జిల్లా. ఉపాధ్యక్షులు పుట్టపాక రాజేందర్. మురళి.మహబూబ్ మల్లేశం. మారయ్య. తదితరులు పాల్గొన్నారు

# కబ్జా చేసిన భూమిని తిరిగి ఇవ్వాలి



**అనంతగిరి:జనవరి 19 :**
తండ్రి నుంచి వచ్చిన భూమిని కబ్జా చేసిన వ్యక్తుల నుండి తిరిగి తనకు అప్పగించాలని ఓ దళిత మహిళ కలెక్టర్ ను వినతిపత్రం ద్వారా వేడుకుంది.వివరాలకు వెళితే మండల పరిధిలోని కిష్టాపురం గ్రామానికి చెందిన మద్దెల సీతకు తన తండ్రి దోమల అచ్చయ్య 30 ఏళ్ల క్రితం చనిపోగా,తదనంతరం తనపై వారసత్వంగా ఎకరం 18 కుంటలు భూమిని పట్టా చేయడం జరిగిందన్నారు. తన తండ్రి బ్రతికుండగా రాష్ట్ర ప్రభుత్వం సీలింగ్ పట్టా ద్వారా తనకు భూమిని అప్పగించినప్పటికీ, గ్రామానికి చెందిన అగ్రకుల కుటుంబం తన తండ్రిని బెదిరింపులకు పాల్పడి సేద్యంకు అనుకూలంగా ఉన్న భూమిని కబ్జా చేసి, వేరే భూమి తన తండ్రికి అప్పగించారని, అట్టి భూమిని తనకు తిరిగి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశానన్నారు. దళితులపై ఇలాంటి దౌర్జన్యాలకి పాల్పడిన వారి పైన చర్యలు తీసుకొని తమ న్యాయం చేయాలని కోరినట్లు ఆమె తెలిపారు.

# అనంతసాగర్ గ్రామంలో మాల ధరించిన స్వాములచే నకర సంకీర్తన మరియు జ్యోతి కార్యక్రమం



**ఖమ్మం:జనవరి 19,** :ఖమ్మం జిల్లా చింతకాని మండలం అనంతసాగర్ గ్రామంలో ఘనంగా నకరసంకీర్తన మరియు జ్యోతీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మాల ధరించిన స్వాములందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో చిన్న స్వాములు మరియు పెద్ద స్వాములు అనే తేడా లేకుండా ఎంతో ఘనంగా పూజలు నిర్వహించి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# లోకేష్ కు డిప్యూటీ సీఎం ఇవ్వాలి జనసేన డిమాండ్



**పార్వతిపురం మండలం జిల్లా, సాలూరు, జనవరి 19,**నారా లోకేష్ కి ఉప ముఖ్యమంత్రి పదవి కేటాయించాలి అని టీడీపీ శ్రేణుల నుండి నినాదం ఉపందుకుంటున్న సమయంలో లోకేష్ కి ఉప ముఖ్యమంత్రిగా స్థానం కల్పించాలి అని సాలూరు జనసేన నాయకులు సైతం మద్దతు చెపుతున్నారు. అదే సమయంలో కూటమి గెలుపులో ముఖ్య భూమిక వహించి ఉప ముఖ్యమంత్రి పదవికె వన్నె తీసుకువచ్చి పంచాయతీ రాజ్ శాఖలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తు అభివృద్ధి రికార్డులు నెలకొల్పుతూ కేవలం 6 నెలల్లోనే ఆంధ్రప్రదేశ్ ప్రజలతో పాటు ప్రతిపక్ష పార్టీలు ప్రతిపక్ష నాయకులతో కూడా ప్రశంసలు పొందుతున్న పవన్ కళ్యాణ్ కి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్థానం ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది అని ఆ బాధ్యత కూటమి నాయకత్వంపై వుంది అని గుర్తు చేశారు.మెజార్టీ తెలుగు ప్రజలు టీడీపీ కేడర్ సైతం కళ్యాణ్ ని ముఖ్యమంత్రిగా చూడాలి అని కోరుకుంటున్న విషయం గ్రహించాలి.చంద్రబాబు నాయకత్వం అపార అనుభవం,కూటమి పొత్తు ధర్మంపై నమ్మకం వున్నా ప్రమోషన్స్ ఇవ్వడం మెదలుపెడితే లోకేష్ తో పాటు కళ్యాణ్ కి కూడా ప్రమోషన్ ఇవ్వాల్సిన అవసరం ఎంతన్నా వుంది అని తెలిపారు
చంద్రబాబు గౌరవానికి లోటు రాకుండా కేంద్రంలో ప్రత్యేక స్థానం సమూచిత స్థానం కల్పించడంలో బీజేపీ తో అత్యంత సన్నిహిత్యం వహించే పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ చూపాలి అని చంద్రబాబు సేవలు, విజన్ తెలుగు ప్రజలతో పాటు దేశ ప్రజలకు అందాల్సిన అవసరం ఎంతన్నా వుంది అని జనసేన నాయకులు కోరుతున్నారు.

# డయల్ యువర్ డీఎం



**నర్సంపేట: జనవరి 20::**వరంగల్ జిల్లా నర్సంపేట డిపో పరిధిలో గల అన్ని గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం కొరకు సలహాలు మరియు సూచనలు చేయుటకు సోమవారం సాయంత్రం 04గంటల నుండి 05గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని 9 9 5 9 2 2 6 0 5 2 , 7382926166 నంబర్స్ కీ చేయగలరని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## దేశంలో మహిళలు విద్యార్థినీలపై పెట్రేగిపోతున్న హింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు



**అమానవీయ దాడులకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు నిర్వహిద్దాం**
**ఐద్వా కేంద్ర కమిటీ సభ్యులు ఆశలత**

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ :జనవరి 19** :కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం నజ్రుల్ నగర్ లోని ఐద్వా మండల కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సంధర్భంగా ఐద్వా కేంద్ర కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా విచ్చేసిన కామ్రేడ్ ఆషాలత మాట్లాడుతూ దేశంలో మహిళలపై ,విద్యార్థినీలపై పెట్రేగిపోతున్న హింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, అమానవీయ దాడులకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు నిర్వహించాలని అన్నారు నిత్యం మహిళా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న ఐద్వా జిల్లా కమిటీకి అభినందించారు.– స్త్రీ లపై జరుగుతున్న కొన్ని చోట్ల జరిగిన ఘటన దోషులను గుర్తించి తగు శిక్షలు వేయకపోవడం బిజేపి ప్రభుత్వ వైఫల్యమే కారణమని అన్నారు.దేశంలో మతోన్మాద బిజేపి దాని మూల వేరు అయిన ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు, మహిళలకు అత్యంత ప్రమాదకరం మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మాచర్ల వినోద, ఐద్వా జిల్లా సహాయక కార్యదర్శి నంది పద్మ, జిల్లా కమిటీ సభ్యులు మమతారాణి, కాజల్ బిశ్వాస్, ఇతరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకై పాటుపడాలి మానాపురం ఎస్సై జయంతి





**విజయనగరం జిల్లా, మెంటాడ, జనవరి 19,** :మానవాళి మనుగడకు పర్యావరణ పరిరక్షణ చాలా ప్రాముఖ్యమని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలు నాటాలని మానాపురం ఎస్సై జయంతి అన్నారు. ఆదివారం దత్తి రాజేరు మండలం ఇంగిలాపల్లి గ్రామంలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానాపురం ఎస్సై జయంతి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి యువత పాత్ర ఎంత కీలకమో మానవళి మనుగడకు పర్యావరణ కూడా అంతేనని తెలిపారు. గ్రామంలో నాటిన ప్రతి మొక్కను పరిరక్షించవలసిన బాధ్యత ప్రజాప్ర తినిధులతో పాటు యువత సమయం కేటాయించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మాతృ భూమి సేవా సంఘం కార్యదర్శి ఐ గోపాల్ రావు మాట్లాడుతూ యువత మొక్కలు నాటడం, రక్తదానం చేయడం, విద్యాభివృద్ధి కోసం పనిచేయడం, చెరువుల అభివృద్ధికి కార్యచరణ చేయ డం శుభపరిణామం అని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు గర్భపు శ్రీనివాస్, డప్పు ఆది నారాయణ, నిష్టల మూర్తి, తత్రాజు లక్ష్మణ్, నడుపూరు రాము, తత్రాజ్ సన్యాసినాయుడు, చరణ్ ,మోహన్ ,రవి ,శ్రీను ,రాము,కృష్ణ, కేశవ, రమేష్, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వాయిల సింగారంలో పారదర్శకంగా రేషన్ కార్డుల మంజూరు జరగాలి యువకుల డిమాండ్





**అనంతగిరి:జనవరి 19** :రాష్ట్ర ప్రభుత్వ కొత్త రేషన్ కార్డులు జారిలో అవకతవకలు లేకుండా అధికారులు పారద ర్శకంగా అర్హులను గుర్తించి, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఆ గ్రామ యువకులు ఓ ప్రకటన ద్వారా కోరారు.ఏళ్ల తరబడి కొత్తగా పెళ్లయిన యువకులకు కొత్త రేషన్ కార్డులు లేకపోవడంతో ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందులో అందుకోలేక పోతున్నామని అన్నారు.సోషల్ మీడియాలో కొత్త రేషన్ కార్డుల లీస్ట్ లో ప్రభుత్వ ఉద్యోగులు,భూస్వాముల పేర్లు ఉండటంతో యువకుల్లో కలవరం మొదలైంది.ఏళ్ల తర బడి ఆశగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డులు కలగానే మిగిలిపోయింద అనే ఆలోచనలో పడ్డారు. అర్హులకు రేషన్ కార్డులు మంజూరులో జాప్యం జరగకుండా అధికారులు పూర్తి సర్వే చేసిన తర్వాతే రేషన్ కార్డులు జారీ చేయాలని శీలం సైదులు, బుడిగ వెంకటేష్ తదితరులు కోరారు.

## లారీ ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు



**గుర్రంపోడు : జనవరి 19:** :లారీ ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన పెద్దవూర మండల కేంద్రంలోని చౌరస్తా లో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొల్లారం గ్రామానికి చెందిన నిమ్మల సతీష్ ముసలమ్మ చెట్టు గ్రామం నుండి పెద్దవూర కు వస్తుండగా చౌరస్తాకు రాగానే లారీ డ్రైవర్ అజాగ్రత్తగా నడిపి బైకుకు తగిలించడంతో అతని కుడి చేతి పై లారీ తొక్కించుకోని వెళ్లడంతో కుడి చేయి నుజ్జు నుజ్జవ్వగా అక్కడ ఉన్న స్థానికులు గమనించి 108 సిబ్బందికి ఫోన్ చేసి చికిత్స నిమిత్తం నాగార్జునసాగర్ కమల నెహ్రూ హాస్పిటల్ కు తరలించగా డాక్టర్ల సలహా మేరకు మెరుగైన చికిత్స నిమిత్తంకు హైదరాబాద్ కు తరలించారని కుటుంబ సభ్యుల నుండి ఫిర్యాదు తీసుకొని కేసు చేసి దర్యాప్తు చేస్తామని పెద్దవూర ఎస్సై వీరబాబు తెలిపారు.

## బార్ లైసెన్సుల పేరిట మోసం.. నిందితుడు అరెస్ట్



**శేరిలింగంపల్లి, జనవరి 19 :** బార్ అండ్ రెస్టారెంట్ల లైసెన్సులు ఇప్పిస్తానని మోసాలకు పాల్పడిని నిందితుడిని రాయదుర్గం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనకు ప్రభుత్వ పెద్దలు, ఎక్సైజ్ అధికారులు బాగా తెలుసని చెపుతూ కొందరు రాయదుర్గం పరిధిలో బార్ లైసెన్సుల అనుమతుల పేరిట ఇద్దరిని నమ్మించి రూ.80 లక్షల కాజేసిన విషయం తెలిసిందే. కాగా ఈ కేసులో ప్రదాన నిందితుడు కొండంగల్‌కు చెందిన జీ.వెంకటపవన్‌తో పాటు ఎక్సైజ్ అధికారులుగా బాధితులతో మాట్లాడిన మరో ముగ్గురిని రాయదుర్గం పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.వివరాల్లోకి వెళ్తే.. కాపేట ప్రాంతానికి చెందిన నాగార్జున, కొంపల్లి ప్రాంతానికి చెందిన ధర్మారెడ్డిలను వెంకటపవన్ నమ్మించి రూ. 80 లక్షలు చేశాడు.

## కాల్‌నాగుల కాటు పడొద్దంటే.. ట్రూకాలర్ లాంటి యాప్స్‌తో అలెర్ట్‌గా ఉన్నా

**హైదరాబాద్ :**ట్రూకాలర్ లాంటి యాప్స్‌తో అలెర్ట్‌గా ఉన్నా.. అన్‌నోన్ నంబర్లు ఎత్తొద్దని వ్రతం పూనినా.. తెలియని ఫోన్ నంబర్లను బ్లాక్ చేస్తున్నా.. 'కాల్'నాగులకు కళ్లెం పడటం లేదు. ఎంత అవాయిడ్ చేసినా కొత్త నంబర్ల నుంచి కాల్స్ పరంపర కొనసాగుతూనే ఉంటున్నది. పొరపాటున ఎత్తామా.. పోలీసులమనీ, బ్యాంకు అధికారులమనీ నమ్మబలికి కాటు వేస్తున్నారు. టెలికామ్ సంస్థ ప్రతినిధులమని చెప్పి సిమ్‌కార్డురద్దు చేస్తున్నామనీ మోసానికి తెగబడుతున్నారు. చాలావరకు ఇలాంటి కాల్స్ ఎక్కువగా విదేశాల నుంచే వస్తుంటాయి. వారి మాటలను నమ్మిన వాళ్లను నట్టేట ముంచడమే ఫేక్‌కాలర్స్ లక్ష్యం. వినియోగదారులను ఒత్తిడిలోకి నెట్టి.. వ్యక్తిగత వివరాలను సేకరించి, ఆర్థిక మోసాలకు పాల్పడటం వారికి వైకుంఠపాళి ఆడినంత ఈజీ! ఈ ఉచ్చులో పడకుండా ఉండాలంటే ఇలా చేయండి.. స్మార్ట్‌ఫోన్‌జిమెయింటేన్ చేస్తే చాలదు.. స్మార్ట్‌గా ఆలోచించాలి కూడా! మనం తెలియని వ్యక్తికి ఫోన్ చేసి ఎప్పుడైనా మీ ఖాతా వివరాలు చెప్పమని అడుగుతామా! అడగం కదా!! కానీ, మనకు ఎవరైనా ఫోన్ చేసి అవే వివరాలు అడిగితే



సందేహించకపోతే తప్పు మీదే అవుతుంది కదా!! అంతెందుకు ఏదైనా నేరం జరిగితే పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించాకే యాక్షన్‌లోకి దిగుతారు. అంతేకానీ, ఫోన్ చేసి 'మీ పేరు మీద ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నామనీ, క్రైమ్ చేశారనీ' చెప్పరు. అలా ఎవరైనా బెదిరిస్తే.. అది ముమ్మాటికీ ఫేక్ కాల్ అని నిర్ధారణకు రావాలి. వెంటనే ఆ నంబర్‌ను బ్లాక్ చేయాలి.

అక్కడితో ఆగిపోకుండా.. పోలీసులకు సమాచారం అందించాలి.ఎలా జాగ్రత్తపడాలి?గుర్తు తెలియని నంబర్ నుంచి కాల్ వచ్చింది అనుకుందాం! ఆ ఫోన్ చేసింది ఫేక్‌రాయుడు అయితే.. ఆ వ్యక్తి మాటల్లో అర్జెంట్.. క్రిటికల్ అనే పదాలు ఎక్కువగా వినిపిస్తాయి. మిమ్మల్ని ఒత్తిడికి గురి చేసి.. మీరు వాళ్ల ట్రాప్‌లో పడ్డారని అనిపించగానే డబ్బులు డిమాండ్ చేయడం మొదలుపెడతారు. మీరు మళ్లీ ఆలోచనలో పడుతున్నారన్న అనుమానం రాగానే హద్దు మీరి మాట్లాడుతుంటారు. బెదిరింపులకు పాల్పడతారు. ఇవన్నీ గమనించి వాళ్లు నకిలీ అని అంచనాకు రావొచ్చు. వీరిని జాగ్రత్తగా డీల్ చేయాలి. వ్యక్తిగత వివరాలను అడిగితే స్పందించొద్దు. ఓటీపీ అడిగితే చెప్పొద్దు. ఆధార్ వివరాలు అస్సలు ఇవ్వొద్దు. ఈ విషయాలు మీరు పాటించడం మాత్రమే కాదు.. మీ ఇంట్లో ఫోన్ వాడుతున్న పెద్దలకూ చెప్పండి. ఈ రకమైన మోసాల పట్ల అవగాహన కల్పించండి. ఈ తరహా కాల్స్ నంబర్లను ట్రాకింగ్ యాప్‌లతో బ్లాక్ చేయండి. అవసరమైతే 1930కి ఫిర్యాదు చేయండి. సైబర్ క్రైమ్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేయండి.

## ప్రకృతిలో ప్రయోగాలు.. ఇలా చేస్తే స్మార్ట్‌ఫోన్‌తోనూ అద్భుతమైన ఫొటోలు!



**హైదరాబాద్ :**ప్రకృతి అందాలను కెమెరాలో బంధించడమే.. ల్యాండ్‌స్కేప్ ఫొటోగ్రఫీ! గంభీరమైన పర్వతాలు మొదలుకొని ప్రశాంతమైన సరస్సులు, పచ్చని అడవులు, పచ్చిక బయళ్లు.. అన్నీ ఈ కేటగిరీలోకే వస్తాయి. స్మార్ట్‌ఫోన్‌తోనూ అద్భుతమైన ల్యాండ్‌స్కేప్ ఫొటోలు తీసుకోవచ్చు. అందుకోసం కొన్ని టిప్స్, మరికొన్ని టెక్నిక్స్ ఫాలో అయిపోతే చాలు.నేచురల్ లైట్‌లో.. ఆరుబయట తీసే ల్యాండ్‌స్కేప్ ఫొటోగ్రఫీలో.. నేచురల్ లైట్‌దే కీలక పాత్ర. 'గోల్డెన్ అవర్స్' అని పిలుచుకునే తెల్లవారుజాము, సంధ్యా సమయాల్లో.. సూర్యుడి నుంచి వచ్చే కాంతి పరిసరాలను ఆహ్లాదకరంగా మారుస్తుంది. అలాంటి సమయాల్లో 'నేచురల్ లైట్'ను వాడుకుంటూ ఫొటోలు తీసుకోండి. ఒకవేళ మధ్యాహ్న సమయంలో షూటింగ్ చేస్తుంటే.. నీడలు, ఓవర్‌ఎక్స్‌పోజర్ ఇబ్బంది పెడుతుంది. దీనిని నివారించడానికి.. షేడెడ్ ప్రాంతాలు, మేఘాల నీడలు పడే ప్రదేశాలను చూసుకొని.. అక్కడ మీ ఫొటోలు తీయటానికి ప్రయత్నించండి.అవగాహన అవసరం.ఫొటోగ్రఫీలోకి వెళ్లేముందు.. మీ ఫోన్ కెమెరా గురించి పూర్తిగా అవగాహన కలిగి ఉండటం అవసరం. అందులో ఉండే ఫీచర్ల గురించి పూర్తిగా తెలుసుకోవడం చాలా ముఖ్యం. నేటి ఆధునిక స్మార్ట్‌ఫోన్లు.. బిల్ట్–ఇన్ సెట్టింగ్స్, అనేక రకాల టూల్స్‌తో వస్తున్నాయి. ఇవి ప్రకృతిని అత్యంత నాణ్యతతో ఫొటోలను తీయడంలో మీకు సహాయపడతాయి. వాటిలో ముఖ్యంగా తెలుసుకోవాల్సినవి.వైడ్ యాంగిల్ లెన్స్ : ఇప్పుడొస్తున్న అన్ని స్మార్ట్‌ఫోన్లలో 'వైడ్ యాంగిల్' మోడ్ ఉంటున్నది. ఇందులోకి వెళ్తే.. ఫొటోలో ఎక్కువ స్థలం కనిపిస్తుంది. విశాలమైన ప్రకృతి దృశ్యాలను బంధించడానికి 'వైడ్ యాంగిల్' మంచి ఆప్షన్.నైట్ మోడ్ : తెల్లవారుజామున, సంధ్యా సమయంలో కాంతి తక్కువగా ఉంటుంది. కానీ, ఆ సమయంలోనే ఆకాశం ఎరుపురంగు పులుముకొని.. మరింత అందంగా కనిపిస్తుంది. అలాంటి సన్నివేశాలను ఫొటో తీయాలంటే.. నైట్ మోడ్‌ని ఉపయోగించండి.ప్రో/మాన్యువల్ మోడ్ : ఐఫోన్, గూగుల్ పిక్సెల్ వంటి కొన్ని ఫోన్లు ఐఎస్ఓ, ఎక్స్‌పోజర్, ఫోకస్ వంటి సెట్టింగ్‌లపై మాన్యువల్ కంట్రోల్‌ని అందిస్తాయి. వివిధ లైటింగ్ పరిస్థితులలో మెరుగైన ఫొటోలను తీయడంలో ఇవి కీలకంగా పనిచేస్తాయి. అందుకే మాన్యువల్ సెట్టింగ్స్ గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం.హెచ్‌డీఆర్ (హై డైనమిక్ రేంజ్) : ఈ ఫీచర్ ఫొటోలోని లైట్‌ని బ్యాలెన్స్ చేయడంలో సహాయపడుతుంది. నీడలు, వెలుగు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోనూ డీటెయిల్స్‌ని కోల్పోకుండా చూస్తుంది.3 కంపోజిషన్ టెక్నిక్స్‌తో.మీ ఫొటోలో సీన్ ఎంత ముఖ్యమో.. ఆ ఫొటోని ఫ్రేమ్ చేసే విధానం కూడా అంతే ముఖ్యం. కంపోజిషన్ టెక్నిక్‌లు మీ ఫొటోలు మరింత బ్యాలెన్స్‌డ్‌గా, ఆకర్ష ణీయంగా రావడానికి సహాయపడతాయి. కంపొజిషన్‌ని సమ ర్థంగా ఉపయోగించడం కోసం కింది చిట్కాలు పాటిం చండి.రూల్ ఆఫ్ థర్డ్స్ : అన్ని స్మార్ట్‌ఫోన్లలో 'గ్రిడ్స్' ఆప్షన్ ఉం టుంది. ఈ సెట్టింగ్‌ను ఆన్ చేసుకుంటే.. మూడు నిలువు రేఖలు మూడు అడ్డ గీతలు ఫ్రేమ్‌ను తొమ్మిది సమాన భాగాలుగా విభజి స్తాయి. ఫొటోలు మరింత ఆకర్షణీయంగా రావాలంటే.. ప్రధాన అంశాన్ని (ఉదా : చెట్టు, గుట్ట, నది) ఈ రేఖల్లో ఒకదాని వెంట లేదా.. రెండు గీతలు కలిసేచోట వచ్చేలా చూసుకోండి.లీడింగ్ లైన్ : ఫొటోను చూడగానే.. అందరి దృష్టి మెయిన్ సబ్జెక్టుపైకి మళ్లించడానికి లీడింగ్ లైన్‌లు ఉపయోగపడతాయి. చెట్ల వరసలు, నది గట్లు, రోడ్డుపై గీతలు, ఫెన్సింగ్ లాంటివే.. లీడింగ్ లైన్‌లుగా ఉపయోగపడతాయి.ఫ్రేమింగ్ : మీ ఫొటోలు మరింత ఆకర్షణీయంగా రావాలంటే.. మెయిన్ సబ్జెక్ట్‌తోపాటు అదనంగా వేరే ఏదైనా సబ్జెక్ట్‌లో భాగంగా వచ్చేలా చూసుకోండి. చెట్ల కొమ్మలు, తలుపులు, ఆర్చ్‌వేలు వంటివి ఫొటోల్లో వస్తే.. సబ్జెక్ట్‌పై మరింత ఫోకస్ పెరుగుతుంది.ప్రకృతిని గౌరవించండి : ప్రకృతి అందాలను చిత్రీకరించేటప్పుడు, మీ చుట్టూ ఉన్న వాతావరణాన్ని గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం. నిర్ణీత మార్గాల్లో ఉండటం, వన్యప్రాణులను గౌరవించడం, సహజ పరిసరాలకు భంగం కలిగించకుండా బాధ్యతాయుతమైన ఫొటోగ్రఫీని ప్రాక్టీస్ చేయండి.ఒక్కో సీజన్ ఒక్కోలా..ప్రకృతి ఎప్పుడూ మారుతూనే ఉంటుంది. ల్యాండ్‌స్కేప్ ఫొటోగ్రఫీ కోసం.. ఒక్కో సీజన్ దానికదే ప్రత్యేకమైన అవకాశాలను అందిస్తుంది. వసంతంలో పొగమంచుతో నిండిపోయే ఉదయాలు.. శిశిరంలో రాలిపడే ఆకులు.. శ్రావణంలో ఆకాశంలో తేలియాడే మేఘాలు.. ఇలా, ఒక్కో సీజన్ మీ ఫొటోలకు ఏదో ఒక ప్రత్యేకతను తీసుకొస్తుంది. అందుకే, కాలానుగుణంగా ప్రకృతి ఎలా మారుతుందో గమనించండి. ఆయా తేడాలను చిత్రీకరించడానికి ఏడాది పొడవునా మీకు ఇష్టమైన ప్రదేశాలకు తిరిగి వెళ్లడం అలవాటు చేసుకోండి.లాంగ్ ఎక్స్‌పోజర్‌తో ప్రయోగాలు..నిర్దిష్టమైన ల్యాండ్‌స్కేప్ షాట్ల కోసం.. లాంగ్ ఎక్స్‌పోజర్‌తో ప్రయోగాలు చేయొచ్చు. కదిలే నీళ్లు, జలపాతాలు, మేఘాలను మరింత అద్భుతంగా చూపి ంచవచ్చు. ఐఫోన్, హువావే లాంటి కొన్ని స్మార్ట్‌ఫోన్లు బిల్ట్–ఇన్ లాంగ్ ఎక్స్‌పోజర్ మోడ్‌లను కలిగి ఉంటాయి. అవసరమైతే..(ఐఫోన్),(ఆండ్రాయిడ్) వంటి థర్డ్ పార్టీ యాప్స్‌ను కూడా వాడొచ్చు.మొబైల్ ఫొటోగ్రఫీ నేడు చాలా అభివృద్ధి చెందింది. అధునాతన సాంకేతికతతో, ప్రకృతి అద్భుతాలను చిత్రీకరించడానికి మీ ఫోన్ శక్తిమంతమైన సాధనంగా మారుతుంది. చిన్నచిన్న టెక్నిక్స్‌ను ఉపయో గించు కుంటూ.. అద్భుతమైన ల్యాండ్‌స్కేప్, ప్రకృతి ఫొటోలను సృష్టించండి. అధునాతన ఫీచర్లతో మీ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని ఫ్రేమ్స్‌లో బంధించండి. ఎడిటింగ్‌తోనూ సరికొత్త ప్రయోగాలు చేయండి. మీ కాలనీ పార్కులో వాకింగ్‌కు వెళ్లినా, అడవుల్లో ట్రెక్కింగ్ చేస్తున్నా.. అక్కడి ప్రకృతి అందాలను బంధించడానికి ఇప్పుడు మీ జేబులోని స్మార్ట్‌ఫోన్ చాలు. నేచర్, ఆశిస్తూ..

## యూఎస్ డాలర్ బలోపేతం.. భారత్ ఈక్విటీ మార్కెట్ల నుంచి రూ.44,396 కోట్ల ఉపసంహరణ..!

**హైదరాబాద్ :** దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ) ఈ నెలలో రూ.44,396 కోట్ల విలువైన షేర్లు విక్రయించారు. దేశీయంగా కార్పొరేట్ సంస్థల తృతీయ త్రైమాసిక ఆర్థిక ఫలితాలు బలహీనంగా ఉంటాయన్న అంచనాల మధ్య అమెరికా డాలర్, యూఎస్ బాండ్లు బలోపేతం కావడంతో విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులు ఉపసంహరిస్తున్నారు. గత నెలలో రూ.15,446 కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టారు. దేశీయ, అంతర్జాతీయ ఒడిదొడుకుల నేపథ్యంలో విదేశీ ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలహీన పడింది.మార్నింగ్‌స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ ఇండియా మేనేజర్ రీసెర్చ్–అసోసియేట్ డైరెక్టర్ హిమాన్షు శ్రీవాత్సవ స్పందిస్తూ 'ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనం కొనసాగుతున్నా కొద్దీ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులు ఉపసంహరిస్తూనే ఉంటారు. ఆర్థిక వృద్ధిరేటుపై అనిశ్చితి, బలహీన ఆర్థిక ఫలితాలు దీనికి దోహద పడతాయి' అని వ్యాఖ్యానించారు. ఈ నెల 17 వరకూ ఎఫ్‌పీఐలు రూ.44,396 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఈ నెల రెండో తేదీ మినహా ఎఫ్‌పీఐలు నిత్యం ఈక్విటీ మార్కెట్లలో షేర్లు విక్రయిస్తూనే ఉన్నారు.జియోజిత్ ఫైనాన్సియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్‌వెస్ట్‌మెంట్ స్ట్రాటర్జిస్ వీకే విజయకుమార్ మాట్లాడుతూ 'అమెరికా డాలర్ బలోపేతం కావడం, యూఎస్ బాండ్ల విలువ పెరగడం వల్ల ఎఫ్‌పీఐలు నిత్యం ఈక్విటీ మార్కెట్లలో వాటాలను విక్రయించడానికి కారణం. యూఎస్ డాలర్ ఇండెక్స్ 109 ఎగువన, పదేండ్ల గడువు గల యూఎస్ బాండ్ల విలువ 4.6 శాతం వృద్ధి చెందడం వల్లే భారత్ వంటి అత్యంత ఖర్చుతో కూడుకున్న మార్కెట్ నుంచి ఎఫ్‌పీఐలు వాటాలను




ఉపసంహరించడానికి కారణం' అని చెప్పారు. యూఎస్ బాండ్లు ఆకర్షణీయంగా ఉండటంతో డెట్ మార్కెట్ నుంచి కూడా ఎఫ్‌పీఐలు నిధులు ఉపసంహరిస్తున్నారు. డెట్ మార్కెట్లో సాధారణ పరిమితి రూ.6,176 కోట్ల నుంచి ఎఫ్‌పీఐలు రూ. 4,848 కోట్లు ఉపసంహరించారు.దేశీయంగా వినియోగం వృద్ధి చెందడంతోపాటు మౌలిక వసతుల ప్రాజెక్టులపై పెరుగుతున్న పెట్టుబడులు, జీడీపీ వృద్ధి, కార్పొరేట్ త్రైమాసిక ఆర్థిక ఫలితాల్లో వృద్ధి ఉంటే దేశీయ మార్కెట్లోకి ఎఫ్‌పీఐ పెట్టుబడులు వస్తాయని వాటర్ ఫీల్డ్ అడ్వైజర్స్ లిస్టెడ్ ఇన్వెస్ట్‌మెంట్స్ సీనియర్ డైరెక్టర్ విపుల్ భోవర్ అంచనా వేశారు. విదేశీ ఇన్వెస్టర్లు దేశీయ మార్కెట్లలో పెట్టుబడులపై ఆచితూచి స్పందించే వైఖరి అనుసరిస్తున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకూ కేవలం రూ.427 కోట్ల విదేశీ పెట్టుబడులు మాత్రమే వచ్చాయి. గతేడాది రూ.1.71లక్షల కోట్ల ఎఫ్‌పీఐ పెట్టుబడులు వచ్చాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఏ ముఖం పెట్టుకుని నీళ్లు వదిలారు



- కేసీఆర్, హరీశ్ రావులను విమర్శిస్తే సహించేది లేదు
- సీఎం రేవంత్ తెలంగాణ వ్యతిరేకి
- సుడా మాజీ చైర్మన్ రవీందర్ రెడ్డి,రైతు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి
- సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం

**సిద్దిపేట, జనవరి 19**

కాళేశ్వరం ప్రాజెక్టు వృథా అని తిట్టినోళ్లు ఇపుడు ఈ ముఖం పెట్టుకుని నీళ్లు వదిలారని సుడా మాజీ చైర్మన్ రవీందర్ రెడ్డి,రైతు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి లు అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం(లో పార్టీ నాయకులు అల్లం ఎల్లం, మండల పార్టీ అధ్యక్షులు ఎర్ర యాదయ్య, ఎద్దు యాదగిరి, మోహన్ రెడ్డి, హంస కేతన్, అల్లం కిషన్,అరవింద్ రెడ్డి లతో కలసి సుడా మాజీ చైర్మన్ రవీందర్ రెడ్డి,నాగిరెడ్డి లు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ ప్రాజెక్టు ద్వారా లక్ష ఎకరాలకు నీరు అందించడం జరుగుతుందని మంత్రి హెూదాలో కొండా సురేఖ ఒప్పు కోవడం సంతోషంగా ఉందన్నారు. కాళేశ్వరం కోసం రాత్రి పగలు కేసీఆర్. హరీశ్ రావు బాగా కష్టపడ్డారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందు ప్రాజెక్టుల మీద వాళ్ళు అనేక విమర్శలు చేశారని గుర్తు చేశారు. కాళేశ్వరం మీద చాలా అబద్ధాలు చెప్పారని, ఒక్క ఎకరాకు నీరు రాదని, కుంగి పోయిందని, కాళేశ్వరం దండుగ అని, కమీషన్ల కోసమే అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని అన్నారు. ఇప్పుడు నీరు వదిలడానికి పోటీ పడి ఫొటోలు దిగారని ఎద్దేవా చేశారు. కేసీఆర్, హరీశ్ రావు ల కృషి వల్ల ప్రాజెక్టులు పూర్తి అయ్యాయని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా భూమి సేకరణ చేశారని అన్నారు. వృథా ప్రాజెక్టుల నుంచి హైదరాబాద్ వాసులకు ఎలా నీరు తీసుక పోతారని ప్రశ్నించారు. ఏ ముఖం పెట్టుకుని వచ్చి నీరు విడుదల చేశారని, కేసీఆర్ హరీశ్ రావులను విమర్శిస్తే సహించమని హెచ్చరించారు. కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తారా అని నిలదీశారు. అసలైన రైతులకు భరోసా ఇవ్వలేని దుస్థితి లో కాంగ్రెస్ ఉందన్నారు. తెలంగాణ ప్రజల కోసం కొట్లాడి తెచ్చిన ఘనత మాదన్నారు. సీఎం రేవంత్ తెలంగాణ వ్యతిరేకి అని విమర్శించారు. ఉద్యమంలో తుపాకీ పట్టుకొని తిరిగి అదృష్టం కొద్దీ ఇప్పుడు సీఎం అయ్యారన్నారు.కక్ష్య సాధింపు చర్యలు మానుకోవాలని హితవు పలికారు. లేనిచో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## అధైర్యపడొద్దు అండగా ఉంటా

- మాజీ మంత్రి హరీశ్ రావు
- మాజీ ఎంపీపీ రామచంద్రం మృతదేహానికి నివాళి
- మెరుగు మహేశ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే

**సిద్దిపేట, జనవరి 19**



ఉద్యమ నాయకుణ్ణి కోల్పోవడం బాధగా ఉందని, మీ కుటుంబానికి తాను అన్ని విధాలా అండగా ఉంటానని, అధైర్యపడొద్దని మాజీ మంత్రి హరీశ్ రావు భరోసానిచ్చారు. చిన్నకోడూరు మండలం మైలారం గ్రామానికి



చెందిన పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ, ప్రస్తుత ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ నముండ్ల రాంచంద్రం అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఆయన మృత దేహానికి హరీశ్ రావు పార్టీ కండువా కప్పి, పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఉద్యమం లో తనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మంచి నాయకున్ని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలి యజేశారు. అనంతరం బీఅర్ఎస్ పార్టీ యువ నాయకుడు మేరు గు మహేష్ తండ్రి పార్టీ సీనియర్ నాయకుడు మేరుగు మల్లేశం ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇరు కుటుంబాలకు తాను అండగా ఉంటానని, పార్టీ కార్యకర్తలను కడుపులో పెట్టుకుని చూసుకుంటానని హామీనిచ్చారు.

## కాంగ్రెస్.. అబద్ధపు ప్రచారాలు మానుకోవాలి

- ఎన్నికల హామీలు అమలు చేయాలి
- రైతుల హామీలన్నీ కోతల్లేకుండా అందించాలి
- మాజీ ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు సోమిరెడ్డి, సారయ్య
- నంగునూరు లో విలేకరుల సమావేశం



**సిద్దిపేట, జనవరి 19**

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చెప్పినవన్నీ అబద్ధాలేనని తేలిపోయిందని, ఇకనైనా అబద్ధాలు మానుకొని ప్రజాపాలన అందించాలని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, ఏఎంసి మాజీ ఛైర్మన్లు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్యలు అన్నారు. కాళేశ్వరం కుంగిపోయిందని, కూలిపోయిందని కాంగ్రెస్ పెద్దలు, మంత్రులు అబద్ధపు ప్రచారాలు చేసి అదే కాళేశ్వరం ద్వారా నీటిని రంగనాయక సాగర్ లెఫ్ట్ మెన్ కెనాల్ ల్లోకి ఉమ్మడి మెదక్ జిల్లా ఇంఛార్జి మంత్రి కొండా సురేఖ నీటిని ఎలా విడదల చేశారో చెప్పాలని వారు ప్రశ్నించారు. నంగునూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసాగిస్తోందని విమర్శించారు. అబద్ధపు హామీల మీద గద్దెనెక్కి 13 నెలలు గడుస్తున్నా ఏ ఒక్క హామీలను సంపూర్ణంగా పూర్తి చేసింది లేదని వారు ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రూ.15 వేల రైతు భరోసా, రూ. 2 లక్షల సంపూర్ణ రైతు రుణమాఫీ, ప్రతి మహిళకు రూ.2500 హామీలను అమలు చేయకుండా పథకాలకు ఎగనామం పెట్టి రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ నట్టేట ముంచిందని మండిపడ్డారు. రైతు భరోసా కింద సంవత్సరానికి రూ.15 వేలు ఇస్తామని చెప్పి నేడు రూ.12 వేలు మాత్రమే ఇస్తామని ప్రకటించడం రైతులను మోసాగించడమే అవుతోందన్నారు. కాళేశ్వరం వృథా అని, దాని వల్ల ఫలితం ఏమి లేదని పిచ్చి ప్రేలాపనలు చేసిన కాంగ్రెస్ పెద్దలు, మంత్రులు వారి హయాంలోనే గత రెండు సంవత్సరాల నుండి నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఫలితం గానే సాగు నీరుతో గత వానకాలంలో రికార్డు స్థాయిలో పంట దిగుమతి వచ్చిందని చెప్పారు. హామీలను అమలు పరచి ప్రజల మన్ననలు చొరగొనాలి గానీ నిత్యం బీఆర్ఎస్ పార్టీ పైన కేసీఆర్, హరీశ్ రావుల పైన లేనిపోని అభాండాలు వేసి కాలం వెల్లదియ్యడం మానుకోవాలని సూచించారు. మరోసారి బీఆర్ఎస్ ను విమర్శిస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేముల వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, వేణు, యాదగిరి, రాంరెడ్డి, ఆజీజ్, రాము, రచ్చ సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ కు రక్షణ కల్పించాలి




- రామ్మూర్తి పై కేసు నమోదు చేయాలి
- ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కొలిమి మల్లేశం
- త్రీ టౌన్ లో ఫిర్యాదు

**సిద్దిపేట, జనవరి 19**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కు పోలీస్ రక్షణ కల్పించాలని జిల్లా కార్యదర్శి కొలిమి మల్లేశం కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగని రాళ్లతో కొట్టి చంపుతామని బెదిరిస్తున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రామ్మూర్తి పై కేసు నమోదు చేసి చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. మాదిగల ఆత్మస్థైర్యం దెబ్బతిసేలా మాట్లాడిన రామ్మూర్తిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కడుపు కనకయ్య, ముక్కర సంజీవ్, కనుకయ్య చిన్న, దాకాని యాదగిరి, దండు శ్రీనివాస్, బొల్లం శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులందిస్తాం
- కలెక్టర్ మనుచౌదరి

**సిద్దిపేట, జనవరి 19**



జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందని, ప్రజల ఆకాంక్షలు, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ మనుచౌదరి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడుకి రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో ఇప్పటికే ఉన్న కార్డులు ఎప్పటి లాగే కొనసాగుతాయని, కులగణన ఆధారంగా రూపొందించిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలనకు పంపారని, నిర్ణీత ధృవీకరణ తర్వాత, అర్హులైన సభ్యులందరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేయబడతాయన్నారు. మీ సేవలో రేషన్ కార్డులో సభ్యులు చేర్పుల కోసం దీర్ఘకాలంగా పెండింగ్ లో 34,323 దరఖాస్తులు ఉన్నాయని చెప్పారు. కొత్త రేషన్ కోసం గ్రామ సభా, వార్డు సభ సమావేశాల్లో ఈ నెల 21 నుంచి 24 వరకు తాజా దరఖాస్తులను సమర్పించవచ్చున్నారు. కుటుంబ యజమాని, కుటుంబ సభ్యుల పేర్లు, ఆధార్ నంబర్లు, కులం, మొబైల్ నంబర్, చిరునామా అందించాలని సూచించారు. అర్హులైన వ్యక్తులందరికీ రేషన్ కార్డులను అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వార్డు సభల తర్వాత ఎవరైనా మిగిలిపోయినచో ప్రజాపాలన సేవ కేంద్రాలలో దరఖాస్తులను సమర్పించవచ్చని, రేషన్ కార్డుల జారీ నిరంతరం సాగే ప్రక్రియ అని కలెక్టర్ తెలిపారు.



## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

- కలెక్టర్ మనుచౌదరి

**సిద్దిపేట, జనవరి 19**

అధికారులు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమాల సర్వే నిర్వహణలో ఉన్నందున ఈ నెల 20న సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ మనుచౌదరి తెలిపారు. ప్రజలు ఎవరూ కలెక్టరేట్ కు రావద్దని ఆయన కోరారు.

# పురుషుల ఖో ఖో టైటిల్ కూడా మనదే.. సరికొత్త రికార్డ్




భారత పురుషుల జట్టు నేపాల్‌ను ఓడించి తొలిసారిగా ఖో ఖో ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ఫైనల్లో మొదటి నుంచే నేపాల్ పై భారత్ ఆధిక్యాన్ని కొనసాగించింది. మ్యాచ్ పూర్తి వివరాలను ఇక్కడ చూద్దాం.భారత పురుషల జట్టు ఫైనల్‌లో నేపాల్ ఓడించి ఖో ఖో ప్రపంచ కప్‌ను కైవసం చేసుకుని సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ టైటిల్ మ్యాచ్‌లో భారత్ 54-36 తేడాతో నేపాల్‌ను ఓడించింది. అయితే పురుషుల జట్టు కంటే ముందు, భారత మహిళల జట్టు కూడా నేపాల్ మహిళలను ఓడించి టైటిల్ గెలుచుకుంది. రెండు జట్లు కూడా ఒకేసారి గెల్చుకోవడం విశేషం. ఢిల్లీలోప్రారంభం నుంచి నేపాల్‌పై భారత్ ఒత్తిడిని కొనసాగించింది. ఆ క్రమంలో తొలి ఆధిక్యం సాధించిన తర్వాత, భారత ఆటగాళ్ళు అద్భుతమైన ప్రదర్శన కనబరిచి విజయం సాధించారు. 2025 ఖో-ఖో ప్రపంచ కప్ పురుషుల ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో గొప్ప ఆరంభాన్ని సాధించింది. ఆ క్రమంలో మొదటి మలుపులో 26 పాయింట్లు సాధించారు. నేపాల్ జట్టుకు కనీసం ఖాతా తెరవడానికి కూడా అవకాశం ఇవ్వలేదు. రెండో మలుపులో, నేపాల్ స్వల్పంగా పుంజుకుని మొత్తం 18 పాయింట్లు సాధించింది, కానీ భారత జట్టు 8 పాయింట్ల ఆధిక్యాన్ని కొనసాగించగలిగింది. మూడో మలుపులో భారత పురుషల ఖో-ఖో జట్టు అద్భుతమైన పునరాగమనం చేసి 50 పాయింట్లను దాటింది. దీంతో నేపాల్ టైటిల్ పోరుకు చాలా దూరమైంది. నాల్గో మలుపులో టీం ఇండియా..నేపాల్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత పురుషల ఖో-ఖో జట్టు మొదటి మూడు మలుపుల్లో ఆధిక్యాన్ని కొనసాగించగా, నాల్గో మలుపులో కూడా మనోళ్లు అదరగొట్టారు. దీంతో టీం ఇండియా 54-36 తేడాతో మ్యాచ్‌ను గెలుచుకుంది. ఈ ప్రపంచ కప్‌లో భారత పురుషల ఖో-ఖో జట్టు రెండోసారి నేపాల్ జట్టును ఓడించింది. ఇందులో ఇద్దరూ గతంలో ఒక గ్రూప్ మ్యాచ్‌లో తలపడ్డారు. పురుషల ఖో-ఖో ప్రపంచ కప్ మొదటి ఎడిషన్‌లో మొత్తం 20 జట్లు పాల్గొన్నాయి.రెండు జట్ల విక్టరీ..భారత మహిళల జట్టు తర్వాత, భారత పురుషల జట్టు కూడా తొలి ఖో-ఖో ప్రపంచ కప్ ఫైనల్‌లో పొరుగున ఉన్న నేపాల్‌ను ఓడించి చరిత్ర సృష్టించింది. కఠినమైన మ్యాచ్‌లో నేపాల్‌ను ఓడించి భారత్ ప్రపంచ కప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. దీనికి ముందు భారత మహిళల జట్టు నేపాల్‌ను 78-40 తేడాతో ఓడించి ప్రపంచ ఛాంపియన్ టైటిల్‌ను గెలుచుకుంది. ఆతిథ్య భారత జట్టు రెండు మ్యాచుల్లో కూడా గెలుపొందడంతో క్రీడాభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో అనేక మంది సోషల్ మీడియా వేదికగా విషెస్ తెలియజేస్తున్నారు.

# నేపాల్‌ను మట్టి కరించిన భారత్.. ఖో ఖో మహిళల ప్రపంచ కప్ టైటిల్ కైవసం..



మొట్టమొదటి ఖో ఖో ప్రపంచ కప్‌లో పురుషుల, మహిళల విభాగాల మ్యాచ్‌లు ఒకేసారి జరిగాయి. ఈ క్రమంలో యాదృచ్ఛికంగా భారత్, నేపాల్ జట్లు రెండింటిలోనూ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఈ క్రమంలో ముందుగా మహిళల విభాగంలో జరిగిన ఫైనల్లో భారత్ విజయం సాధించింది.భారతదేశం తొలి ఖో ఖో ప్రపంచ ఛాంపియన్ జట్టుగాఅవతరించింది. ఆదివారం (జనవరి 19న) న్యూఢిల్లీలో జరిగిన ఫైనల్‌లో భారత మహిళల జట్టు నేపాల్‌ను 38 పాయింట్ల భారీ తేడాతో ఓడించి టైటిల్‌ను గెలుచుకుంది. టోర్నీ తొలి మ్యాచ్ నుంచి ఆధిపత్యంతో ప్రతి మ్యాచ్‌ను గెలుస్తూ వచ్చిన భారత మహిళల జట్టు, ఫైనల్‌లోనూ అదే శైలిని కొనసాగించింది. ఈ క్రమంలో 78-40 స్కోరుతో నేపాల్‌ను ఓడించి ఛాంపియన్‌షిప్ టైటిల్ గెలుచుకుంది.ప్రారంభం నుంచే భారత్ ఆధిపత్యంఈ మ్యాచ్ భారత జట్టుకు కఠినంగా పరిగణించబడింది. ఎందుకంటే నేపాల్ కూడా బలమైన ఖో-ఖో జట్టు. కానీ భారత మహిళలు మొదటి మలుపు నుంచే తమ ఆధిపత్యాన్ని కొనసాగించారు. భారత జట్టు టర్న్-1లో దాడి చేసి, నేపాలీ ఆటగాళ్లు డిఫెన్స్‌లో చేసిన తప్పిదాలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని, 34-0తో భారీ ఆధిక్యంతో మ్యాచ్‌ను ప్రారంభించింది. రెండో మలుపులో నేపాల్ దాడి చేయడానికి వంతు రాగా, జట్టు తన ఖాతాను తెరిచింది. కానీ భారత డిఫెండర్లు దానిని సులభంగా పాయింట్లు సాధించనివ్వలేదు. ఆ విధంగా, రెండో మలుపు తర్వాత స్కోరు 35-24గా ఉంది. చివరకు ఇలా..ఇక మూడో మలుపులో భారత్ మళ్ళీ దాడి చేయడానికి వంతు వచ్చింది. కానీ ఈసారి టీం ఇండియా నిర్ణయాత్మక స్థానానికి ఆధిక్యంలోకి వెళ్ళింది. ఈసారి ఆరంభం కాస్త నెమ్మదిగా ఉన్నప్పటికీ, హాఫ్ టైం తర్వాత, భారత ఆటగాళు దాడి వేగాన్ని పెంచడంతో స్కోరు నేరుగా 73-24కి చేరుకుంది. ఇక్కడి నుంచి నేపాల్ తిరిగి రావడం దాదాపు అసాధ్యం అయింది. చివరికి కూడా ఇదే జరిగింది. దీంతో నేపాల్ జట్టు టర్న్-4లో ఎక్కువ పాయింట్లు సాధించలేకపోయింది. దీంతో భారతదేశం 78-40 స్కోరుతో మ్యాచ్ గెలిచింది.గత మ్యాచుల్లో కూడా..తొలి ఖో-ఖో ప్రపంచ కప్ జనవరి 13న న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభమైంది. దీని తొలి మ్యాచ్‌లోనే భారత మహిళల జట్టు 176 పాయింట్లు సాధించి దక్షిణాఫ్రికాపై పెద్ద విజయాన్ని నమోదు చేసింది. ఈ విజయంతో టీం ఇండియా తన ఉద్దేశాలను మరోసారి స్పష్టం చేసింది. ఆ క్రమంలో ప్రతి జట్టును చిత్తు చేయడమే ఈ ఉద్దేశమని స్పష్టం చేసింది. దీంతో ఆదివారం జరిగిన ఫైనల్లో భారత జట్టు తన ఉద్దేశాలను నిజం చేసుకుని టైటిల్‌ను గెలుచుకుంది. దీంతో అనేక మంది సోషల్ మీడియా వేదికగా విషెస్ తెలియజేస్తున్నారు.

# ధోని, కోహ్లీ చేయలేదు.. 17 ఏళ్ల తర్వాత రోహిత్ సై



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మళ్లీ బ్యాట్ పట్టుకున్నాడు. కాళ్లకు ప్యాడ్స్ కట్టుకున్నాడు. హెల్మెట్ నెత్తిన పెట్టుకొని అందులోని నుంచి బౌలర్లను ఉరిమి చూస్తున్నాడు. చేతికి గ్లౌజ్ వేసుకొని బ్యాట్‌ను ఝుళిపిస్తున్నాడు. డిఫెన్స్‌ను మెరుగుపర్చుకుంటూనే.. తనదైన స్ట్రోక్‌ప్లేతో ఆకట్టుకుంటున్నాడు. బౌలింగ్‌కు దిగిన ప్రతి బౌలర్‌ను బాదిపారేస్తున్నాడు. ముంబై జట్టు ప్రాక్టీస్ సెషన్స్‌లో ఇదే హైలైట్‌గా మారింది. ఆ టీమ్ తరఫున బరిలోకి దిగేందుకు రెడీ అవుతున్నాడు హిట్‌మ్యాన్. 17 ఏళ్లలో దిగ్గజ సారథి మహేంద్ర సింగ్ ధోని, కింగ్ విరాట్ కోహ్లీ చేయని పని రోహిత్ చేస్తున్నాడు. అదేంటో ఇప్పుడు చూద్దాం..అడుగు దూరంలో..!రంజీ క్రికెట్ ఆడేందుకు సిద్ధమవుతున్నాడు రోహిత్ శర్మ. ముంబై జట్టు ట్రెయినింగ్ సెషన్‌లో జాయిన్ అయిన హిట్‌మ్యాన్ తీవ్రంగా చెమటోడ్చుతున్నాడు. అసలే ఫామ్ కోల్పోయి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సిరీస్‌ల్లో దారుణ ప్రదర్శనలతో తీవ్ర విమర్శలపాలయ్యాడు. దీనికి తోడు రిటైర్మెంట్, కొత్త కెప్టెన్ అంటూ టీమిండియా గురించి, అలాగే రోహిత్ కెరీర్‌పై అనేక రూమర్స్ పుట్టుకొస్తున్నాయి. వీటన్నింటికీ ఒక్క పెర్ఫార్మెన్స్‌తో సాలిడ్ ఆన్సర్ ఇవ్వాలని అతడు డిసైడ్ అయ్యాడు. రంజీల్లో అదరగొట్టి తన బ్యాట్ పవర్ తగ్గలేదని ప్రూవ్ చేసే పనిలో పడ్డాడు. ఇదే క్రమంలో అరుదైన ఘనతకు అడుగు దూరంలో నిలిచాడు. 17 ఏళ్ల తర్వాత రంజీ మ్యాచ్ ఆడనున్న టీమిండియా కెప్టెన్‌గా రోహిత్ నిలవనున్నాడు.

బీసీసీఐ నిబంధన!జమ్మూ కశ్మీర్‌తో మ్యాచ్‌కు రెడీ అవుతున్నాడు రోహిత్. ఈ మ్యాచ్‌తో దశాబ్దంన్నర తర్వాత రంజీ క్రికెట్ ఆడిన భారత సారథిగా అతడు నిలవనున్నాడు. లెజెండ్ ధోని, మాజీ కెప్టెన్ కోహ్లీ గత 17 ఏళ్లలో రంజీల్లో ఆడలేదు. మూడు ఫార్మాట్లలో ఆడుతూ బిజీగా ఉండటం, ఐపీఎల్‌లోనూ ఆడాల్సి రావడం, మధ్యలో రెస్ట్ తీసుకోవడం.. తదితర కారణాల వల్ల వాళ్లిద్దరూ దేశవాళీలకు దూరమయ్యారు. అయితే బ్యాటర్ల ఫెయిల్యూర్, టీమ్ వైఫల్యాలను దృష్టిలో పెట్టుకొని అందుబాటులో ఉన్న ప్రతి ప్లేయర్ డొమెస్టిక్ క్రికెట్ ఆడాల్సిందేనంటూ ఇటీవల కఠినమైన నిబంధన తీసుకొచ్చింది బీసీసీఐ. దీంతో హిట్‌మ్యాన్ రంజీ బరిలో దిగేందుకు సన్నద్ధమవుతున్నాడు.

# డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ మను భాకర్ ఇంట్లో తీవ్ర విషాదం




డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్, ఖేల్‌రత్న అవార్డు గ్రహీత మను భాకర్ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది. తన జీవితంలో ఎంతో ముఖ్యమైన ఇద్దరు వ్యక్తులను ఆమె కోల్పోయింది. రోడ్డు ప్రమాదంలో భాకర్ అమ్మమ్మ, మేనమామ చనిపోయారు. హరియాణాలోని మహేంద్రగఢ్‌కు దగ్గర్లో వాళ్లు ప్రయాణిస్తున్న స్కూటీ ప్రమాదానికి గురైంది. ఆ స్కూటీని ఓ కారు ఢీకొట్టిందని పోలీసులు వెల్లడించారు. ఈ యాక్సిడెంట్‌లో భాకర్ అమ్మమ్మ, మేనమామ అక్కడికక్కడే మరణించారని తెలిపారు. ఈ వార్త తెలిసిన క్రీడాభిమానులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఈ దుఃఖ సమయంలో భాకర్‌కు మనోధైర్యం చేకూరాలని అంటున్నారు. ఈ కష్టకాలం నుంచి ఆమె త్వరలోనే బయటపడాలని కోరుకుం టున్నారు.సంబురాలు ముగిసేలోపే..మన దేశంలో క్రీడల్లో అత్యున్నత అవార్డుగా భావించే మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాన్ని ఇటీవలే గెలుచుకుంది మను భాకర్. ఈ అవార్డును అందుకున్న సంతోషంలో ఉన్న సమయంలోనే అమ్మమ్మ, మేనమామను యాక్సిడెంట్‌లో కోల్పోవడం చెప్పాలి.

# చాంపియన్స్ సైన్యమిదే

**ముంబై:** పాకిస్థాన్, దుబాయ్ వేదికలుగా ఫిబ్రవరి 19 నుంచి జరిగే ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనే భారత వన్డే జట్టును ప్రకటించారు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ 15 మందితో కూడిన జట్టును శనివారం వెల్లడించింది. విలేకరుల సమావేశంలో అగార్కర్‌తో పాటు కెప్టెన్ రోహిత్ పాల్గొన్నాడు. ఈ జాబితాలో మార్పుచేర్పులకు వచ్చే నెల 13 వరకు గడువుంటుంది. మరోవైపు ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌కు సైతం ఇదే జట్టు కొనసాగనుంది. ఇక రోహిత్ నేతృత్వంలోని ఈ టీమ్‌లో ఊహించినట్టుగానే వెటరన్ పేసర్ మహ్మద్ షమికి చోటు దక్కింది. అలాగే దేశవాళీల్లో ఫామ్ చాటుకున్న మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ ఏడాది తర్వాత జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఓవరాల్‌గా జట్టులో ఐదుగురు స్పెషలిస్ట్ బ్యాటర్లు, ఇద్దరు కీపర్లు, నలుగురు ఆల్‌రౌండర్లు, నలుగురు బౌలర్లు ఉన్నారు.బుమ్రాకు ఐదు వారాల విశ్రాంతి: ఆస్ట్రేలియా టూర్‌లో గాయపడిన స్టార్ పేసర్ బుమ్రాను కూడా జట్టులోకి తీసుకున్నారు. అతనికి ఐదు వారాల పాటు విశ్రాంతి అవసరమని, ఫిబ్రవరి మొదటి వారానికల్లా కోలుకోగలడని బోర్డు ఆశిస్తోంది. అయితే ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లకు తను సందేహమే కాబట్టి పేసర్ హర్షిత్ రాణాను బ్యాకప్ పేసర్‌గా తీసుకున్నారు.జైస్వాల్‌కు చాన్స్: యశస్వీ జైస్వాల్ తొలిసారిగా భారత వన్డే జట్టులోకి వచ్చాడు. ఇప్పటిదాకా 23 టీ20, 19 టెస్టులు ఆడినా 50 ఓవర్ల మ్యాచ్ ఆడలేదు. అయితే రెండు ఫార్మాట్లలో అతడి భీకర ఫామ్‌ను పరిగణనలోకి తీసుకుని జట్టు రిజర్వ్ ఓపెనర్‌గా ఎంపిక చేశారు.



ఇక వికెట్ కీపర్లుగా పంత్, రాహుల్ వ్యవహరించనున్నారు. అలాగే విజయ్ హజారే ట్రోఫీలో ఏడు మ్యాచ్‌ల్లో ఐదు శత కాలు, 779 రన్స్‌తో అదరగొట్టిన కరుణ్ నాయర్‌ను సెలెక్టర్లు పట్టించుకోలేదు.పేస్ ఆల్ రౌం డర్ ఒక్కడే..: హార్దిక్, జడేజా, అక్షర్, సుందర్‌ల రూపంలో నలుగురు ఆల్‌రౌండర్లున్నారు. అ యితే వీరిలో పేస్ ఆల్‌రౌండర్ హార్దిక్ ఒక్కడే. ఒకవేళ తను గాయపడితే బ్యాకప్ ప్లేయర్ లే డు. తెలుగు క్రికెటర్ నితీశ్ కుమార్‌కు చాన్స్ ఇచ్చిఉంటే బావుండేదన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

## ఓ ఇంటివాడైన నీరజ్ చోప్రా.. సోషల్ మీడియాలో ఫొటో షేర్ చేసిన ఒలంపియన్ మెడలిస్ట్..!



భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా ఓ ఇంటివాడయ్యాడు. ఒలింపియన్ మెడలిస్ట్ ఆదివారం రహస్యంగా ఆదివారం పెళ్లి చేసుకున్నాడు. ఈ విషయాన్ని నీరజ్ చోప్రా సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నానని.. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారికి కృతజ్ఞతలు తెలిపాడు. పెళ్లి ఫొటోను సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశాడు. దాంతో అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. అయితే, వధువు పేరు హిమానీగా తెలుస్తున్నది. పూర్తి వివరాలు తెలియరాలేదు.

## దేశవాళీ క్రికెట్ ఆడడంలో ప్రయోజనం ఉందా..? కరుణ్ నాయర్‌ను ఎంపిక చేయకపోవడంపై బజ్జీ ఆగ్రహం..!



మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ టీమిండియా సెలక్షన్ కమిటీపై మండిపడ్డాడు. చాంపియన్స్ ట్రోఫీ కరుణ్ నాయర్ ఎంపిక చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. విజయ్ హజారే ట్రోఫీలో కరుణ్ నాయర్ 700 కంటే ఎక్కువ పరుగులే చేశాడు. ఇందులో ఐదు సెంచరీలు ఉన్నాయి. ఫామ్, ప్రదర్శన ఆధారంగా ఆటగాళ్లను ఎంపిక చేయనప్పుడు దేశవాళీ క్రికెట్ ఆడడంలో ఏదైనా ప్రయోజనం ఉందా? అంటూ ట్విట్టర్ వేదికగా ప్రశ్నించాడు. కరుణ్ నాయర్ విజయ్ హజారే ట్రోఫీ చరిత్రలో ఒక సీజన్‌లో ఐదు సెంచరీలు బాదిన రెండో బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. దాదాపు 400 సగటుతో 779 పరుగులు చేశాడు. లిస్ట్-ఏలో టోర్నమెంట్‌లో ఎనిమిది.. అంతకంటే ఎక్కువ మ్యాచులు ఆడిన ఏ బ్యాట్స్‌మన్‌కైనా ఇదే అత్యుత్తమం.ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత వన్డే జట్టులో మార్పు చేసే కరుణ్ నాయర్‌కు అవకాశం ఉంది. చాంపియన్స్ ట్రోఫీకి రోహిత్ శర్మ కెప్టెన్‌గా, శుభ్‌మాన్ గిల్ వైస్ కెప్టెన్‌గా కొనసాగనున్నాడు. అయితే, ప్రస్తుతం రిజర్వ్ ఆటగాళ్ల గురించి టీమ్ మేనేజ్‌మెంట్ ఆలోచించడం లేదని తెలుస్తున్నది. టీమిండియా గురించి మాట్లాడితే ఈ సారి చాంపియన్స్ ట్రోఫీలో యువ ఆటగాడు యశస్వి జైస్వాల్‌కు అవకాశం దక్కింది. దాదాపు 14 నెలల విరామం తర్వాత మహ్మద్ షమీ తిరిగి వన్డే జట్టులోకి చేరాడు. ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌ను సెలక్షన్ కమిటీ పక్కన పెట్టింది. జట్టులో నలుగురు ఆల్‌రౌండర్లకు చోటు కల్పించింది.ఇదిలా ఉండగా మాజీ ఫాస్ట్ బౌలర్ ఇర్ఫాన్ పఠాన్ సైతం చాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక చేసిన జట్టుపై తన అభిప్రాయాన్ని వెల్లడించారు.సంజు శాంసన్ కెరియర్ నాశనం చేస్తున్నారన్న శశిథరూర్..! ఎంపిక కాకపోవడానికి కారణాలేంటో చెప్పిన కేసీఏ చైర్మన్..!జట్టులో గాయపడిన ఆటగాళ్లు ఉన్నారని తెలిసిన సమయంలో జట్టులో మరో ఫాస్ట్ బౌలర్‌ను తీసుకోవచ్చని చెప్పాడు. శుభ్‌మాన్ గిల్ కెప్టెన్సీకి సరైన మార్గంలోనే ఉన్నాడని.. వన్డేల్లో అద్భుతంగా రాణిస్తున్నాడని తెలిపాడు. సిరాజ్‌ను తీసుకోకపోవడానికి కారణం పనిభారం కావచ్చొని చెప్పాడు. అయితే, వన్డేల్లో సిరాజ్ గణాంకాలు బాగున్నాయని గుర్తు చేశాడు. సంజు శాంసన్ విషయంలో నిరాశకు గురైనట్లు తెలిపాడు. సెలెక్టర్లు నితీశ్‌కుమార్ రెడ్డిని సైతం పరిగణలోకి తీసుకోవాల్సిందని పేర్కొన్నారు. మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా సైతం స్పందించాడు. జట్టు బౌలింగ్ విభాగం బలహీనంగా ఉందని పేర్కొన్నారు. ముగ్గురు ఫాస్ట్ బౌలర్లను మాత్రమే ఎంపిక చేశారని.. వారిలో ఇద్దరు ఫిట్‌నెస్ సమస్యలు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. దుబాయి వేదికగా జరిగే టోర్నీకి తానయితే స్పిన్ ఆల్‌రౌండర్‌కు బదులుగా సిరాజ్‌ను తీసుకునేవాడినని చెప్పారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ధనుష్‌తో ఆ సినిమా నేను తీయలేదు : గౌతమ్ వాసుదేవ్ మీనన్

తమిళ అగ్ర దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ మళ్లీ మెగాఫోన్ పట్టిన విషయం తెలిసిందే. గత కొన్ని సంవత్సరాలుగా మెగాఫోన్ వదిలేసి నటుడిగా రాణిస్తున్న ఈ దర్శకుడు తాజాగా మమ్మూట్టి 'డొమినిక్ అండ్ లేడీస్ పర్స్' అనే మలయాళ సినిమా తెరకెక్కిస్తున్నాడు. మమ్ముట్టి ఇందులో డొమినిక్ అనే డిటెక్టివ్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం జనవరి 23 ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడటంతో వరుస ప్రమోషన్స్‌లో పాల్గోంటున్నాడు గౌతమ్ మీనన్.అయితే ఈ ప్రమోషన్స్‌లో భాగంగా.. మీడియా గౌతమ్‌ని ధనుష్ మూవీ గురించి ప్రస్తవించగా.. ఆ సినిమా నేను




తీయలేదని దాని గురించి అడగకండి అని తెలిపాడు. గౌతమ్ మీనన్ దర్శకత్వంలో ధనుష్ హీరోగా నటించిన చిత్రం 'ఎనై నోకి పాయుమ్ తోట' (తెలుగులో తూటా). యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం 2016లోనే షూటింగ్ కంప్లీట్ చేసుకోగా అనుకొని కారణాల వలన విడుదల కాలేదు. అయితే నిర్మాతలు ఈ చిత్రాన్ని మళ్లీ 2019లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాగా.. డిజాస్టర్ అందుకుంది. ఈ సినిమాను ధనుష్ కూడా డైరెక్ట్ చేసినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. దీంతో ఈ ప్రాజెక్ట్ నుంచి గౌతమ్ తప్పుకున్నట్లు టాక్ నడిచింది.అయితే ఈ సినిమాకు సంబంధించి గౌతమ్ మాట్లాడుతూ.. మీరు ఏ సినిమా గురించి అడుగుతున్నారో నాకు అర్థం కావాట్లేదు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న 'సంక్రాంతికి వస్తున్నాం' టీమ్




'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో ఈ పండుగకు సూపర్ హిట్‌ను అందుకున్నాడు నిర్మాత దిల్ రాజు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో వెంకటేశ్ హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కించిన చిత్రమిది. మీనాక్షి చౌదరి , ఐశ్వర్యా రాజేశ్ కథానాయికలుగా నటించారు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ అందుకోవడమే కాకుండా హౌస్ ఫుల్ బోర్డ్‌తో నడుస్తుంది. మహిళా ప్రేక్షకులు అధిక సంఖ్యలో థియేటర్లకు వెళ్లి ఈ సినిమాను చూసి ఎంజాయ్ చేస్తున్నారు.అయితే

ఈ చిత్రం ఇంతటి ఘన విజయం సాధించిన సందర్భంగా చిత్రబృందం తిరుమల శ్రీవారి దర్శించుకుంది. ఆదివారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో నిర్మాత దిల్ రాజు పాటు అతడి భార్య అనిత..

శిరీష్, దర్శకుడు అనిల్ రావిపూడి, హీరోయిన్లు ఐశ్వర్యా రాజేశ్, మీనాక్షి చౌదరి తదితరులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వీరికి ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనం అనంతరం బయటకి రాగా.. అభిమానులు వీరితో ఫోటోలు దిగేందుకు ఆసక్తి చూపారు.

# వై.ఎస్ వివేకానంద రెడ్డి మర్డర్‌పై మూవీ.. 'హత్య' ట్రైలర్ చూశారా.!

దివంగత నాయకుడు, మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి మర్డర్‌కి సంబంధించి ఓ చిత్రం రాబోతుంది. ఇప్పటికే వైఎస్ వివేకానంద రెడ్డిజీవిత కథ ఆధారంగా వివేకం అనే వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన హత్యకు సంబంధించి వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కిస్తున్నారు మేకర్స్. హత్య అంటూ రాబోతున్న ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. వైఎస్ వివేకా రాజకీయ, కుటుంబ నేపథ్యం, ఆయన హత్యకు ముందు వెనుక జరిగిన పరిణామాలతో ఈ చిత్రం తెరకెక్కినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. కాగా ఈ సినిమాను జనవరి 24న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.
శ్రీవిద్య బసవ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాను ఎస్ ప్రశాంత్ రెడ్డి నిర్మిస్తున్నాడు. ధన్య బాలకృష్ణ రవి వర్మ, పూజా రామచంద్రన్, బిందు చంద్రమౌళి, శ్రీకాంత్ అయ్యంగార్, రఘునాథ్ రాజు, శివాజీ రాజా తదితరులు ఈ సినిమాలో




# సైఫ్ అలీఖాన్‌పై దాడి.. నిందితుడికి 5 రోజుల పోలీస్ కస్టడీ

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి చేసిన నిందితుడిని పోలీసులు పట్టుకున్న విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రధాన నిందితుడైన మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్ శనివారం అర్ధరాత్రి 2.50గంటలకు థానేలోని హిరానంది ప్రాంతంలో అరెస్టు చేశారు. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన ఇతడు విజయ్ దాస్‌గా పేరు మార్చుకొని థానే ప్రాంతంలోనే నివాసం ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు.
అయితే షెహజాద్‌ను అరెస్ట్ చేసిన అనంతరం బాంద్రాలోని న్యాయస్థానం ఎదుట హాజరుపర్చారు పోలీసులు. ఈ కేసును ఆదివారం విచారించిన న్యాయస్థానం నిందితుడికి 5 రోజులపాటు పోలీసుల




కస్టడీకి అనుమతించింది. దీంతో అతడికి బాంద్రా పోలీస్ స్టేషన్‌కి తరలించారు పోలీసులు.అయితే ఈ కేసుపై నిందితుడి తరపున న్యాయవాదులు మాట్లాడుతూ.. నిందితుడికి 5 రోజుల కస్టడీ విధించినట్లు వెల్లడించారు. అలాగే ఈ కేసుపై పోలీసులు విచారణ సరిగ్గా చేయలేదని ఆరోపించారు. మహ్మద్ షరీఫుల్ బంగ్లాదేశ్‌కి చెందిన వాడు అనడానికి పోలీసుల దగ్గర సరైన ఆధారాలు లేవని.. అతడు ఆరు నెలల క్రితం బంగ్లా నుంచి పారిపోయి ఇండియా వచ్చాడు అంటున్నారు ఈ వార్తల్లో కూడా నిజం లేదని న్యాయవాదులు తెలిపారు.

## ఈ క్యూట్ గర్ల్.. ఇప్పుడు గ్లామర్ క్వీన్

ఆ పాప ఇప్పుడు స్టార్ హీరోయిన్ తమిళ్, మలయాళం, తెలుగు చిత్రాలలో వైవిధ్యభరితమైన కథలతో గొప్ప నటిగా పేరు తెచ్చుకుంటుంది. అలాగే ఈ బ్యూటీ తాత, తండ్రి, అత్త తెలుగు ఇండస్ట్రీలో ఒక వెలుగు వెలిగారు. ఇంకా ఆ హీరోయిన్ ఎవరో గుర్తుపట్టలేదా ఆ హీరోయిన్ ఎవరంటే..1995లో రిలీజైన నట కిరీటి రాజేంద్ర ప్రసాద్ 'రాంబంటు' సినిమా అంటే చాలామందికి ఇష్టం. ఇప్పటికి ఈ సినిమా టీవీల్లో వచ్చిందంటే ప్రేక్షకులు కన్నార్పకుండా చూస్తుంటారు. ఈ సినిమాలో రాజేంద్రప్రసాద్ యాక్టింగ్ కు వీరాభిమానులు ఉన్నారు. ఇక ముళ్ళపూడి వెంకటరమణ రాసిన ఈ కథను బాపు అద్భుతంగా తెరకెక్కించాడు. ఈ సినిమాకి కీరవాణి సంగీతం కూడా హైలెట్ గా నిలిచింది. హీరోయిన్ గా ఈశ్వరి రావు, దొరగారి పాత్రలో కైకాల సత్యనారాయణ, ఇతర పాత్రల్లో కోట శ్రీనివాస్ రావు, ఏవీఎస్, బ్రహ్మానందం, రాజీవ్ కనకాల తదితరులు నటించిన విషయం తెలిసిందే. అయితే ఈ మూవీలో తాజాగా ట్రెండింగ్ లో ఉన్న బ్లాక్ బస్టర్ హీరోయిన్ ఒకరు నటించారు. ఆమె ఎవరో మీకు తెలుసా..సినిమా టికెట్లుఈ సినిమాలో పాటలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఏమో గుర్రం ఎగరావచ్చు అనే పాటలో రాజేంద్రప్రసాద్, ఈశ్వరిల మధ్యలో ఉన్న కెమిస్ట్రీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే ఈ పాట మధ్యలో ఓ చిన్నది వచ్చి తెగ సందడి చేస్తుంది. ఆ చిన్నది రాజేంద్రప్రసాద్ ని అందులో ముందు కూడా పెట్టుకుంటుంది. ఆ సీన్ చేయడానికి ఆమె 15 టేక్స్ తీసుకుందంట. ఇదంతా ఇప్పుడు ఎందుకంటే ఆ పాప ఇప్పుడు స్టార్ హీరోయిన్ తమిళ్, మలయాళం, తెలుగు చిత్రాలలో వైవిధ్యభరితమైన కథలతో గొప్ప నటిగా పేరు తెచ్చుకుంటుంది. అలాగే ఈ బ్యూటీ తాత, తండ్రి, అత్త తెలుగు ఇండస్ట్రీలో ఒక వెలుగు వెలిగారు. ఇంకా ఆ హీరోయిన్ ఎవరో గుర్తుపట్టలేదా
ఆ హీరోయిన్ ఎవరంటే..ఈ సంక్రాంతికి విన్నర్ గా నిలిచినా 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో భాగ్యం పాత్రలో అదరగొట్టిన 'ఐశ్వర్య రాజేష్' అండి. ఐశ్వర్య తండ్రి రాజేష్.. తెలుగువాడే ఆయన ప్రముఖ దర్శకుడు జంధ్యాల పర్ఫామెన్స్ ఇచ్చాడు. జంధ్యాల తెరకెక్కించిన రెండు జళ్ల సీత, ఆనంద భైరవి సినిమాల్లో హీరోగా నటించాడు.



## 'గేమ్ ఛేంజర్' డిజాస్టర్ అన్న ఊర్వశి రౌతేలా..




బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా మళ్లీ తన నోటికి పని చెప్పింది. ఇప్పటికే క్రికెటర్ రిషబ్ పంత్ పాటు సైఫ్ అలీఖాన్ పై సంచలన వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలిచిన ఈ భామ తాజాగా.. తన నోటి దూలతో గేమ్ ఛేంజర్ సినిమాపై సంచలన వ్యాఖ్యలు చేసి మరోసారి వార్తల్లో నిలిచింది. రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. అగ్ర నిర్మాత దిల్ రాజు భారీ బడ్జెట్‌తో నిర్మించాడు. సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న విషయం తెలిసిందే. శంకర్ మ్యాజిక్ ఈ సినిమాకి పనిచేయక పోగా.. అదే పాత రోడ్డ కొట్టుడు కమర్శియల్ సినిమా అని నెటిజన్లు కామెంట్లు చేశారు.ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాను డిజాస్టర్ అంటూ నోరు జారింది నటి ఊర్వశి రౌతేలా. బాలకృష్ణ డాకు మహారాజ్‌తో ఇటీవల హిట్టు అందుకున్న ఈ అమ్మడు ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. కియారా అద్వానీ నటించిన గేమ్ ఛేంజర్ డిజాస్టర్ అయ్యిందని.. నేను నటించిన డాకు మహరాజ్ సినిమా సూపర్ హిట్ అయ్యిందని.. ఇందులో నా తప్పులేదని.. అలాగే సినిమా బాగా లేకున్న పెయిడ్ పీఆర్‌లు చేసిన జనాలు తిప్పికోడతారని ఊర్వశి చెప్పుకోచ్చింది. కాగా ఇందుకు సంబంధించిన మారింది.

## ఏఐతో సైఫ్ అలీఖాన్‌పై పోస్ట్.. విమర్శలు ఎదుర్కొంటున్న ఎంపీ శత్రుఘ్న సిన్హా

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ దాడికి సంబంధించి సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులు సంతాపం ప్రకటిస్తున్న విషయం తెలిసిందే. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నారు. తాజాగా సీనియర్



నటుడు, ఎంపీ శత్రుఘ్న సిన్హా కూడా ఈ ఘటనపై ఎక్స్ వేదికగా స్పందిస్తూ సైఫ్ త్వరగా కోలుకోవాలని ప్రార్థించాడు. అయితే ఈ పోస్ట్‌కి ఆయన ఆసుపత్రిలో నవ్వుకుంటూ ఉన్న సైఫ్ అలీఖాన్, కరీనా కపూర్ ఏఐ ఫొటోలను జత చేశాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ విమర్శలు ఎదుర్కోవడంతో తాజాగా డిలీట్ చేశాడు.నాకు చాలా ఇష్టమైన వ్యక్తి సైఫ్ అలీఖాన్‌పై దాడి జరగడం చాలా దురదృష్టకరం. ఆయన త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. ఈ దాడి జరిపిన వారిపై ప్రభుత్వం కూడా వేగంగా చర్యలు తీసుకుంటుంది. పరిస్థితులు త్వరలోనే చక్కబడతాయి అంటూ శత్రుఘ్న సిన్హా తెలిపాడు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861